website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com




# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక


సంపాదకులు :
"సమాజ సేవారత్న" ఓరుగంటి మల్లిక్

విడిప్రతి : రూ. 15/-
సెప్టెంబర్ 2018 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-







మయూర్ అగరుబత్తీలు



మయూర్
లిక్విడ్ బ్లూ వారి
విశిష్ట ఉత్పత్తులు



మయూర్
టాయ్‌క్లీన్
45-00 రూ॥
ఉచితం

# యజ్ఞోపవీతం

## ప్రకటనదారులకు అద్భుత అవకాశం !

ఒక ప్రకటన ధరకే రెండో మాసంలో ప్రకటన ఉచితంగా పొందండి !

ఇది మల్టీకలర్‌కు వర్తిస్తుంది. బ్లాక్ & వైట్ రూ. 250/-ల నుండి రూ. 10,000/-ల (కలర్) వరకు అవకాశం కలదు. (వెనుక పేజీ మినహా)

వివరములకు : యజ్ఞోపవీతం, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.

సెల్ : 99662 50595

## మీకు సంపూర్ణ జాతకం కావాలా ?

అయితే దీని కొరకు రూ. **400/-** మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేది, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన పేరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.

సెల్ : 99662 50595 , 94404 58966

## యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.



+




= 150/-

సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్ఛారణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం (యజుర్వేదం) ఆచరించవచ్చును. వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా యివ్వబడును. ఇతర రాష్ట్రాలవారు, రిజిష్టర్ పోస్ట్‌లో కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.

సెల్ : 99662 50595 , 94404 58966

## ఈ పత్రిక ముఖ్యోద్ధేశ్యం

**పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.**

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గథామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత పత్రిక**

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

గమనిక:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు.
చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

**S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No: నెం:30186257961For NETT BANKING**
**I.F.S.Code: S.B.I.N0012918**
**SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720,**
**I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/ చెక్కుట్రాన్స్ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.**
**డి.డి.లు యజ్ఞోపవీతం,** మార్కాపురం పేరుతో పంపవచ్చు.
యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1.దేశభక్తి 2.హిందుత్వం
3.ఆస్తికత్వం 4.సదాచారాల సంరక్షణ
5.వేదాల పరిరక్షణ 6.శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.

### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | =రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | =రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోప వీతం',మార్కాపురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.


మేనేజర్, యజ్ఞోపవీతం, పక్రటనల విభాగం.

ప్రారంభం: అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం

5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.





**గాయత్రి మంత్రం**
ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన:ప్రచోదయాత్

సంపుటి : 14 (9) సెప్టెంబర్ 2016 సంచిక : 6

నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదికాక స్థిరమైనదిగా,ఉదాత్త మైనదిగా ఉండాలి. శాశ్వత మైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి.అలాంటి వారిని సమీకరించు కోవాలి.(15-9-1895న బ్రహ్మవాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి వాక్యమిది). అలసింగ పెరుమాళ్ ఆపత్రిక సంపాదకులు.సేవకు,వినమ్రతకు ప్రతిరూపమై విరాజిల్లిన అలసింగ ధన్యుడు. *పత్రిక అంటే: ఇష్టదేవతగా ఉండాలి.*-స్వామి వివేకానంద.

## విషయసూచిక


| | |
|---|---|
| సంపాదకీయం | :5 |
| అక్టోబరు,నవంబరు నెలల పండుగలు,సెలవల వివరాలు | :6 |
| బ్రాహ్మణ కార్పొరేషన్ సంబంధించిన వ్యాసం | :7 |
| వార్తలు | :8,9 |
| ధారావాహికం: ఆధ్యాత్మరామాయణం | :10,11 |
| తెలుగు తల్లి కి తులసిమాల | :12 |
| ధర్మసందేహాలకు సమాధానాలు-బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబరశాస్త్రి | :13 |
| జ్యోతిషమార్గదర్శిని - డా॥ అమరా సురేష్ | :14 |
| వార్తలు | :15 |
| భారతీయుల గురించి కొన్ని నిజాలు తెలుసుకుందాం! | :16 |
| వార్తలు | :17 |
| ధారావాహికం: రామాయణంలో వివవిధ పాత్రలు దశరధుడు -శ్రీలక్కరాజు | :18 |
| వార్తలు | :19 |
| సంధ్యావందనం-సమస్యలు- శ్రీశ్రీశ్రీశృంగేరి స్వామివారు | :20 |
| ధారావాహికం: సోదరి బృందంతో కృష్ణవేణి-ముళ్ళపూడి,మున్నలూరి | :21 |
| వార్తలు | :22 |
| మహాభారతం ద్వారా మనం తెలుసుకోదగినవి:- | :23 |
| పిడికెడు ఉప్పు | :24 |
| పురాణ మీమాంస | :25 |
| మీ కోసం . . . లక్ష్మీకటాక్షంకోసం మీరు చేయాల్సింది | :26 |
| వార్తలు | :27 |
| వ్యక్తిత్వ వికాసం - నిన్నునీవు తెలుసుకో! | :28 |
| ధారావాహికం:విద్యా,ఉద్యోగ సమాచారం | :29 |
| ఆదిశంకరాచార్యులు బ్రాహ్మణుడే ! | :30 |
| మహిళాపేజి -ఉప్పును ఇలా కూడా వినియోగించవచ్చు | :31 |
| ధారావాహికం : చిన్నారుల పేజి-భక్త పురంధర దాసు కథ | :32 |
| ధారావాహికం : ఆరోగ్య యజ్ఞం-మెదడు చురుకు దనానికి 10టిప్స్ | :33 |
| సెప్టెంబర్ నెల రాశిఫలాలు | :34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | :36 |
| హైదరాబాద్ వివాహ సమాచారం | :37 |
| ప్రకటనలు | :38 |


**గమనిక:- ధారావాహికాలు:** బ్రాహ్మణులలో వున్న రుగ్మతలు ఈనెల స్థలాభావం కారణంగా ఇవ్వలేకపోతున్నాం-సం॥

**email : yagnopaveetham@gmail.com**
**Website : www.yagnopaveetham.com**

జీవితంలో ప్రతిక్షణమూ అమూల్యమూనదే.ఏదైనా పోగొట్టుకోడానికి క్షణం పట్టదు. కానీ దాన్నితిరిగి పొందాలంటే మాత్రం దశాబ్దకాలం అయినా పట్టవచ్చు.-నెపోలియన్

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 8985748012.
శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫతేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.
శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.
శ్రీచీమలమఱ్ఱి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.
శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.
శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.

### విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.
శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.
శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,
శ్రీ అయ్యగారి రాజశేఖరశర్మ,చిన్నవరం,రాజమండ్రి,సెల్:9949958977.(తొలగించాం)
శ్రీ సోమయాజులక్రిష్ణప్రసాదరావు,హిర,శ్రీకాకుళంజిల్లా,సెల్:9440273027.(తొలగించాం)
శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: 9849434509/7396560574.
శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:9246865655.
శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:8978328266.
శ్రీవి.రమేష్‌శర్మ,విజయపురం,చిత్తూరుజిల్లా,సెల్:8096875111.

**గమనిక:ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది.ఆసక్తి ఉన్నవారు సెల్:9966250595 ను సంప్రదించగలరు.2పాస్‌పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా, రూ.200/- పంపిన, వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలుపంపుతూ,యజ్ఞోపవీతంపత్రిక చందాలు బుక్‌చేయ వచ్చును.**

### పాఠకులకు ముఖ్య గమనిక

యజ్ఞోపవీతం చందా చెల్లించడానికి లేదా యజ్ఞోపవీతం వారి వివాహబంధం పుస్తకము కొరకు లేదా సంధ్యావం దనం వి.సి.డి లేదా జాతకం, ఇతరత్రా పుస్తకాల కోసం మీరు డబ్బు పంపేవారు ఈ జాగ్రత్తలు గమనించగలరు-

**1.**మీకు స్టేట్‌బ్యాంకు లేదా ఇతర బ్యాంకుల్లో అకౌంట్ వుంటే దానిద్వారా మా అకౌంట్ యస్.బి.ఐకి లేదా సిండి కేట్ బ్యాంకు అకౌంట్‌కు మీచెక్కును ఆయా బ్యాంకుల్లో మా అకౌంట్‌నెంబరు వ్రాసి ఇస్తే మా అకౌంట్‌లో ఎలాంటి అదనపు ఖర్చులేకుండా ఎంతమొత్తమైతే అంతమొత్తం మాకు అందగలదు.

**2.**మీకు నెట్ బ్యాంకింగు సౌకర్యం వుంటే మా అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్‌కుఎలాంటి అదనపు ఖర్చులేకుండా పంపవచ్చు.

**3.**నగదుగా బ్యాంకులో మా ఖాతాకు జమచేస్తే మీరు **బ్యాంకు సర్వీసు చార్జీలు రూ.57/-అదనంగా చెల్లించాలి.**అలా చెల్లించకపోతే మీరు మాకు పంపే పైకంలో కట్ అవుతుంది. గమనించగలరు.

**4.**పోస్టాఫీసుద్వారా కూడా ఈ.యం.ఓ సదుపాయంతో కూడా పంపవచ్చు.

**5.**సిండికేట్‌బ్యాంకు మా అకౌంట్‌కు మీరు నేరుగా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా పైకం పంపవచ్చు.

***మరోముఖ్యవిషయం:*** మీరు బ్యాంకు లేదా యం.ఓ పంపగానే ఎందుకోసం పైకం పంపింది తెలుపుతూ సెల్**9966250595**కు మెసేజ్ పంపండి.మేము చెక్‌చేసి తిరిగి మీకు ఫోన్ చేసి కన్‌ఫర్మ్ చేయగలము.- సంపాదకులు.

## యం.ఓ పంపే చందాదారులకు సులువైన మార్గం

మీరు పోస్టాఫీసులో ఈ.యం.ఓ పంపుతున్నారు. అలాగాక మీ ఊరిలోని పోస్టాఫీస్ **ఆన్‌లైన్** సదుపాయం వున్నవారు ఈ విధంగా చేయవచ్చు. **ఓరుగంటి అశ్వర్థ మల్లికార్జున్ పేరుతోగల పోస్టల్ సేవింగ్ ఖాతా నెం.3038427696,మార్కాపురం శాఖకు మీ ఊరి నుండి ఈ ఖాతాకు జమ చేయవచ్చును.**మీరు ఈ. యం.ఓ కు అయ్యే రూ.100/-లకు రూ.5/- పోస్టల్ కమీషన్ **ఖర్చు కూడా** లేకుండా నేరుగా మాఖాతాకు జమచేయవచ్చు.అయితే మీరు **ఏరోజు, ఎంత మొత్తం,** ఎందుకోసం జమచేసింది ***మాసెల్:9966250595/ 944045 8966**కు యస్.యమ్.యస్ తప్పక పంపాలి.* అలాచేయలేని వారు పోస్టాఫీసులో **0.50** పైసల కార్డు తీసుకుని మీరు పైకం కట్టిన తేది, ఎందు కోసం, ఎంత మొత్తం పంపింది మా కార్యాలయానికి తప్పక తెలియపర్చాలి. ***అలా చేయకపోతే మాకు వివరాలు తెలియక మీరు కోరుకున్నది పంపడానికి వీలు పడదని గమనించగలరు.***


**యజ్ఞోపవీతం,**
**శివాలయంవీధి, మార్కాపురం-523316,**
**ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్**

***చందాదారులకు విజ్ఞప్తి:*** పోస్టల్‌వారు చందా నెంబరు, చందా ముగింపు వివరాలు అడ్రసుపై ప్రింట్‌చేయ కూడదని తెలిపినందున,మీచందా నెంబరు,ఇతర వివ రాలు ఈ నెలనుండి తెలుపలేకపోతున్నాం. -సంపా॥

### ఆగష్టు నెలలో యజ్ఞోపవీతం చందా చేర్పించిన ఆత్మీయులు

మా విజయనగరం ప్రతినిధి శ్రీ ద్వారకాశ్రీనివాస్ -5వార్షిక
మా ఉండి ప్రతినిధి, శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం - 1 వార్షికచందా
మా ఆత్మీయులు శ్రీ యం.సూర్యనారాయణ చీపురుపల్లి,విశాఖజిల్లా-3 వార్షిక చందాలు.
మా ఆత్మీయులు పంతులుగారు,దుర్గాటెంపుల్, బంటుమిల్లి,కృష్ణాజిల్లా- 3వార్షికచందాలు
త్రిపురాంతకం అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం- 2 వార్షిక చందాలు
వీరందరికి కృతజ్ఞతలు! ధన్యవాదాలు !!

గాయత్రి యంత్రం






# సంపాదకీయం

## మాకు టంగుటూరి ప్రకాశం పంతులు లాంటి నాయకుడు కావాలి !

జాతీయోద్యమంలో కోట్లాదిమంది భారతీయుల గుండెల్లో చెరగని ముద్రవేసుకున్న మన తెలుగు వారు టంగుటూరి ప్రకాశం లాంటి నిజాయితీగల నాయకుడు మన జాతినుద్ధరించేందుకు ఇపుడు అవసరం. తమ స్వార్ధానికి తమ జాతి ఆత్మ గౌరవాన్ని తాకట్టుపెట్టే నాయకులు మనకు అక్కరలేదు. కులం నాయకత్వాన్ని చెప్పుకొని అధికార పార్టీ ద్వారా పదవులు అందుకుంటున్నవారే తప్ప నిజాయితీ,నిస్వార్ధంతో మన జాతి సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేసే నాయకులు కరువయ్యారు.ఇది చాలా శోచనీయమమైన విషయం. పార్టీలవారికి కులపు ఓట్లు కావాలి, వారి వారి కులం వారికి ఏదో ఒకటి చేసామని చెప్పుకొనేందుకు చిన్నా ,చితకా పదవులను అదీ ఒత్తిడి చేసిన వారికే,(అదీ వారి జాతికి నిజాయితీగా సేవ చేసేవారికి ఇవ్వకుండా) పదవులు పందారం చేస్తారు.

బ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటు పుణ్యమా అధికార పార్టీకి చెందిన మనవారికి కూడా పదవులు ఇవ్వబడింది. ఈ కార్పోరేషన్ ఏర్పాటు చేయకపోతే ఐ.వై.ఆర్.కృష్ణారావు లాంటి వారు సైతం వారి గృహానికే అంకితమయ్యే స్థితి ఏర్పడెడిది. పెద్ద కార్పోరేషన్‌లకు చైర్మన్‌లు గానీ, కనీసం డైరెక్టర్ల పదవులు కూడా మనకు ఇవ్వరు. కనీసం దేవస్థానాలలోనైనా బ్రాహ్మణులకు ఛైర్మన్ స్థాయి పదవులు కూడా ఇవ్వరు.(గోదావరి జిల్లాలో ఒకటి అరా ఇచ్చారు లేండి) హిందూ సాంప్రదాయ పరిరక్షణ, ఆస్తికత్వం పెంపొందించేందుకు బ్రాహ్మణులకు కనీసం దేవాదాయల్లో చైర్మన్ స్థాయి పదవులకు రిజర్వేషన్ ఎందుకు కల్పించరు? ఈ విషయం జాతీయ స్థాయి లేదా రాష్ట్రస్థాయికి చెందిన బ్రాహ్మణ నేతలు ఎందుకు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయరు. కనీసం ఇలాంటి దేవస్థానాలకు ఛైర్మన్ స్థాయి పదవులు వచ్చినా సంఘంలో మనకూ హెూదా ఏర్పడుతుంది కదా!

అందుకే బ్రాహ్మణ జాతి కోసం నేత మనకు కావాలి. అదీ టంగుటూరి లేదా వావిలాల వంటి నిస్వార్ధ నాయకులు మనకు రావాలి. లేకపోతే మన జాతి మనుగడకే ప్రమాదం ఏర్పడుతుంది. ప్రాశ్చాత్యమోజులో యువతరం ఎక్కువ మంది కుల,మతాలను భ్రష్టుపట్టించేలా వ్యవహరిస్తున్నారు. హిందూమత ఔన్నత్యాన్ని ,బ్రాహ్మణ సాంప్రదాయాన్ని గౌరవించి,వాటి కట్టుబాట్లను ఆచరించగలిగే లా తగు శిక్షణను ఒక వీరేశలింగ పంతులుగా (ఆయన కొత్త సంస్కరణ తెచ్చారు. ఇపుడు మనకు వున్న వాటిని ఆచరింపగలిగేలా) కృషిచేసి యువతను చైతన్యపరిచే నాయకుడు కావాలి.



- ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు.email: yagnopaveetham@gmail.com



# అక్టోబరు,నవంబరు నెలలో పండుగలు,సెలవులు

## అక్టోబరు పండుగలు/సెలవులు

1వతేది దేవీ నవకాత్రులు ప్రారంభం
2వతేది గాంధీజయంతి,లాల్‌బహుదూర్‌జయంతి
3వతేది తిరుమలశ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం
8వతేదీ సరస్వతీదేవి పూజ
9వతేది దుర్గాష్టమి
10వతేది మహానవమి,గురుమౌఢ్యమి సమాప్తం
11వతేది విజయదశమి
11వతేది శమీపూజ,తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు సమాప్తి.
19వతేది సంకటహర చతుర్థి.
23వతేది స్వాతి కార్తె
28వతేది ధనత్రయోదశి,మాసశివరాత్రి
29వ తేదీ నరక చతుర్దశి
30వ తేది దీపావళి,శ్రీమహాలక్ష్మీపూజ, కేదారగౌరీ వ్రతం.

## నవంబరునెల పండుగలు/సెలవులు

3వతేది నాగచతుర్థి
5వతేది నాగ పంచమి
6వతేది విశాఖకార్తె
8వతేదీ గోపూజ
9వతేది యాజ్ఞవల్క్యజయంతి.
12వతేది శనిత్రయోదశి
13వతేది త్రిపురభైరవి జయంతి.
14వతేది కార్తీక పౌర్ణమి
14వతేది నెహ్రూజయంతి
గురునానక్‌జయంతి.
17వతేది సంకటహర చతుర్థి
19వతేది అనూరాధకార్తె
21వతేది కాలభైరవ జయంతి
22వతేది పుట్టపర్తిసాయిబాబా జయంతి.
26వతేదిశనిత్రయోదశి..
27వతేది ధన్వంతరి జయంతి,మాసశివరాత్రి
30వతేది పోలి స్వర్గం





**వీరంతా జగద్గురువులు. జాతికి దశ,దిశలకు మార్గదర్శకులు**

# బ్రాహ్మణ సర్వే అటకెక్కినట్లేనా?

ఆంధ్రప్రదేశ్‌లో బ్రాహ్మణ జనాభా సర్వే చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ గత ఆరునెలల క్రితం ప్రకటించింది, కాగా ఇప్పటి వరకు కేవలం శ్రీకాకుళం,విజయనగరం రెండు జిల్లాల్లో మాత్రమే పూర్తిగా సర్వే జరిగినట్లు తెలుస్తుంది. మిగతా 11జిల్లాల్లో కేవలం నామ మాత్రంగా ప్రారంభమయ్యింది. కానీ ఎపుడు ఎలా ముగిస్తారో కూడా తెలియకుండా వుంది.

ఈ సర్వేను మొదట్లో ఒక ప్రేవేట్ సంస్థకు అప్పగించారు. ఎందుచేతనో ఈ సర్వేను వారు ప్రారంభించక ముందే వారికి రద్దు చేశారు. ఇది శాస్త్రీయతతో వుంటుందని 13జిల్లాల్లో సర్వే చేసేవారితో బ్రాహ్మణ సంఘాల వారితో జిల్లాస్థాయిలో సమావేశాలు కూడా నిర్వహించి వారికి సర్వేలో లోకల్ సంఘాలు సహకరించాలని కోరారు. ఆసక్తిగల సంఘాల వారు, వ్యక్తులు వారి చిరునామాలు,సెల్ నెంబర్లు కూడా తీసుకున్నారు. అనంతరం సర్వే కొన్ని జిల్లాల్లో ప్రారంభం కాకుండానే ఆ సంస్థకు సర్వేచేయడాన్ని రద్దు చేసారని ,కనుక ఎక్కడి బ్రాహ్మణల సంఘంవారు అక్కడ సర్వేను నిర్వహించాలని, ఒక ఇంటి సర్వేకు రూ. 20/- వంతున ఇస్తామని జిల్లాలోని కోఆర్డినేటర్లు అక్కడక్కడా సర్వే బాధ్యతలు తీసుకున్నారు. నెల్లూరు లాంటి సుమారు 8జిల్లాల్లో జిల్లా కోఆర్డినేటర్లు ఆ బాధ్యతను తీసుకోవడంపట్ల ఆసక్తిలేక పోవడంతో ఆయా ప్రాంతాల్లో సర్వే అసలు ప్రారంభం కాలేదు. ప్రకాశంజిల్లా లాంటి ప్రాంతాల్లో కోఆర్డినేటర్ కుసుమకుమారి తాను వ్యక్తిగత ఇమేజ్ కోసం కష్టనష్టాల కోర్చి సర్వేను ప్రారంభించారు.

రాష్ట్రంలోని 13జిల్లాల్లో పూర్తి అయితేగానీ బ్రాహ్మణ జనాభా ఎంత అనేది తేలదు. అలాగే ప్రభుత్వ పథకాలు అందుకున్నవారు ఎందరు, ప్రభుత్వ పథకాలను లబ్ధి పొందనివారు ఎందరు,వారి ఆదాయస్థాయి,కుటుంబ స్థాయి పూర్తిగా తెలియదు.ఐ.వై.ఆర్ మాత్రం రాష్ట్ర జనాభాలో 12శాతం బ్రాహ్మణులు వున్నట్లు ప్రకటించారు. అయితే ఇందులో శాస్త్రీయత ఎంతో ఆయనే వెల్లడించాలి. కార్పొరేషన్‌వారు వెంటనే కనీసం 2016 డిసెంబరు లోగా సర్వేను పూర్తిచేస్తేగానీ మన స్థితిగతులు వెల్లడి కావు. ఈదిశన కార్పొరేషన్‌వారు శ్రమ పడైనా సర్వేను పూర్తి చేయాలి. లేకపోతే ఫలితం శూన్యం.

# కార్పొరేషన్ పని తీరు మెరుగ్గాలేదా?

ఆంధ్రప్రదేశ్‌లో బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ పనితీరుపై రాష్ట్రంలో పలుచోట్ల పెదవి విరుస్తున్నారు. అవగాహనా సదస్సుల పేర్లతో ఆయా ప్రాంతాల బ్రాహ్మణ సంఘాలవారు వారు ఆహ్వానిస్తే ,ఆ సభల్లో కార్పొరేషన్ వారు హాజరై మమ అనిపిస్తున్నారు. 60కోట్లు 65కోట్లు నిధులు ఖర్చు చేస్తున్నామనే ఊకదంపుడు ప్రసంగాలు మినహా మెరుగైన చర్యలు చేపట్టలేకపోతున్నారు.

దీనికి కారణం నిర్వాహకులే తెలపాలి.పారదర్శకంగా వుంటుందని వెల్లడించారు.కానీ విదేశాల్లో చదువుకోసం కృష్ణాజిల్లా కూచిపూడి సమీపంలోని ఒక యువకుడు దరకాస్తుచేస్తే అన్నిరకాల టీమ్‌లు పరిశీలన జరిపారు, ఓ,కే.చేయడానికి 3నెలలైనా అంతూపంతూ లేదు. ఇలా జాప్యంపై పలు అనుమానాలకు దారితీస్తున్నది.

కశ్యప పథకంద్వారా నెలనెలా పెన్షన్ (రూ.వెయ్యికి ) దరకాస్తు చేసిన పదిరోజులకే ఒక మహిళ మృతి చెంది గరుడ క్రింద రూ.10వేలకు అప్లయ్ చేస్తే, తీరా 3నెలలకు ఆ పదివేలు ఆమె ఖాతాలో వేశారు. అంతేకాదు ఆమె చనిపోయినా వారు గమనించ కుండానే ప్రతినెలా వెయ్యిరూపాయల పెన్షన్‌ను కూడా జమ చేస్తున్నారు.ఇలా ఇప్పటికి మూడునెలలు ఆమె ఖాతోలో జమచేయబడుతూనే వుంది.

భారతీస్కీములో అవసరమైన సర్టిఫికెట్లు అన్నీ అప్‌లోడ్ చేసి "సక్సెస్‌ఫుల్"అని కార్పొరేషన్‌వారి నుండి మెసేజ్ అందినా,మరో పదిరోజులకు మీ సర్టిఫికెట్లు కొన్ని సమంగా అప్‌లోడ్ కాలేదని,మళ్ళీ పంపాలని మెసేజ్ ఇస్తున్నారు. అలా ఇచ్చిన తర్వాత "కరెక్టుగా" వుందని వారికి మళ్ళీ మెసేజ్ రాదు. వారు టెక్షన్ పడేలా వుంటున్నది.కొంత మంది ఆన్‌లైన్‌లో పంపి రిజిస్ట్రేషన్ చేసి, తిరిగి అప్‌లోడ్‌కు రిజక్ట్ కాబడి భారతి పథకం వినియోగించుకోలేని విద్యార్థులు 5శాతంమంది పైగా వున్నారు. దీనిపై తగుచర్యలేదు. చాణిక్యపథకంలో పొందుపర్చిన డేటా పూర్తిచేయలేక,బ్యాంకువారు లేఖలు ఇవ్వక పథకం చాలా మంది వినియోగించుకోలేకపోతున్నారు. నెలనెలా పెన్షన్(50సం॥) వారికి జూన్16తో ముగించారు. అది కంటిన్యూచేయాలని రాష్ట్రవ్యాప్తంగా విజ్ఞప్తిచేసినా ,ఫలితం లేదు. అలాగే 60ఏళ్ళవాళ్ళకు ఆరోగ్యభీమాకూడా ఇది కంటిన్యూచేయమని డిమాండ్ వుంటే దాన్నీ జూన్‌లో కట్‌ఆఫ్ చేశారు. బ్రాహ్మణులకు అభ్యున్నతికోసం పథకాలను ఎక్స్టెండ్ చేయాలి డిమాండ్‌ను బట్టి ఆ పథకాలు మరింత మెరుగుపర్చాలి. ఈదిశన కార్పొరేషన్ వడివడిగా అడుగువేసి పరుగులు తీయాలి.

పథకాల మెరుగుదనం కోసం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లోని కొందరిని అడ్వయిజర్‌లుగా పెట్టుకొని అపుడపుడు సమీక్షలు నిర్వహించాలి.బహిరంగ సభలు,సమావేశాలు, పబ్లిసిటీకి తప్ప మన లోపాలను పరిశీలించి,**ఎప్పటికప్పుడు మెరుగైన చర్యలను సూచించేవారు ఎంతో అవసరమయిపిస్తుంది.ఆలోచించండి మహాశయా!**

# బ్రాహ్మణుల భూముల పర్యవేక్షణకు ల్యాండుప్రొటెక్షన్ సెల్ ఏర్పాటు - ఐ.వై.ఆర్.వెల్లడి



రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ ఐ వై ఆర్ కృష్ణారావును సన్మానిస్తున్న దృశ్యం

జగ్గంపేట: బ్రాహ్మణుల భూముల పర్యవేక్షణకు **"ల్యాండు ప్రొటెక్షన్ సెల్"** ఏర్పాటు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ ఐ.వై.ఆర్.కృష్ణారావు వెల్లడిచేశారు. ఆగష్టు3వతేదీన జగ్గంపేటలోని సాయిబాలాజీ పంక్షన్ హాలులో జగ్గంపేట నియోజకవర్గ బ్రాహ్మణ ఆత్మీయ సభ జరిగింది. ఈసభలో ముఖ్య అతిధిగా కృష్ణారావు పాల్గొని ప్రసంగించారు. బ్రాహ్మణులకు చెందిన భూములు అన్యాక్రాంతమైనా,దౌర్జన్యంగా స్వాధీనం చేసుకున్నా భూమి యజమానులకు అవసరమైతే ల్యాండు ప్రొటెక్షన్ సెల్ ద్వారా సహాయం అందిస్తామని ఆయన చెప్పారు. బ్రాహ్మణుల కళ్యాణమండపం నిర్మాణానికి స్థలంతోపాటు 50శాతం సమకూర్చితే మిగిలిన 50శాతం కార్పొరేషన్ నిధులు అందజేస్తుందని ఆయన అన్నారు.స్థానిక బ్రాహ్మణ సంఘంవారు పేదలను గుర్తించి వారు బ్రాహ్మణకార్పొరేషన్ క్రెడిట్ సొసైటి ద్వారా సహాయం పొందటానికి కృషిచేయాలని కోరారు. రాష్ట్రంలో 12శాతం ఉన్న బ్రాహ్మణులు సమైక్యంగా వుండి,రాజకీయాలలో సముచిత స్థానం సాధించ వచ్చునన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రిందటి రెండు సంవత్సరాలలో 60కోట్లు,ఈ సంవత్సరంలో 65కోట్లరూపాయలు మంజూరు అయ్యాయని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఆదాయంలేని దేవాలయాల పూజారులకు నెలకు 5వేలు చొప్పున వేతనం ఇవ్వటానికి టి.టి.డి. నుండి రూ.60కోట్లు కేటాయించమని ప్రభుత్వానికి ప్రతిపాదించామన్నారు. బ్రాహ్మణులకు ప్రభుత్వం ద్వారా ఇళ్ళస్థలాలు ఇవ్వడానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు.ఉపకార వేతనాల మంజూరుకు అర్హతను రూ.3లక్షల వరకు పెంచినట్లు ఐ.వై.ఆర్ అన్నారు. జగ్గంపేట బ్రాహ్మణ కల్యామణమండప నిర్మాణానికి అవసరమైన స్థలం.రూ.5లక్షల నిధులను తమ ట్రస్ట్ద్వారా ఇస్తామని స్థానిక శాసనసభ్యులు జ్యోశ్యుల నెహ్రూ ప్రకటించారు.రాష్ట్రబ్రాహ్మణ చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డొక్కా నాథ్‌బాబు,జిల్లా బ్రా.అధ్యక్షులు శ్రీనివాసశర్మ కళ్యాణమండప నిర్మాణానికి రూ.లక్షా 16వేలను విరాళంగా ప్రకటించిన అత్తులూరి సాయిబాబాను ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య కార్యదర్శి శేషగిరిరావు,అయ్యప్ప,రామ్‌కుమార్,భూపాల్,రాంబాబు,పొన్నాడ హనుమంతు,అప్పలరాజు, యం.పి.పి జోగారావు తదితరులు హాజరయ్యారు.

# బ్రాహ్మణులు సామాజిక సేవలో పాల్గొనాలి.-ఐ.వై.ఆర్.పిలుపు





ఒంగోలు: బ్రాహ్మణులు సమాజసేవలో భాగస్వాములు కావాలని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ ఐ.వై.ఆర్.కృష్ణారావు అన్నారు. కార్పరేషన్ ఒంగోలు కో-ఆర్డినేటర్ శ్రీమతి కుసుమ కుమారి ఆధ్వర్యంలో ఒంగోలులో లాయర్‌పేటలోని సాయిబాబా మందిరం సమీపంలోని టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన 145వ జయంతిలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం నేటి ప్రజలకు ఆదర్శమని, ఆయన నిస్వార్ధంగా ప్రజాసేవచేశారని, ఆయన ఆస్తిపాస్తులన్నీ ప్రజలకే ధారపోసిన ధన్యజీవని ఆయన అన్నారు. ఆయన జయంతిని రాష్ట్రప్రభుత్వం తగు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. బ్రాహ్మణ కార్పొరేషన్ సేవలను బ్రాహ్మణులందరూ వినియోగించుకొని లబ్ది పొందాలని ఐ.వై.ఆర్.కోరారు.శాఖ,వర్గ బేధాలను విడనాడాలని బ్రాహ్మణులందరూ ఒకటే నినాదంతో ఐక్యతతో ముందుకు పోవాలని ఆయన బ్రాహ్మణులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టి.వి.శ్రీరామూర్తి అధ్యక్షత వహించగా,ఆలూరి రమణారావు,శ్రీనివాసఫణి,రాజేష్,టి.అరుణ,ఆర్ల వెంకటరత్నం,నరసమ్మ,డాక్టర్ మాచిరాజు రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ప్రకాశం మునిమనుమడు రాజేష్‌ను ఘనంగా సన్మానించారు.

## బ్రాహ్మణ కార్పోరేషన్ వార్తలు

**అనాధలకు,వికలాంగులకు పెట్టిన పథకంకు కొత్త పేరు" సింధుతాయి సఫకల్ పథకంగా మార్పు**

తాను అనాథ అయివుండి,వేయిమంది అనాథలను చేరదీసి పోషిస్తున్న మహారాష్ట్రకు (పూణే) చెందినశ్రీమతి సింధుతాయి సపకల్ దేశంలో కీర్తిని, ప్రభుత్వ సత్కారాలను పొందిన ఆదర్శనారీ అని.అందుకే ఆమె గౌరవార్ధం అనాధలకు,వికలాంగులకు వినియోగింపబడే పధకానికి **' సింధుతాయి సఫకల్ పథకంగా"** పేర్కొన బడిందని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ ఐ.వ.ఆర్.కృష్ణారావు తెలిపారు.ఈ పథకం అనాధలు,ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు,పెద్దల (ఉదా: శారీరక,మానసిక వికలాంగులు,బుద్ధిమాంధ్యం కలిగిన వారికి విద్య,అభివృద్ధి కోసం ఏరాపటు చేయబడిందని వారు వివరించారు.అర్హులైనవారు తమ వెబ్‌సైట్‌ద్వారా దరకాస్తుచేసుకోవచ్చని ఆయన అన్నారు. దీనికి కాల పరిమితి లేదని ఆయన అన్నారు.ఈ పథకం నిర్వహణ కొరకు దాతలెవరైనా ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వవచ్చునని ఐ.వై.ఆర్.తెలిపారు.

### టంగుటూరికి నెల్లూరులో నివాళి



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,స్వాతంత్ర్య సమర యోధులు ఆంధ్రకేశరి టంగుటూరి ప్రకాశం పంతులు 145వ జయంతి ఉత్సవాలు నెల్లూరులోని మద్రాస్ బస్‌సెంటర్ వద్ద గల ప్రకాశం పంతులుగారి విగ్రహానికి రాష్ట్ర బ్రాహ్మణ సమాఖ్య మాజీ అధ్యక్షులు వెల్లంచేటి చంద్రమౌళి పూలమాల వేసి నివాళులు అర్పించారు. **ఆంధ్రప్రదేశ్ నూతన సచివాలాయానికి ప్రకాశంపంతులు పేరు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు..** ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ భువనేశ్వర ప్రసాద్, హరికృష్ణ,యం సుబ్రహ్మణ్యం, భాస్కర్‌రావు,వి.రామకృష్ణ,సాయి కృష్ణ,వేణుగోపాలు తదితరులు హాజరయ్యారు.

# బ్రాహ్మణులు రాజకీయాల్లో రాణించాలి-ఐ.వై.ఆర్.ఆకాంక్ష!




అనంతపురం: బ్రాహ్మణులు ఆర్ధికంగా,సామాజికంగానే కాక రాజకీయాల్లోనూ రాణించాలని ఏ.పి.బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ ఐ.వై.ఆర్.కృష్ణారావు పిలుపు నిచ్చారు. ఇటీవల అనంతపురంలోని లలితకళా పరిషత్‌లో ఏ.పి.బ్రాహ్మణసమాఖ్య అధ్యక్షులు జ్వాలాపురి శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన **'బ్రాహ్మణ సమ్మేళనంలో"** ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఆయనతోపాటు రిటైర్డ్ డి.జి.పి.అరవిందరావు విశిష్ట అతిధిగా హాజరయ్యారు. బ్రాహ్మణులకు ప్రధానమైనది విద్య అని, అందుకే భారతీపథకం ద్వారా వేలాదిమంది బ్రాహ్మణులు లబ్ది పొందుతున్నారని ఐ.వై.ఆర్.అన్నారు. అర్చకత్వం కోసం చాలామంది విద్యకు దూరమౌతున్నారని,తగిన జీవనోపాధి లేకుండా పోయిన అర్చకత్వం బదులు డిగ్రీ,బి.టెక్,యం.బి.యస్ వంటి విద్యను చదవాలని ఆయన కోరారు. అర్చకత్వం వలన ఉపాధి కరువయ్యిందని,వేదం చదివే విద్యార్ధులు సాధారణ విద్య కూడా చదవాలని,అలా చదివేవారికి తమ కార్పొరేషన్ విద్యకు ఆర్ధిక సహాయం అందిస్తుందని తెలిపారు.

రిటైర్డ్ డి.జిపి అరవిందరావు మాట్లాడుతూ...భారతీయ సంస్కృతిని కాపాడేందుకు బ్రాహ్మణులదే కీలకపాత్ర అని అన్నారు.అర్చకత్వం,శాస్త్రీయ సంగీతం,నృత్యాలు ఇలా అనేక రంగాల్లో సంస్కృతిని కాపాడుతున్న వారు బ్రాహ్మణులే అని అన్నారు.ఏ వృత్తిలో వున్నా బ్రాహ్మణులు ధర్మాన్ని తప్పకూడదని,దాన్ని నిర్లక్ష్యం చేయకూడదని ఆయన అన్నారు.బ్రాహ్మణ చైతన్యానికోసం వ్రాసిన పాటలసి.డి.ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య కోఆర్డినేటర్ హనుమంతరావు,ఆర్.డి.ఓ మలోల,మాజీ మున్సిఎల్ ఛైర్మన్ విద్యాసాగర్,సమాఖ్య కార్యదర్శి మనోహర్ శర్మ,,పురోహిత రాష్ట్ర కన్వీనర్ వెల్లాల మధుసూధన్, తదదితరులు హాజరయ్యారు.


**యజ్ఞోపవీతం జీవితచందా రూ.౨,౦౦౦/- చెల్లించి,బ్రాహ్మణ అభ్యున్నతికి కృషిచేయండి!**
**యజ్ఞోపవీతం పత్రిక ప్రతి బ్రాహ్మణుల హృదయస్పందన.**
**వివరాలకు: 9966250595.**





వ్యాస ప్రణీతమగు ఆధ్యాత్మ రామాయణం

# ఆధ్యాత్మ రామాయణం

-శ్రీ గోటేటి శ్రీరామారావు,చెన్నై,ప్రముఖాంధ్ర సంపాదకులు.

గతసంచిక తరువాయి. . .



**రా**ముడు ఆ గంధర్వుని స్తోత్రవచనమయులకు ప్రసన్నుడై గంధర్వా నీ హృదయపూర్వకమైన భక్తి స్తోత్రములకు అత్యంత తృప్తుడనైతిని. యోగులు చేరదగినది సనాతనము. నాపరమ స్థానమున కేగుము. ఎవరు ఈ భక్తి స్తోత్రమును అనణ్యభక్తిశ్రద్ధలతో సన్మతితో నిత్యం జపించెదరో వారు అజ్ఞాన జనితమైన సంసార బంధము నుండి ముక్తులై అంతమున జగద్రూప కార్యకథనమున ఊహకందని జ్ఞాన స్వరూపుడను,పరమాత్ముడను,నిత్యుడగు నన్ను చేరుదురు అనెను.

దశరధనందనా! నీవు వెళ్ళు దారిన ముందు శబరి ఆశ్రమము వున్నది. ఆమె నీ పాద కమలములయందలి భక్తి పరురాలు,నిశారదురాలు. ఆమె వంకకు వెడలుము. భాగ్యశాలి ఆమె నీకు సర్వమూ వివరించగలదు. ఇట్లు చెప్పిన గంధర్వుడు సూర్యసమభాసురమగు విమానమున విష్ణుపదమునకు వెడలెను. రామనామ స్మరణ ఫల మెట్టిదనిన రాముడు వర్ణాంతరమున పాచారియై పోవుచుండగా భక్తుడైన గంధర్వుడు (కబంధుడు) విమానమున పోవుచున్నాడు.

**శబరి మోక్షము:-**

సింహవ్యాఘ్యాది జంతుమయమైన ఆ వనమును వదలి మెల్లగా రఘునందనుడు లక్ష్మణ సమేతుడై శబరి యున్న ఆశ్రమమును చేరెను. రామలక్ష్మణుల రాకను చచిన శబరి ఆనందకందిత మనస్సుతో అడుగుపై అడుగు వేసుకుంటూ వారికెదురేగి రాముని పాదములపై పడి, తను కన్నీళ్ళతోనే పాదములను కడిగి,స్వాగతమిస్తూ ఉచితాసనములను చూపి వారిని కూర్చుండబెట్టి ఆ జగన్నాథుని, అతని సోదరుడగు లక్ష్మణుని పాదములు కడిగి, ఆ పాద ప్రక్షాళిత జలమును తన శిరముపై ప్రోక్షించుకొనెను.

రాముని రాకకు ఎదురుతెన్నులు చూచుతూ రామునికై తెచ్చిన అమృతాయమానమగు ఫలములను రామునికి సమర్పించెను. అతని పాదములను తిరిగి సుగంధపుష్పములతో అర్చించెను. రఘువంశశ్రేష్ఠ రామా! ఇక్కడ ఈ ఆశ్రమములో నా గురువులు ,మహర్షులు,మునివరేణ్యులు నివసించియుండిరి. వారికి శుశ్రూషచేస్తూ నేను వుంటని. ఇలా వేలాది సంవత్సరములు గడిచినవి. వారు బ్రహ్మపథమునకు వెడలిపోతూ శబరీ నీవిక్కడనే వుండుము, ఏకాగ్రచిత్తముతో భగవవద్జ్ఞానము చేయుము. పరమాత్ముడు,పరంధాముడు,పరమ పురుషుడైన దశరధపుత్రుడైన మునిజన రక్షణ,రాక్షస జన శిక్షణ నిమిత్తమై శ్రీరాముడిచటకు వచ్చును. ఇచటికి దగ్గరలో వున్న చిత్రకూటములోని ఆశ్రమములోనే అతడు తమ్ముడు లక్ష్మణ సమేతుడై వున్నాడు. ఏకాగ్రజ్ఞానధ్యాన నిష్ఠతో,స్థిర చిత్తముతో ఇక్కడనే వుండుము. అతను వచ్చునంత వరకు నీ శరీరము కాపాడుకొనుము. అతడు వచ్చినంతనే రామ పాదములకు అర్పితము చేసుకొని పరమ పదము పొందుము అని చెప్పిరి.

రామా! రఘువంశ సోమా! నీ ఆగమనమునకై ఎదురు చూచుచుంటిని. గురు వాక్యములు సత్యమైనవి. నీ దర్శనము నా గురువులకు కూడా కలుగ లేదు. మహాభాగా! నేను స్త్రీని హీన జాతిలో జన్మించిన దానిని. మూఢురాలను,అయిననూ నీ దర్శనము నాకు లభించినది. నీ దాసుల యొక్క పరంపరలో నూరు తరములు గతించిననూ, దాసీత్వం లభించు అర్హత లేని దానిని. నీ దాస్యం చేయగలిగితిని ప్రభూఔ రఘురామా మనోవాక్కులకు అందని నిన్ను ఎటుల దర్శించ గలిగితినో నిన్ను స్తోత్రము చేయుట కూడా ఎరుగని దానిని. అజ్ఞానిని. అనుగ్రహింపమని అని ఆర్తితో శబరి పలుకంగనే . ..

రాముడు మందహాసము చేయుచూ, పురుషుడు,స్త్రీ అను బేధము కానీ, జాతి,కుల ఆశ్రమాది బేధములు కానీ, నా స్తోత్రమునకు కారణములు కావు. ఒక భక్తియే ప్రధానము. నాయందలి భక్తికి విముక్తులైనవారు యజ్ఞ,దాన,తపముల వలన కానీ,వేదాధ్యయన క్రతువాది కర్మల వలన కానీ,నన్ను దర్శింప లేదు. కావవున శబరీ! భక్తిని పొందుటకు గల సాధనములు సంక్షిప్తముగా చెప్పుచున్నాను. ఆలకింపుము- మొదటిది. సత్పురుషులతో సాంగత్యము,నా జన్మ కర్మల కథాగానము రెండవది,నా అసంత కల్యాణ గుణములను స్మరించుకొనుట. మూడవది. నా ప్రవచనరూపములైన వేదములు,ఉపనిషాదులను,గీతాధి వాక్యములను విశ్లేషించు కొనుట నాల్గవ సాధనము. నాయందే బుద్ధిని నిలిపి మాయకు లోను కాకుండా పుణ్య కార్యములందు ఆశక్తి కలిగి, యమ నియమాలను అనుష్టించుచూ, ఆచార్య సేవ చేయుట ఐదవవ భక్తి సాధనము. అనుదినము నా పూజయందు నిష్ఠ కలిగియుండు ఆరవసాధనము. సాంగోపాంగంగా నా మంత్ర పూజయే ఏడవ సాధనము. నా భక్తులయందు నా యందున్న దానికైనా అధికమైన భక్తి భావము కలిగి యుండుట. సమస్త ప్రాణులలోనూ,నా స్వరూపముననే దర్శింప గలుగుట. ప్రాంపంచిక విషయములయందు వైరాగ్యభావము కలిగి యుండుట. శమదమాదులు కలిగి

**మిగతా ప్రక్కపేజీలో . . .**

## 10వ పేజీ తరువాయి భాగం . . . .



యుండుట. నా భక్తికి ఎనిమిదవ సాధనము. నా నిజ యధార్ధ తత్వ విచారము తొమ్మిదవ సాధనము.

సుభలక్షణ శబరీ యెవరికైననూ ఈ భక్తి సాధనములు వున్న యెడల అట్టివారు స్త్రీలైనను, పురుషులైనను పశుపక్షాధి జన్మలెత్తినను ప్రేమ స్వరూపమైన భక్తి సంజననమందుందురు. సాధకుని హృదయమున భక్తి పుట్టినంత మాత్రముననే నా స్వరూపము అనుభవమునకు వచ్చుట తద్వారా నా అనుభవ సిద్ది అగుటను అదే జన్మము నందు ముక్తి లభించును. అందువలన భక్తి ఒక్కటే ముక్తికి కారణమై సిద్ధమగుచున్నది. మొదటి సాధనమగు సత్సంగ సమాగమనము ఎవనికి అభించునో, అట్టివారికి అనుక్రమముగా మిగిలిన సాధనములన్నియూ అనువర్తించును. తద్వారా భక్తి జనించి, తత్ ఫలితముగా ముక్తి లభించి తీరును. నీవు నాయందు అపరిమితమైన భక్తి కలదానవు. అందు కారణంగానే నిన్ను చూడవచ్చితిని.

నా ఈ దర్శనం వలన నీకు తప్పక ముక్తి లభించును. సంశయము లేదు. నీకు తెలిసియున్నచో కమలనేత్రి యగు నా సీత యెచట వున్నది. ప్రియాతి ప్రియమైన నా ప్రియురాలు ఎవరిచే అపహరింపబడినది తెలియ జెప్పుము అని రాముడు అతి సామాన్యమానవుని వలె అడుగగా రఘునందనా రామా! రఘుకుల తిలకా! నీవు సర్వజ్ఞుడవని,పరమాత్ముడవని,పరంధాముడవని నేనెరుంగుదును. అయిననూ మానుష రూపమునున్న నీవు లోకాచార పరాయణుడవై కావున జీత జాడ తెలుపుదును. రావణుడను రాక్షస రాజుచే అపహరింపబడి,ఇపుడు లంకలో వున్నది. చూడు రఘువరా! ఇక్కడికి అతి దగ్గరలోనే పంపా అను సరెవర మున్నది. దాని సమీపముననే ఋష్యమూక అను గొప్ప పర్వతమున్నేది. అచట వానర రాజు శుగ్రీవుడున్నాడు. అతడతిపరాక్రమశాలియైన అన్నవాలి భయపీడుతుడై నలుగురు మంత్రులతో వుంటున్నాడు. ఋషి శాప కారణంగా వాలి అచటకు పోనేరడు. ప్రభూ! నీవు శుగ్రీవునితో స్నేహము చేయుము. నీకు కావలసిన కార్యమంతయు అతడే చక్కబెట్ట గలడు. రఘునందనా! నేను నీ సమక్షమున అగ్ని ప్రవేశము చేయుదును. ప్రభూ నా శరీరము దగ్ధమగువరకు ముహుర్త కాలము నీవిక్కడనే వుండుము. భగవాన్ నేను విష్ణుపథమునకు పోయెదను అంటూ ఆమె రాముని అనుజ్ఞను తీసుకుని అగ్ని ప్రవేశమై శ్రీరామానుగ్రహముతో మోక్షము పొందెను. నీతి జాతిలో జన్మించిననూ,ఆమె భక్తి ఏకాగ్రత సాధనల కారణంగా ముక్తిని పొందెను. శ్రీరాముని యందలిగల భక్తి నిశ్చయమే ముక్తిదాయకమే.

సజ్జనులారా! భగవానుడగు శ్రీరామచంద్రుని యందుండు భక్తిముక్తి ప్రదాయకము. అత్యుత్సాహకులై, రామభక్తి పరాయణులై మోక్షమును సిద్ధింపచేయు శ్రీరామ చంద్రుని పాదకమలములను సేవింపుడు. లౌకిక,వైదిక,జ్ఞాన విశేష మంత్రాదులను విడచి,శంకరుని హృదయమునందు సదా శోధించు శ్యామలకోమలాంగుడైన శ్రీరాముడిని భజింపుడు.

**అరణ్యకాండ సమాప్తం.** **మిగతా వచ్చేనెలలో . . .**

## 18వ తేదీన జిల్లా బ్రాహ్మణసేవా సంఘ సమాఖ్య సర్వసభ్యసమావేశం

ఒంగోలు: ప్రకాశంజిల్లా బ్రాహ్మణసేవా సంఘ సమాఖ్య సర్వసభ్య సమావేశం సెప్టెంబర్ 18వతేదీన ఆదివారం ఉదయం 10గంటలకు రంగరాయుని చెరువు దగ్గరగల బ్రాహ్మణ కమ్యూనిటీ హాలులో జరుగనున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి చీమలమర్రి వెంకట సుబ్బారావు నేడొక ప్రకటనలో తెలిపారు. ఆరోజే జిల్లా కార్యవర్గ నూతన కమిటీకి ఎన్నికలు జరుగుతాయని ఆయన చెప్పారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రంలోని అధ్యక్ష,కార్యదర్శులు హాజరుకావాలని వారు కోరారు.

## జ్యోతిర్మార్గదర్శిని కూపన్

పేరు.................................................................

పుట్టిన తేది..................................

పుట్టిన సమయం..............................ఉదయం/రాత్రి

పుట్టిన స్థలం...................... (దగ్గరిపట్టణంపేరు)............

వృత్తి..............................

ఫోన్/సెల్ నెం...............................................

మీప్రశ్న(సమస్యక్లుప్తంగా,ఒక్కటివ్రాయాలి)...........................

..................................................................................

..................................................................................

గమనిక:

కూపన్ యజ్ఞోపవీతం

చిరునామాకు పంపండి. పంపిన వారి సంతకము

## మంచి శ్లోకం

*శ్లో॥ అమంత్రం అక్షరం నాస్తి!*
*నాస్తిమూలం అనౌషధం*
*అయోగ్య: పురుషోనాస్తి*
*యోజక తత్ర దుర్లభః॥*

అర్ధం: మంత్రం కాని అక్షరం లేదు. ఔషధం కాని చెట్టు వేరు లేదు. పనికి రాని మనిషీ లేదు. అన్నీవున్నాయి కానీ వాటిని ఉపయోగించుకొనేవాడే లభించడం లేదు.

విద్యార్థికి ఏ అంశంలో నిజమైన అభిరుచి ఉన్నదో అతడు ఏ పని ఆసక్తిగా చేస్తాడో తెలుసుకోవడంలో విద్యతోడ్పడాలి.-జిడ్డు కృష్ణమూర్తి.

# తెలుగు తల్లికి "తులసి"మాల -భాషా సేవలో తెలుగు సాహిత్యసాంస్కృతిక సమితి

గంగవరం: తెలుగుభాషా గొప్పదనాన్ని ఈనాటి తరం వారికి తెలియ జేసి,తెలుగు భాషను మృత భాషగా కాకుండా అమృత భాషగా నిలబెట్టడానికి తెలుగు సాహిత్యసాంస్కృతిక సమితి కృషి చేస్తుంది. గంగవరం మండలంలో ద్వితీయశ్రేణి ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పి.తులసీనాథం నాయుడు వ్యవస్థాపక అధ్యక్షులుగా 2011 నవంబరు 1వతేదీన తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఏర్పాటు అయ్యింది. అప్పటి నుండి ఇప్పటి వరకు క్రమం తప్పక తెలుగు భాషను,సంస్కృతిని పరిరక్షించే దిశగా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా కవితల పోటీలు నిర్వహించడం,విజేతలను సత్కరించడం చేస్తున్నారు. తెలుగు ఉగాది సందర్భంగా అనేకమంది కవులను ఆహ్వానించి వారితో కవి సమ్మేళనం చేయిస్తూ,వారిని సత్కరింపబడుతున్నది.నేటి విద్యార్థులు తెలుగు భాషను మరిచిపోకుండా ఉండడం కోసం పాఠశాల, కళాశాల స్థాయిలో పోటీలు నిర్వహిస్తూ,వారికి ప్రోత్సాహకంగా బహుమతులు అందజేయ బడుతున్నది.తెలుగు భాష మనుగడ సాధించేందుకు సాహిత్యం ముఖ్యమని గుర్తించి,తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ద్వారా అనేక పుస్తకాలను ఆవిష్కరించడం జరిగింది. వివిధ పోటీలలో గెలుపొందిన వారికి ప్రఖ్యాత కవులు వ్రాసిన కవితలను, ఉగాది విజయం,ఉగాది తోరణం వంటి అనేక పేర్లతో పుస్తకాలను ముద్రించిఉచితంగా అందరికీ ఇవ్వడం జరిగింది. ఈ సమితి ఐదేళ్ళగా రాష్ట్రంలోని ప్రముఖ రచయితలను పలమనేరుకి ఆహ్వానించి,వారిని సత్కరించడం జరిగింది. పలమనేరు ప్రాంతంలో సుమారు 50మంది రచయితలు తయారు కావడానికి తెలుగు సాహిత్యసాంస్కృతిక సమితి ముఖ్య కారణంగా చెప్పవచ్చు.తెలుగు భాషకు ప్రాచీన హోదాకు కావాల్సిన అన్ని హోదాలు ఉన్నాయని హైకోర్టు పేర్కొన్నరోజున పలమ నేరులో భాషాభిమానులందరూ కలిసి మిఠాయిలు పంచడం జరిగింది.ఈ సమితిలో ఉపాధ్యాయురాలు పుష్ప,కవులు సయ్యద్ మొహిద్దీన్,హేమంత్ కుమార్,అబీదాలీ,గిరధర్‌మూర్తి తదితరుల ప్రోత్సా హంతో కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి.


### యజ్ఞోపవీతం వారి వివాహబంధం-4

వెయ్యిమందికి పైగా వధువుల జాబితా వుంటుంది. అన్ని శాఖల వారికి,అన్ని వయస్సుగల వారికి ఉపయోగపడుతుంది.

వెల రూ.300/-,కావలసిన వారు సంప్రదించగలరు-

యజ్ఞోపవీతం: సెల్: 9966250595/ 9440458966/9912417906.


చందాదారులకు గమనిక: ప్రతినెలా 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందనట్లయితే 20-30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ, సెల్:9966250595కు యస్.యం.యస్.తెలపండి!


# మీరు చదవదగిన పుస్తకాలు!

శ్రీఓరుగంటి వేంకటరమణయ్య రచనలు:-

**మారికాపుర శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి చరిత్ర స్థలపురాణంతో..** రూ. 25/-

**శ్రీకాశీభట్ల సుబ్బరాయశర్మ రచనలు:-**

**ఓంకార విజ్ఞానము**

ఓంకారశక్తి వివరము రూ. 50/-

**పరకాయప్రవేశ విద్య**

మనిషి శరీరంలో పరకాయ ప్రవేశం ఎలా?రూ. 25/

**గీతా ప్రెస్‌వారి**

సంధ్యోపాసవిధి రూ. 25/-

**ఇతరములు:-**

ఆరోగ్యభాగ్యంకోసం హోమియోపతి

డా॥పరకాల రమణారావు రూ.30/


**యజుర్వేద సంధ్యావందనం పుస్తకం** రూ. 25/-

**యజుర్వేద సంధ్యావందన వి.సి.డి + సంధ్యావందన పుస్తకము** రూ. 130/-

ఈ పుస్తకాలు కావలసినవారు ఆ పుస్తకం వెలతో+ కొరియర్‌చార్జి రూ.30/- కలిపి పంపిన డి.టి.డి.సి.కొరియర్‌లో పంపగలం. ఇతర రాష్ట్రాల వారు మరియు గ్రామీణ ప్రాంతాల వారు పుస్తకం వెలతోపాటుఅదనంగా రూ.35/-లు పంపిన రిజిస్టర్ పార్శిల్ ద్వారా పంపగలము.

వివరాలకు:-

యజ్ఞోపవీతం
శివాలయం వీధి,
మార్కాపురం-523316,
ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్.
సెల్: 9966250595/9440458966



# ధర్మసందేహాలకు సమాధానాలు

బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబరశాస్త్రి, సెల్: 9848666973.

ప్రశ్న: **భీమాంజనేయ యుద్ధం గురించి-**

***సమాధానం:*** భీమాంజనేయులకు యుద్ధం జరుగలేదు. భారతీఅరణ్యపర్వంలో, పరాశరసంహితలు భీమాంజనేయులు కలిసిన సంఘటన మాత్రం కనపడుతుంది. భీమసేనుడు భారతంలో భారతంలో సౌగంధిక కుసుమాలు తెచ్చుటకు పరాశర సంహితలో పురుషమృగాన్ని తీసుకొని వచ్చుటకు హనుమంతుడు నివసించే గంధమందన పర్వత ప్రాంతానికి వస్తాడు. సమీర కుమార విజయ కావ్యంలోనూ ఈ గాథ కనపడుతుంది. భీమాంజనేయులు ఇద్దరు వాయుదేవుని వరం వలన పుట్టిన వారే. కాబట్టి తమ్ముడైన భీముని పరిక్షించి, సహాయం చేయదలచి, హనుమంతుడు వృద్ధవానర రూపం ధరించి తోకను బాటకు అడ్డంగా వేసి కూర్చుంటాడు. బల గర్వితుడైన భీముడు తోకను ఏమాత్రను కదిలించలేక హనుమందుని పరిక్షగా గ్రహించి,ఆ సావమిని శరణు వేడి,ఆ స్వామిని శరణు వేడి,రానున్న కురుక్షేత్ర సంగ్రామ విజయానికి తోడ్పడునట్లు,సంకల్పించిన ప్రస్తుత కార్యం నెరవేరునట్లు అనుగ్రహాన్ని పొందుతాడు.

ప్రశ్న: **వర్ణాంతర వివాహ విషయం-**

***సమాధానం:*** హిందూ ధర్మంలో చాలా ముఖ్యమైన అంశము. వర్ణాశ్రమ విధానం. అందు చతువర్ణ విధానం వేదం నందే వున్నది. గుణకర్మ విభాగశ: ఆ విధానము తానే ఏర్పరచినట్లు భాగవవత కథలు కృష్ణపరమాత్మ చెప్పాడు. **చాతువర్ణం మయాతృష్ఠం గుణ కర్మ విభాగశ:** అని ప్రమాణ వాక్యం కాగా, గీత ప్రథమోథ్యాయంలోనే శంకరోనరవాయైవ కులఘ్నునం కులస్యచ.

**పతంతి కరో హ్యేషాం లుప్త పిండోదక క్రియా: -** అని వర్ణ శంకరం వలన కులం చెడ గొట్టినవాడు పిండములు, తర్పణాలు నరకములో పడతారని వారి పితరులు కూడా పిండములు,తర్పణములు లోపించుటచే పతనం పొందుతారని చెప్పడం జరిగింది. బ్రాహ్మణులు ఇతర కులాల వారిని చేసు కోవడం వలన ముఖ్యంగా పతనమయ్యేది బ్రాహ్మణులే. ఎందుకంటే పైన వున్నవాడే పడటం జరుగటుతుంది తప్ప,క్రింద వున్నవానికి ఇక పతనమేముంది? వీనివలన సనాతన జాతి ధర్మాలు నశిస్తాయని నశించిన కులధర్మములు కల మనుషులు నిశ్చయంగా నరకంలో పడగారని గీతలో చెప్పడం జరిగింది. వర్ణసాంకర్యపు శంకర జాతి ఐహికంగా పరమార్థికంగా కూడా ఔన్నత్యాన్ని సాధించలేదు. అనేక జన్మలలో చేసిన ఎంతో పుణ్యం వలననే శ్రేష్టమైన బ్రాహ్మణ జన్మ వస్తుంది. వర్ణాంతర వివాహంతో ఆ పుణ్యఫలమంతా వ్యర్థమై పతనమైతే మరలా ఎన్నో జన్మలు ఎత్తితే తప్ప ఉత్తమ జన్మను సాధింపలేదు. వర్ణాంతర వివాహం వల్ల కలిగిన సంతతి తరతరాలు బ్రాహ్మణ వివాహాలు చేసుకుంటూ ఏడు తరాలకు మరలా ఉత్తమ బ్రాహ్మణ స్థితి పొందగలుగుతారు.

## ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్

పేరు:..........................................................................

ఊరు:..........................................................................


మీప్రశ్న:......................................................................

..................................................................................

..................................................................................

పంపినవారి సంతకము.

## గణేశుని రూప విశేషాలు




*పార్వతీ తనయుడైన గణేశుడు సర్వగణాలకు అధిపతి. వినాయకుడికి జగన్మాత స్వయంగా రూపకల్పన చేసింది. గణనాథుడిలోని ప్రతి అవయవం మానవాళికి దివ్య సందేశాన్నిస్తుంది. చూడగానే ఆకట్టుకునే సుందరరూపం వెనుక అనంతమైన అంతరార్థం ఇమిడీఉంది.*



# జ్యోతిర్మార్గదర్శిని

– జ్యోతిష మిత్ర,జ్యోతిషమార్తాండ,జ్యోతిషకిశోర,
డా॥ అమరా సురేష్‌కుమార్,యం.ఏ(ఆస్ట్రో), పి.హెచ్.డి.,

**సత్యలక్ష్మీపతిరావు,భీమవరం.**

ప్రశ్న: ఉద్యోగం ఎపుడు వస్తుంది? ఏరంగంలో వస్తుంది? స్థిరత్వం ఎపుడు కలుగుతుంది?

***జవాబు:*** మీరు ఆరుద్రా నక్షత్రం 2వ పాదం,మిధున రాశి,మిధున లఘ్నంలో జన్మించారు, ప్రస్తుతం బుధ గ్రహ మహాధవలో గురు అతర్ధశ జరుగుచున్నది. మీరు బాద్రపదమాసంలో కృష్ణపక్ష అష్టమి తిథినాడు సహస్ర కమల హెూమము జరిపించిన యెడల మీకు అన్ని పనులు నెరవేరును. 2018 సెప్టెంబరు నాటికి మీరు స్ధిరపడగలరు. ప్రవేటు రంగంలోనే ఉద్యోగం వచ్చును. కన్‌స్ట్రక్షన్ డిపార్టుమెంటులో ఉద్యోగ సూచనలు కనిపిస్తున్నాయి.ఆరోగ్యవిషయాల పట్ల కొంత జాగ్రత్తలు అవసరం. ప్రతిరోజూ ఈ క్రింది శ్లోకం చదువుట వలన కోరికలు నెరవేరుతాయి.

*శ్లో॥ బుధ: పుస్తక హస్తశ్చ కుంకుమత్చ, సమద్యుతి:*
*పీతాంబరధర: పాతు పీతామాల్యాను లేపన:*

**బద్రిరాజు కమలాకర్,నెల్లూరు.**

ప్రశ్న: నాకు పర్మినెంటు ఉద్యోగం ఎపుడు లభిస్తుంది?

***జవాబు:*** జాతకుడు భరణి నక్షత్రం 1వ పాదం, మేషరాశి,ధనులఘ్నంలో జన్మించారు. ప్రస్తుతం వీరికి అష్టమ శని జరుగుతున్నది. కుజ మహాదశలో గురువు అతర్ధశ జరుగుతున్నది. 2017 జూన్ నెల నుండి అంతా సానుకూల పరిస్థితి కనపడుతుంది. ముఖ్యంగా మీరు చేయవలసింది– 8 బహుళ పక్ష అష్టమి తిథులలో కాలభైరవ గుడి యందు గుమ్మడికాయ దీపం వెలింగించవలెను. ఇలా చేయడం వలన తప్పక కోర్కె నెరవేరును.గుడి వారి సెల్ నెం: రాజస్వామి – 9440898075 వారిని సంప్రదించి వివరములు అడుగ గలరు. క్రింది శ్లోకము పఠించిన యెడల సర్వ సుఖములు కలుగును.

*శ్లో॥ పరిసర వినతానాం మూర్ధ్ని దుర్వర్గ పంక్తిం।*
*పరిణమయసి శౌరే: పాదుకే! త్వం సువర్ణం।*
*కుహకే జనవిదూరే సత్పథే లబ్ధ వృత్తే:*
క్వనుఖలు విడితస్తే కో అప్యసౌ ధాతువాద:॥ (–వీలైనంత)

జి.మద్దయ్య,కర్నూలు

ప్రశ్న: సంపాదన సరిగాలేక ఆర్థిక ఇబ్బందులు,నష్టాల గురించి...

***జవాబు:*** మీరు శ్రవణా నక్షత్ర 1వ పాదంలో మకర రాశి వృశ్చిక లఘ్నంలో జన్మించారు. సమస్యలు తొలగుటకు ఉగ్రశరభేశ్వర స్వామి వారికి అభిషేకం,అర్చనలు,హెూమం 5 పౌర్ణమి తిథులందు జరిపించవలెను. (పూజారి– సూరిస్వామి,సెల్: 9440096549/ 9989759014,సంప్రదించ గలరు). ఈ క్రింది శ్లోకమును వీలైనంత చదువుకోవలెను–

*శ్లో॥శుక్ర శ్శుభగ్రహ శ్రీమాన్*
*వర్ష కృద్వర్ష విఘ్న కృత్*
*తేజో నిధి ర్జ్ఞానదయా యోగీ*
*యోగ విదాం వర:*

**విజయవాడలో**
**యజ్ఞోపవీతం ఏజెంట్**
**శ్రీ దామర్ల రవీంద్ర**
**సన్‌ఆఫ్ వీరాంజనేయులు,**
**ఇంనె.14-162,ప్రభునగర్,**
**పోరంకి-521137,కృష్ణాజిల్లా.సెల్:9959322368**

**హైదరాబాద్‌లో**
**యజ్ఞోపవీతం ఏజెంట్**
**శ్రీ యం.పాండురంగారావు**
**రైసింగ్ సన్ న్యూస్ ఏజెన్సీ,,**
**షాపునెం.5-4-778/1,అబిడ్స్,**
**హైదరాబాద్,సెల్:9666808857.**

**నిజమైన వివేకం అన్నది చాలా చాలా అసాధారణమైనది. వివేకం ఉన్నవాళ్లు సంతోషజీవులు.-టెల్లోటసన్.**

## భాషావిధానం లేకపోవటం బాధాకరం



మాట్లాడుతున్న అల్లం నారాయణ

**- తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం ఆవేదన.**

హైదరాబాద్: తెలంగాణ సాధించికొని రెండున్నరేళ్ళు పూర్తియినా ఇంకా భాషా విధానాన్ని రూపొందించుకోవడం బాధాకరమని తెలంగాణ ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో తెలుగు పత్రికలు–ప్రసారమాథ్యామాల–భాషా స్వరూపం అంశంపై రెండురోజులపాటు జరిగిన సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేశారు. నీళ్ళు,నిధులు,నియామకాలతో పాటు ఈ ప్రాంత భాష,సంస్కృతి వివక్షకు గురైన సందర్భంగా తెలంగాణ ఉద్యమానికి కారణమైందన్నారు. 1970 తర్వాత సినిమాల్లో తెలంగాణ భాష హేళనకు గురైందన్నారు. రాష్ట్రం సాధించుకున్న నేపథ్యంలో ప్రభుత్వం అన్ని జిల్లాల మాండలిక పదాలను సేకరించి ఒక భాష విధానాన్ని రూపొందించి పత్రికలు,ప్రసార మాథ్యమాల్లో ప్రయోగించేందుకు ప్రయత్నించాలని ఆయన సూచించారు. పరిషత్తు అధ్యక్షులు డా॥సి.నారే.అధ్యక్షోపన్యాసం చేస్తూ ప్రసార మాథ్యమాలు విజ్ఞాన గరిమకు దోహదం చేస్తూనే పఠన కుతూహలాన్ని తగ్గిస్తున్నాయన్నారు. ఆచార్య ఎట్లూరి శివారెడ్డి మాట్లాడుతూ భాష బాగుపడాలంటే ప్రజలు సినిమాలు, బుల్లితెర చూడడం మానివెయ్యాలన్నారు.పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా॥జె. చెన్నయ్య,కోశాధికారి మంత్రి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రుల ఆస్తులలో చంద్రబాబే టాప్



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడే దేశంలోని వివవిధ రాష్ట్ర ముఖ్యమంత్రులలో ఆయనే అగ్రస్థానాన్ని పొందారు. 134కోట్లరూపాయల ఆస్తులు కలిగిన ముఖ్య మంత్రులలో చంద్రబాబు దేశానికి గర్వకారణంగా నిలిచారు. ఈ విషయంలో అరుణాచల్ ప్రదేశ్ సి.యం. ఒక్కరే కొంచెం పోటీ ఇస్తున్నారు.మిగిలిన వారందరూ చాలా దూరంగానే వున్నారు. అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫామ్స్ (ఏ.డి.ఆర్) నేషనల్ ఎలక్షన్ వాచ్ (ఎన్‌బిడబ్ల్యు) రూపొందించిన నివేదిక ఈ క్రింది విధంగా వెల్లడించింది.ఎన్నికల సంస్కరణలు,ఇతర అంశాలపై చాలాకాలం నుంచి అధ్యయనం చేస్తున్న ఈ సంస్థలు తాజాగా గత ఎన్నికల్లో ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమర్పించిన ఎన్నికల అఫిడవిట్లు ఆధారంగా రూపొందించినట్లు వెల్లడించింది. ఆ ప్రకారం చంద్రబాబు నాయుడునకు 134కోట్ల 80లక్షల 11వేల 728 రూపాయలు చరాస్థులు, 42కోట్ల ఆస్తుల 68లక్షల 89వేల 883 రూపాయల స్థిరాస్థులు ఉన్నాయి. ఆ తర్వాత స్థానాన్ని అరుణాచల్ ప్రదేశ్ సి.యం.పెమా ఖండు ఆక్రమించారు. ఆయనకు రూ.129కోట్ల 57లక్షల 56వేల 14రూపాయలు ఆస్థులున్నాయి. ఈ విషయంలో జయలలిత మూడవ స్థానంతో ఈసారి తృప్తి పడాల్సివచ్చింది.ఆమెకు 113కోట్ల 73లక్షల 38వేల 586 రూపాయల ఆస్థులు ఉన్నాయట. ఇక బాబు మంత్రుల్లో నారాయణ టాప్‌గా నిలిచారు.ఆయన మంత్రివర్గంలో ఉన్న 20మందిలో 18మంది కోటీశ్వరులేనని ఏ.డీఆర్ వెల్లడించింది.అంటే ఇద్దరు మంత్రులే పేదరికంలో ఉన్నారన్నమాట. కాగా ప్రతి సెప్టెంబరు మాసంలో తరచూ మీడియా సమక్షంలో తన కుటుంబ సభ్యుల ఆస్తులు వెల్లడించే సంప్రదాయం ఉన్న బాబు,తన ఆస్థి వివరణ పత్రంలో ఎక్కడా అరకోటి ఆస్తులున్నట్లు కూడా ప్రకటించలేదు. కానీ నివేదిక మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తుంది. **(ఆంధ్రభూమి సౌజన్యంతో)**

## రష్యన్లు హిందువులుగా మారబోతున్నారు !!

న్యూఢిల్లీ: రష్యన్లు హిందువులుగా మారిపోతున్నారట. కమ్యునిజాన్ని వదిలేస్తారట. యావత్తు ఆసియాపై భారతదేశం ఆధిపత్యం సాధిస్తుందట. ఫ్రెంచ్ మేధావి నోస్ట్రడామస్ చెప్పిన జోస్యాల గురించి వివిధ వెబ్‌సైట్లు,సామాజిక మాథ్యమాల్లో చర్చ సందర్భంగా ఈ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఎనిమిదో శతాబ్దానికి చెందిన నోస్ట్రడామస్ చెప్పిన దాదాపు 800 జోస్యాలు ఈ 400ఏళ్ళలో నిజమయ్యాయి.


భారతదేశానికి మంచి భవిష్యత్తు ఉందని,బలమైన శక్తిగా ఎదుగుతుందని నోస్ట్రడామస్ జోస్యం చెప్పారు. ఆసియా,మధ్య ప్రాచ్య దేశాల్లో హిందూత్వం విస్తరిస్తుందని పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలో శక్తివంతమైన నేత ఉద్భవించడం తాను చూస్తున్నానని నోస్ట్రాడామస్ చెప్పారు. ఆ నేత హిందువని,మూడు సముద్రాలు కలిసే ప్రాంతంలో ఆ నేత జన్మిస్తాడని,యావత్తు ఆసియా ఏకతాటిపైకి తీసుకొస్తాడని పేర్కొనబడింది.

రష్యా కమ్యునిజంను వదిలేసి హిందుత్వాన్ని స్వీకరరిస్తుందని జోస్యం చెప్పారు. మధ్యప్రాచ్య దేశాలపై హిందూ దళాలు ఆధిపత్యం సాధిస్తాయని కాకసస్ పర్వత ప్రాంతంలో రష్యన్ సైన్యం భారత సైన్యంతో చేతులు కలుపుతుందని పేర్కొన్నారు. ఈ రెండు దళాలు కలిసి మధ్యదరా సముద్రాన్ని దాటుతాయని భవిష్యత్తును సూచించారు. హిందూ నాయకుడు భీకర పోరాటం తర్వాత పారిస్‌ను వశం చేసుకుంటారని ఆయన జోస్యం చెప్పారు.

**'మీరు జీవితంలో సంతోషించకుండా కేవలం డబ్బు సంపాదించినా,జ్ఞానం ఆర్జించినా మీ జీవితం వ్యర్థమే.-చైనీస్ సామెత.**

# భారతీయుల గురించి కొన్ని నిజాలు తెలుసుకుందాం:-

**1.** 38శాతం అమెరికా డాక్టర్లు భారతీయులే.
**2.** అమెరికాలోని 12శాతం సైంటిస్టులు భారతీయులే.
**3.** ప్రపంచంలోన 28శాతం ఐ.బి.యం.ఉద్యోగులు భారతీయులే.
**4.** 38శాతం నాసా ఉద్యోగులు భారతీయులే.
**5.** 17శాతం ఇన్‌టెల్ ఉద్యోగులు భారతీయులే. 34శాతం మైక్రోసాఫ్ట్ ఉద్యోగులు భారతీయులే.
**7.** సంస్కృతమే చాల యురోపియన్ భాషకు మూలం.
**8.** పోర్చ్ మ్యాగజైన్ ప్రకారం సంస్కృతమే కంప్యూటర్ భాషకు అత్యంత అనుకూలమయిన భాష.
**9.** చదరంగాన్ని కనుగొన్నది భారతదేశంలోనే.
**10.** హాట్‌మెయిల్‌ను కనుగొన్నది,రూపొందించింది భారతీయుడే.(సబీర్ బాటియా)
**11.** సున్నాను కనుగొన్నది భారతీయులే.
**12.** సంఖ్యాశాస్త్రాన్ని కనుగొన్నది భారతీయులే.
**13.** బీజ గణితం కనుగొన్నది భారతీయులే.
**14.** మాత్రికలని,త్రికోణమితిని కనుగొన్నది భారతీయులే.
**15.** హ్యూలుట్ పాకార్ట్ జి.యం.మన భారతీయుడే.రాజీవ్‌గుప్తా
**16.** మైక్రోసాఫ్ట్ యం.డి మనభారతీయుడే సత్యం నాదేళ్ళ.
**17.** గోగుల్ యం.డి మన భారతీయుడే సుదంరమ్‌పిళ్ళే.
**18.** మన కంప్యూటర్ పని చేయడానికి ఉపయోగించే పెంటియం చిప్‌ను కనుగొన్నది భారతీయుడే.వినోద్ దాం.
**19.** యురోపియన్ల కంటే ముందుగా పై(3.14) విలువను ఖచ్చితంగా కనుగొన్నది బుద్ధన (6వ శతాబ్దంలో) మనవాడే.
**20.** మనం వివిధ రకాలయిన 5600 వార్తా పత్రికలను,3500రకాలయిన మ్యాగజైన్లను,సుమారు 120 మిలియనుల పాఠకులు చదువుతున్నది భారతదేశంలోనే.
**21.** 2600సంవత్సరాల క్రితం శుశ్రుతుడు శస్త్రచికిత్సను కనుగొన్నది భారతీయుడే. ఆ కాలంలోనే కృత్రిమ అవయవాలు ఏర్పాటు మాత్రాశయంలోని రాళ్ళను తొలగించే పద్ధతులు భారతీయులకే తెలుసు.
**22.** భారతదేశమే ప్రపంచంలోని 3వ అతిపెద్ద సైన్యాన్ని కలిగిన దేశం -మేరాభారత్ మహాన్.




**యజ్ఞోపవీతం పత్రిక ఉన్న ఇంట సకల సౌభాగ్యాలే !**

# ఒంగోలులో టంగుటూరి వారి 145 జయంతి వేడుకలు



ఒంగోలు: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 145వ జయంతి ఉత్సవాలు శ్రీగాయత్రి ఆధ్యాత్మిక సాంస్కృతి మండలి ఆధ్వర్యంలో స్థానిక పి.వి.ఆర్.బాలికోన్నత పాఠశాల ,పింగళి కోదండ రామయ్య ఓరియంటల్ పాఠశాల, గద్దలగుంట పి.వి.ఆర్. బాలుర ఉన్నత పాఠశాల,ముక్తి నూతలపాడులో ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థినీ,విద్యార్థులకు వ్యాసరచన,వ్యకృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఓరియంటల్ పాఠశాలలో జరిగిన సభకు జిల్లాపరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు ముఖ్య అతిధిగా హాజరుకాగా, ప్రధానోపాధ్యాయురాలు ఆర్.జయశ్రీ, మండలాధ్యక్షులు మైనంపాటి సాయికుమార్,పి.వి.ఆర్.బాలిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కొండపి సుబ్రహ్మణ్యం,ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు మునుకుట్ల సుబ్రహ్మశర్మ,ముర్తి నూతలపాడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.వేంక టేశ్వర్లు,సి.వి.ఆర్.బాలుర పాఠశాలలో ముఖ్యఅతిధి టంగుటూరి ప్రకాశంపంతులు మనుమడు టంగుటూరి సంతోష్,విశ్రాంత ఉపాధ్యాయులు కొప్పోలు హనుమంతరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంఠం వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

# కడపలో బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో కార్పరేషన్ పథకాలపై అవగాహన సదస్సు



కడప: యస్.యల్.వి.కల్యాణమండపంలో ఆగష్టు 7వతేదీన సమైక్య బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సంక్షేమ కార్పోరేషన్‌వారు చేపట్టిన వివిధ పథకముల గురించి **"అవగాహన సదస్సు"**ను నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో ప్రఖ్యాత గాయకురాలు శ్రీమతి యన్.సి.శ్రీదేవి అన్నమాచార్యుల కీర్తనలను ఆలపించారు. ఈ కార్యమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన కార్పోరేషన్ చైర్మన్ ఐ.వైఆర్ కృష్ణారావు మాట్లాడుతూ తాను చైర్మన్‌గా చార్జితీసుకున్న తరువాత ఇప్పటికి 58 అవగాహనా సదస్సుల్లో పాల్గొన్నానని తెలిపారు. పెద్ద సంఖ్యలో ఈ సభకు హాజరుకావడం తనకు ఆనందాన్ని ఇచ్చిందని తెలుపుతూ, వివిధ సంక్షేమ కార్యక్రమములపై అవగాహన కలిగించారు. ఈ సభలో సమాఖ్యఅధ్యక్షులు గోపీనాథ్ మాట్లాడుతూ బ్రాహ్మణులంతా సమైక్యంగా వుండి కార్పొరేషన్ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. సమాఖ్య అధ్యక్షులు శివరావు ప్రసంగిస్తూ కార్పోరేషన్ క్రెడిట్ సొసైటీ గురించిన వివరాలు తెలియజేశారు. 200మంది విద్యార్థులరు శంకనారాయణ డిస్టనరీలను ఉచితంగా పంచారు. స్థానిక శ్రీరాజరాజేశ్వరీ దేవస్థాన ప్రధాన కార్యదర్శి పిడతల గోపాలకృష్ణ కుమారుడు కే.ఆర్.అర్చరీలో బంగారు పథకం పొందినందుకు కార్పోరేషన్ **మేనేజింగ్ డైరెక్టర్ చెంగవెల్లి వెంకట్ వెయ్యి రూపాయల నగదును అందజేశారు.** ఈ కార్యక్రమాన్ని డా॥వి. యస్. శేషాద్రి,ఏ.యస్.బాలక్రిష్ణ,వి.చంద్రమౌళి,మాచిరాజు రమణయ్య,సిహెచ్.నాగభూషణం,బాలాజీ,జిల్లా కోఆర్డినేటర్ ఇ.జనార్ధన్ తదితరులు హాజరయ్యారు. (క్రైలాస సాగర్)



# కర్ణాటకలో ఘనంగా జరిగిన శ్రీమహాసుదర్శన నరసింహ యాగము



కర్ణాటక రాష్ట్రంలోని తుముకూర్ జిల్లాలో మధుగిరి తాలూకా మధుగిరికి పదికిలోమీటర్ల దూరంలో వున్న తోనచగొండనహల్లి గ్రామంలో ప్రతిష్ఠాకరంగా నిర్మించనున్న శ్రీసామ్రాజ్యలక్ష్మీ పురాతన దేవాలయ ప్రాంగణంలో జులై 15వ తేదీనుండి జులై 17వ తేదీవరకు మహాసుదర్శన నరసింహ యాగము మరియు శ్రీసీతారామ కళ్యాణం అత్యంత వైభవో పేతంగా జరిగింది. 108 అగ్ని గుండాలతో సుమారు వేయిమంది జంటలతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వేలాది మంది ఆస్తికులు దర్శించుకున్నారు. ఉభయ వేదాంత ప్రవీణ ఉదయ యోగానంద ఆధ్వర్యంలో సుమారు 200మంది పురోహితులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా,అమెరికా దేశాల నుండి మరియు తెలుగు రాష్ట్రాల నుండి,తమళనాడు,ఒడిషా, పశ్చిమబెంగాల్, కర్నాటక తదితర ప్రదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కర్ణాటకలోని బెల్లవీకి చెందిన మార్మికయోగి శ్రీశ్రీశ్రీ శ్రీనివాస్ గురూజీ,హిమాలయ సంతు పరమహంస వేదానంద సరస్వతి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ ప్రాంగణంలో స్వర్గనిధి ఆశ్రమం నిర్వహణలో పురాతన శ్రీసామ్రాజ్యలక్ష్మి దేవాలయ పునర్నిర్మాణం,గోశాలను నిర్మిస్తున్నారు. ఆస్ట్రేలియా,అమెరికా దేశాల నుండి మరియు తెలుగు రాష్ట్రాల నుండి,తమిళనాడు,ఒడిషా,పశ్చిమ బెంగాల్, కర్నాటక తదితర ప్రదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

*(చాగంటి సాయిబాబా,ఒడిషా,)*

**చీమకు మాటలు రావు. అయినా చీమలు మనకు బోధించేంతగా ఎవ్వరూ బోధించలేరు.-ఫ్రాంక్లిన్**




# రామాయణంలో వివిధ రకాల పాత్రలు-వాటి విశిష్టత

- శ్రీలక్కరాజు శ్రీనివాసరావు,అద్దంకి.సెల్:9847166751.

## మంథర

**శ్రీ**రామ పట్టాభిషేకం ఆనందోత్సవ వేళలో అయోధ్యా నగరంలో కుత్సిలపు ఆలోచనలకు ప్రాణం పోసిన వనితా మందిర. ఈమె కైకకు పుట్టినింటి నుండి వచ్చిన దాసి. కైకకు లేనిపోని మాటలు చెప్పి మనసు విరచి రెండు వరాలు కోరరుకొనేట్లు చేసిన దుష్టబుద్ధి గల స్త్రీ. రాముడే పట్టాభిషిక్తుడైతే నీవు కౌసల్యకు దాసివి కావలసి వచ్చును. నీ కుమారుడు రాముడికి బంటుగా జీవితాంతం ఊడిగం చేయవలసి వస్తుందని మాటలు చెప్పింది. అని వినగా,వినగా చెడుమాటలు అమృతంతో సమానమైనట్లుగా కైక తాను పూర్వము వద్ద బాకీగా వున్న రెండు వరలు కోరెను. అవి ఒకటి శ్రీరామ వనవాసం.రెండవది తక్షణమే భరతునికి పట్టాభిషేకం. ఆ రెండు వరాలు వెంటనే కోరుకునే కీలక సమయంగా ప్రోద్భలం చేసెను. కైక దశరధుని ఆ వరాలు కోరెను. ఆ వరాలే దశరధుని మరణానికి కారణమయ్యెను. అప్పటి వరకు రామ పట్టాభిషేక వేడుకలు, ఉత్సవాలు, అలంకరణలు పోయి దశరధుని మరణంతో అయోధ్యకు అమంగళంగా చుట్టుకొనెను. 14సంవత్సరాల వనవాసానికి శ్రీకారం చుట్టెను.

కొందరి పండితుల నిర్ణయం ప్రకారం మందర తప్పులేనట్లు దేవతల నిర్ణయాన్ని అమలు చేయడంలో ఆమె ఒక సాధనమని చెప్పుచుంటారు.దాశరధి పట్టాభిషేకం చేసుకొని అయోధ్యలో వుంటే రాక్షస సంహారం ఎలా కొనసాగుతుంది. విశ్వామిత్రాడు నేర్పిన బల,అతిబల,బాణ యుద్ధ విద్యలు ఎవరి కోసం నేర్పినట్లు? వనవాసం లేకున్నా సూర్పణకు అవమానం ఎలా జరగాలి? సీతాపహరణం ఎలా జరగాలి? కారణం లేకుండా శ్రీరాముడు ఆయుధం పట్టడు కదా! ఆయన కోదండం సాధించకపోతే రావణ కుంభకర్ణా దులు ఎలా సంహరించబడాలి? అనేక ప్రశ్నలకు మూలం మంథర దుర్బోధ అనే ఘట్టం రామాయణంలో కీలక అంశం..

యుద్ధకాండలో రావణ సంహార అనంతరం దశరథరాజు ఇంద్రుని విమానంలో రాముని సందర్శించి, మంథర,కైకను ప్రోత్సహించడం,కైక రెండు వరాలు కోరడం దేవతల పన్నాగమని, అది బ్రహ్మరహస్యమని,లోక కంఠకు దగు రావణ సంహారానికి వారు నిమిత్తమాత్రులుగా పనిచేశా రని వారిని ప్రేమతో ఆదరించామని శ్రీరాముడికి కోరతాడు. అపుడు రాముడు తన పినతల్లి కైకపై గల అమృతవాక్యమును వెనక్కుతీసుకోమని,తన తండ్రిని కోరతాడు. దశరధుడు రాముడు వనవాసానికి వెళ్ళేటప్పుడు పట్టలేని దుంఖ:ముతో కైకను తన భార్య కాదని,అయోధ్యానగరానికి విధ్వంసినివి అని కోశల రాజ్యానికి కాళరాత్రివని నిందిస్తాడు. ఆ అపనిందలు వెనక్కి తీసుకోమని తండ్రిని ప్రార్థిస్తాడు. సంతోషంతో అలాగే చేస్తాడు. ఇలా రామాయణంలో మంథర వాక్యాలు కైక వరాలుగా ప్రసిద్ధి చెందెను.

*మిగతా వచ్చేసంచికలో . . .*

# రైళ్ళలో ఆపదలప్పుడు

**రైళ్ళసమాచారం నిమిత్తం:(విజయవాడ నుంచి) 0866-2577 775. ఇది 24గంటలుఉ పనిచేస్తుంది.**

**రైళ్ళలో సమస్య పరిష్కారానికి:-** 8121281212 సెల్‌కు ఫిర్యాదు చేస్తే 24గంటల్లో సమస్య పరిష్కారం చేస్తారు.

రైలు సమయం,రిజర్వేషన్ సీలు,చార్జీల వివరాల కొరకు:- 139,54959కు ఫోన్ చేసి తెలుసుకో వచ్చు.

**ఆహార పదార్థాల విషయంగా :-** సెల్: 18004255090కు సెల్ చేయవచ్చు.ఇంతే కాకుండా సెల్:9701370964,040-27834044 ఫోన్ చేయవచ్చు.

**రైల్లో దొంగతనం జరిగినపుడు:-** సెల్:9440900805కు రైలులో దొంగతనం జరిగితే ఈ సెల్‌కు చేయాలి. నిముషాల వ్యవధిలనే చర్య తీసుకుంటారు.

**108:-** అంబులెన్సు సౌకర్యం కొరకు ఈ ఫోన్‌కు చేయాలి. రైల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తితే ఈ నెంబరుకు సుంచేయాలి.

**మీరు స్టేషన్‌లో దిగేందుకు అలారం:** మీరు రైలులో ప్రయాణిస్తు న్నపుడు దిగవలసిన స్టేషన్‌లో దిగకుండా పోతామేమో అనే భయం లేకుండా మీ మొబైల్‌లో 139కు డయల్‌చేసి,మీ టికెట్ పి.యన్.ఆర్ నెంబరు నమోదు చేస్తే,మీరు దిగవలసిన స్టేషన్‌కు ముందుగా మీ సెల్‌కు హెచ్చరిక (రింగ్) వస్తుంది. వినియోగించుకోండి.

## చందాదారులకు గమనిక:-

మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ప్రతినెలా **20**వ తేదీలోగా అందకపోతే దయచేసి ఫోన్లు చేయకుండా,మీ అడ్రసు తెలుపుతూ.మీకు ఏ నెల పత్రిక రాలేదో తెలియజేసి మాసెల్: **9966250595**కు యస్.యం.యస్ పంపండి.మేము తిరిగి **30**వతేదీలోగా పత్రిక మరోకాపి పంపుతాం లేదా కొత్త సంచికతోపాటు మీకు అందలేదన్న ఆ పత్రికను కలిపి పంపుతాం. ***పుస్తకం అందనివారు దయచేసి ఫోన్లు*** [illegible]

ఈ విషయం చందాదారులు గమనించ ప్రార్థన.-సంపాదకులు

**వార్తలు**

# శృంగేరిలో భాగవత సప్తాహం



హైదరాబాద్ వాస్తవ్యులు సూరి వ్యాసకుమార్,లలితాదంపతుల ఆధ్వర్యంలో లోకకల్యాణాన్ని,సమాజహితాన్ని కాంక్షిస్తూ భాగవత సప్తాహం శృంగేరిలో ఘనంగా జులై 25 నుంచి 31వతేదీ వరకు నిర్వహింపబడింది. సురింభరస్వతి ఆచార్యశలాక రఘునాధశర్మ భాగవతంలోని రమణీయఘట్టాలను ఉపనిషత్ వేదారంధ ప్రమాణాలతో ప్రవచనాలను అందించి శ్రోతలను మంత్ర ముగ్ధులను కావించారు. జగద్దురువులు శృంగేరిపీఠాధిపతులు శ్రీభారతీతీర్ధ మహాస్వామి శ్రీవిధుశేఖర భారతీస్వాములవారి ఆశీస్సులతో శారదాంబ ఆలయ సమీపంలోని ప్రవచనామందిరంలో జరిగిన భాగవత సాప్తాహం ప్రవచానలను రెండు తెలుగు రాష్ట్రాలనుంచి కర్ణాటక రాష్ట్రాల నుంచి,దేశ విదేశాల నుంచి విచ్చేసిన బ్రాహ్మణ కుటుంబాల సభ్యులు శ్రవణంచేసి శలాక రఘునాధశర్మ అందించిన భాగవత జ్ఞానాన్ని అందుకొని ధన్యతనొందారు.


ఈ భాగవత సప్తాహ కార్యక్రమాలలో భాగంగా శలాక రఘునాధశర్మ విశ్లేషణంతో వ్యాఖ్యానంతో రచించబడిన భాగవత ఆణిముత్యాలు అను పుస్తకాన్ని నేమాని పార్ధసారధి సంగీతాన్ని సమకూర్చి తన బృందంతో గానం చేసిన భాగవత ఆణిముత్యాల స.డి.లను జగద్గురువులు శ్రీభారతీతీర్ధ మహాస్వామి తమ పవిత్ర హాస్తాల మీదుగా ఆవిష్కరించి విడుదల చేశారు. శ్రీమతి ఉమాసుందరి,కుమారి సాగి అణన్య,వలగనేటి సాయిరాం తమ సాంప్రదాయ సంగాతం గానంచేసి శ్రోతలను ఆకట్టుకున్నారు. కోటపల్లి వెంకట నరసయ్యశర్మ,రామకృష్ణశర్మ,ధనుంజయశర్మఅర్చకత్వంతో శ్రీలక్ష్మీగణపతి హెూమం శ్రీరాజరాజేశ్వరి చతుషష్ఠి ఉపచార పూజ,శ్రీరుక్మిణీ కల్యాణం,రుద్రాభిషేకం,రుద్రహెూమం,చండీహెూమం నిర్వహించబడినాయి. యాదృశ్చికంగా శరాక రఘునాధశర్మ 75వ జన్మదినం భాగవత సప్తాహ సందర్భంలోనే రావడంతో జగద్గురువులు శృంగేరి పీఠాధిపతులు శ్రీభారతీతీర్ధ మహాస్వామి వారు తమ పీఠానికి చెందిన వేద పండితులచేత వేదపఠనాన్ని గావించి,తాము స్వయంగా రఘునాధశర్మ,శ్రీమతి రాజరాజేశ్వరి దంపతులను ఆశీర్వదించి,సప్తాహానికి విచ్చేసిన బ్రాహ్మణ కుటుంబ సభ్యులందరికి ఆశీస్సులనిచ్చి మంగళాసనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తంగిరాల దక్షిణామూర్తి,పుచ్చా మల్లిక్,నందిరాజు రవీంద్రనాథ్,స్వర్ణ ప్రయాగరావు,శలాక నాగేంద్రశర్మ,కె.వి.యస్.శర్మ,దేవులపల్లి వెంకట రామ్,తెలకపల్లి సూరీ శశంక్,సూరీ సూర్యవంశీ,సాగి ఆదిత్య,వి.గోపాల్‌శర్మ,ప్రొఫెసర్ యస్.నరసింహాశర్మ,యం.యస్.కె.ప్రసాద్ జి.యం.యస్.యన్.మూర్తి,ప్రొఫెసర్ శేషయ్యశాస్త్రి,వి.గోపాలకృష్ణ,బాలాంత్రపు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

*(సేకరణ: కే.యన్.యస్.భట్)*

## నెల్లూరు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఫణిరత్నం ఎన్నిక.

నెల్లూరు బార్ అసోసియేషన్ ఎన్నికలు ఈసారి ప్రతిష్టాకరంగా జరిగింది. ఈ ఎన్నికల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఫణికుమార్ గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా రోజారెడ్డి,లైబ్రరరీ కార్యదర్శిగా ఆర్.శంకరరావు,మహిళా ప్రతినిధిగా ఎల్.యమ్.రామలక్ష్మి,సీనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా సి.హెచ్.మస్తానయ్య,పి.శంకరయ్య,ఏ.వి.సత్య,ఆర్.కుమార్,జూనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా రియాజ్‌భాష,ఝూన్సి,రాజేష్,రమణారెడ్డి,రమణయ్యలు గెలుపొందారు.

### శ్రీఆనందరామ నామ జపము:-



శ్లో॥ ఆనంద ఘనరామ అయోధ్యరామ।
అయోధ్యరామ అరిజన భీమ॥
శ్లో॥ జనగణ మంగళదామక రామం
-రఘుపతి రాఘవ రాజారాం।
రఘుపతి రాఘవ రాజారామం
-శరణు శ్రీసీతారామం॥


యజ్ఞోపవీతం చేతపట్టి బ్రాహ్మణుడిగా
గర్వపడండి!
బ్రాహ్మణ కార్పోరేషన్ సేవలను
వినియోగించుకొని
తలెత్తుకు జీవించండి!
తోటి బ్రాహ్మణునికి సహాయపడండి!!

'యజ్ఞోపవీతం" జీవితచందా రూ.2000/-మాత్రమే.జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావంతన వి.సి.డి మరియు సంధ్యావంద పుస్తకమును ఉచితంగా పంపబడును.

చదవండి! సాయిసన్నిధి

# సంధ్యావందనం- సమస్యలు

శృంగేరి శారదాపీఠం ప్రస్తుత పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాస్వామి వారి బోధలు యధాతథం.



సంధ్యావందనం చేయండి అని చెప్తే కొంతమంది అడిగారు నన్ను **"మీరు ఈ సంధ్యావందనం చేయండి,గాయత్రీజపం చేయండి "** అని చెబుతున్నారు. ఇవన్నీ వెనుకటి కాలంలో వాళ్ళకు బాగా అవకాశం వుండేది. కాబట్టి వాళ్ళు చేస్తుండేవారు. మాకు సుతరామూ అవకాశం లేదు. ఇవన్నీ చేయమంటే మేమెలా చేయ్యం? ప్రొద్దున లేద్దామంటే 6గంటలకు ఆఫీసుకు పరిగెత్తాలి. లేదా పిల్లవాడి స్కూళ్ళు ..పిల్లవాడి స్కూళ్ళకు పరిగెత్తాలి 7గంటలకు, ఇవన్నీ చేయమంటే ఇవాళ మాకు కుదుర్తుందా? మాకు అనుగుణంగా వుండేట్టు మీరు ధర్మసంహిత తయారు చేయండి. ఇప్పటి కాలానికి మాకు అనుగుణంగా. రోజూ 6గంటలకు ఆఫీసుకు పరిగెత్తడానికి ,7గంటలకు స్కూలుకు పరిగెత్తే పిల్లవాడికి కూడా అనుకూలంగా వుండేటట్లు ఒక ధర్మసంహిత తయారు చేయండి. ఒక జగద్గురు స్థానంలో వున్నారు. దాన్ని తయారు చేయడానికి మీకు అధికారం వున్నది అని కొంతమంది నన్ను ప్రశ్నించారు. నేను వాళ్ళకు చెప్పాను.శంకరాచార్యులవారు ఈ పీఠాన్ని స్థాపన చేసింది ధర్మాన్ని తారుమారు చేయండి అని చేయడానికి కాదు. జనం ధర్మాన్ని అనుసరించేలాగా చేయండి అనే దానికోసం ఈ పీఠాన్ని స్థాపించారు ఆయన. ఈ పీఠంలో కూర్చొని నేను ఎలా ధర్మాన్ని తారు మారు చేయమని చెప్పను మీకు. మరి మాగంతేంటి అని అన్నారు.

ఏంలేదు శాస్త్రంలో మీకు చేతనైతే అంత చేయమని చెప్పబడియే వున్నది. వెనుకటి వాళ్ళు గంటల తరబడి సంధ్యావందనము,గాయత్రీ చేసేవాళ్ళు. నీకు గంటల తరబడి చేయడానికి లేకపోయినా ఒక పదినిముషాలు చేయవయ్యా అది నీకు చాతకాదని ఎలా అంటావు? నాకు దాన్ని క్కూడా సమయం లేదని చెప్తే ఎవరూ దాన్ని నమ్మరు. **నీకు టీ.వీ చూడడానికి సమయం వున్నది. పేపరు చదవడానికి సమయం వున్నది. గంటల తరబడి వ్యాయామానికి నడకకు సమయం వున్నది.మిగతా వాళ్ళతో భాతాఖానీ చేయడానికి సమయం వున్నది. పది నిముషాలు సంధ్యావందనం చేయడానికి సమయం లేదంటే దానిని ఎవరైనా నమ్ముతారా?** నమ్మటానికి వీల్లేదు అందువల్ల సంధ్యావందనం గంటల దరబడి చేయడానికి వీలులేకపోయినా నీకు ఎంతమటుకు అవకాశం వున్నదో అంత చేసి కార్యాలయానికి వెళ్ళు. దానివల్ల నీకు శ్రేయస్సు కలుగుతుంది. వీళ్ల నన్ను అడగటమేమిటంటే అలాకాదు సంధ్యావందనం ఎగ్గొట్టడానికి మార్గం చెప్పండి అని అడుగుతున్నారు. దానికి మార్గంలేదు. అలా మార్గం వున్నదని చెప్పానంటే నేనీ స్థానంలో ఒక్క నిముషం ఉండకూడదు. శాస్త్రాన్ని మనం ఎప్పుడూ కూడా ఉల్లఘించడానికి వీల్లేదు. మనం చేతనైతే చేయాలి.

మీరేమంటున్నారు? ఈ కాలానికి తగినట్లుగా అంటున్నారు. ధర్మానికి కాలదోషం లేదు. సత్యం చెప్పడం ధర్మం అన్నారు. అదేమన్నా మారుతుందా? కొంతకాలానికి అసత్యం చెప్పడమే ధర్మమవుతుందా? వెయ్యేళ్ళకు పూర్వం సత్యం వధ అనేదే శాస్త్రం. ఇవాల్టికీ అదే. ఇంకా వెయ్యేళ్లయినా సత్యం వధా అనేదే శాస్త్రం. ఎన్నటికీ అసత్యం వధ అనేది శాసనం కానేరదు. అందువల్ల ధర్మానికి కాలదోషం లేదు. కాలానికి అనుగుణంగా ధర్మం యొక్క స్వరూపాన్ని పరివర్తనం చేయాలి అనేటి వంటి సిద్ధాంతం మనం సర్వదా ఒప్పుకోవడానికి వీల్లేదు. మన యొక్క శక్తిని అంతరించి మన సామర్థ్యాన్ని అనుసరించి,మన అవకాశాన్ని అనుసరించి ధర్మాన్నే ఆచరించాలే తప్ప ధర్మాన్ని సర్వదా త్యజించకూడదు. విడువ కూడదు. అలా మనం ధర్మాన్ని మనం విడిచేసాం అంటే అపుడు మనం ధార్మికులం ఎలా అవుతాం?

ఒక ప్రశ్న – ఇంతమంది అంటున్నారు. మాకు సంధ్యావందనం చేయడానికి వీలులేదు. ఆస్థానంలో వేరే ఏదైనా చెప్పండి మరి దానికి మీకు అవకాశం ఎక్కడుంది? దానికి మీకు అవకాశం వున్నట్లయితే ఇదే చేయి. దీనికి కూడా అవకాశం లేదు. ఇంకోటి చెప్పండి అంటే దానికీ నీకు అవకాశం వున్నదా?లేదా? వుంటే ఇదే చేయి.లేదంటే అది చెప్పి ప్రయోజం లేదు. కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో కూడా మనం ధర్మం విషయంలో కుతర్కాలు చేయకూడదు.

**సేకరణం తోటపల్లి**

**యవ్వనంలో స్నేహితుడవసరమే కానీ, వృద్ధాప్యంలో మరింత అవసరం.-ఉడ్వర్డ్‌గ్రెగ్.**

# సోదరి బృందంతో కృష్ణవేణి

-శ్రీముళ్ళపూడి పాండురంగ సాయినాథ్,శ్రీమున్నలూరి బోస్,

**గత సంచిక తరువాయి. . .**

గురువే బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులని చెబుతుంది గురుగీత. అటువంటి గురువుకు,ఎక్కడి నుండో పవిత్ర జలాన్ని తెచ్చి పూజించాలా? అలా పూజించడం,అర్చించడం గురువుకే పరిమితం కాదు.

అతి సమీపంలో ప్రవహించే గంగానది జలాన్ని తెచ్చి,కాశీనాథుడయిన విశ్వేశ్వరునికే పూజించడం జరుగుతోంది. సమీపంలో ప్రవహించే కృష్ణవాహిని నుండి జలాన్ని తెచ్చి శ్రీపాదశ్రీవల్లభుని,శివలింగాన్ని పూజించటం అక్కడ (కురుమ గడ్డ)లో జరుగుతున్నది.

శ్రీ వేంకటేశ్వరునికి అభిషేకం నిర్వహించేందుకు వయోవృద్ధుడైన తిరుమలనంది పాపనాశనం అనే సుదూర తీర్థం నుండి జలం తెచ్చేవాడు. తరువాత ఆకాశగంగ తీర్థమును తెచ్చి అభిషేకం చేసేవాడు.

సర్వతీర్థములు గురుదైవ సన్నిధిలో నుండగా పవిత్ర జలమును తెచ్చి గంగోదకముగా భావించుట సనాతన సాంప్ర దాయములలో ఒకటి.

ఈ నదులు,నదములు మహామహిమాన్వితములు. కొందరు మహనీయులకు నదులే పుట్టినిల్లు. ఉదాహరణకు కబీరు గంగతోను,నామదేవుడు చంద్రభాగంలోను దొరికారు.

**దాదూ దయాల్:** అహమ్మదాబాదులో లోడీరాం అనే భక్తుడు ఉండేవాడు. ఆయనకు సంతానం లేదనే చింత ఉండేది. సాధువులను ఆయన,ఆయన భార్య ఆదరించేవారు. ఒక రోజున ఆయనకు ఒక సత్పురుషుని దర్శనం అయింది. తనగోడు ఆ సత్పురుషునికి వినిపించాడు. రేపు ఉదయం సబర్మతీ నదీ తీరానికిరా, నీ కోరిక తీరుతుంది అని పలికాడా సత్పురుషుడు. ఎప్పుడు తెల్లవారుతుందా అని ఎదురు చూచాడు లోడీరాం. లోడీరాం తెల్లవాకగానే సబర్మతీ తీరానికి వెళ్ళాడు. ఒక పెట్టె ఆ వాహినిలో మెల్లమెల్లగా లోడీరాం వైపుకు వస్తున్నది. ఆశ్చర్యంతో ఆ పెట్టెలో చూచాడు. ఒక ముద్దులొలికే పసికందు కన్పించాడు. ఆ బిడ్డను ఇంటికి తీసికొనిపోయి ప్రేమగా పెంచాడు. ఆ దంపతులకు బిడ్డడు సబర్మతీ నదిలో దొరికిన దినం ఫాల్గుణ శుక్ల అష్టమి, **ఆబిడ్డడే అనంతరం విఖ్యాత దాదూ దయాళ్ అయ్యాడు.**

ఇలా నదీనదాలు ఎందరెందరికో పుట్టినిల్లు అయ్యా యి. పుట్టినిల్లు వ్యక్తికే కాదు. మహాకావవ్యాలు కూడా నదీ తీరాలలోనే పుట్టాయి. అనేక కళలు,కావ్యాలు,పాటలు జన్మించాయి నదీతీరాలలోనే.

**ఆది కావ్యాలు:** భారత ఇతిహాస చరిత్రలో ఆదికావ్యం రామాయణం. వాల్మీకి తన శిష్యుడయిన భరద్వాజునితో తమసా నదీతీరానికి పోతుండగా ఒక వేటగాడు కొట్టిన బాణానికి మగ క్రౌంచపక్షి నేలకొరిగింది. ఆడ క్రౌంచ పక్షి హృదయవిదారమైన దీనారవం వినగానే వాల్మీకి నోటి వెంట అప్రయత్నంగా ప్రథమ శ్లోకం ఆవిర్భ వించింది.

బ్రహ్మ అప్పుడు దర్శనమిచ్చి ఆ శ్లోక విశిష్టతను తెల్పి, శ్రీరామచరితను కావ్య రూపంలో రాయమని ఆదేశించాడు. ఆది కావ్య జననానికి ప్రేరణం తమససైఆ నదీ తీరమే.

**ఆది కవి:** తెలుగువారి ప్రథమ మహాకావ్యం ఆంధ్ర మహాభారతం ఈ రచన గోదావరి తీరాన ఉన్న రాజమహేంద్రవరలో ఆదికవి నన్నయ్య రాశారు.

**జ్ఞాన గంగా తరంగం:** ఆదికావ్యం సంస్కృతంలో తమసా నదీతీరం లోను,తెలుగులో నన్నయ విరచిత మహాభారతం గోదావరీ తీరాన వెలువడగా మరాఠీ భాషలో ప్రథమంగా కావ్యాన్ని వెలువరించింది జ్ఞానేశ్వరుడు అయిన సాక్షాత్తు విష్ణురూపుడే. ఆయన తన ప్రతిభతో దున్నపోతుతో వేదాలు పలికించారు. భోగవతీ నదీ పరివాహక ప్రాంతమైన ప్రతిస్థానపురంలో జ్ఞానేశ్వరుడు ఒక పర్యాయమం తన సోదర,సోదరీమణులతో కలసి ఒక గ్రామానికి వెళ్లాడు. అక్కడి నుంచి తమ గ్రామానికి తిరిగి వస్తుండగా ప్రవరానదీ తీర గ్రామమైన నెవాసీ(నెవషీ) వాసులు వీరందరిని తమ గ్రామం సందర్శించ వలసిందిగా ఆహ్వానించారు. అక్కడ జ్ఞానేశ్వరుని అన్నగారు,గురువు అయిన నివృత్తినాథుడు జ్ఞానేశ్వరుడిని దీవించారు. ఆ తర్వాత జ్ఞానేశ్వరుడు ప్రతిరోజూ ప్రవరా నదీతీరంలోని మహలసా ఆల యంలో మరాఠీ బాషలో భగవద్గీత వివరణలు ఇవ్వసాగారు. అక్కడున్న ఒక స్థంబాన్ని ఆనుకుని ఒకగడ్డి దీపపు వెలుగులో ఆయన పలికే పలుకులకు అక్కడున్న జనవాహిని, ప్రవరా వాసులు పరవశించి పోయేవారు. జ్ఞానేశ్వరుడు రాసిన ఆ భగవద్గీత వ్యాఖ్యా నమే జ్ఞానేశ్వరురి భగవద్గీతగా ప్రసిదిద్ధి పొందింది. సాయి సచ్చరిత్రలో షిర్డిసాయి పలువురిని ఈ జ్ఞానేశ్వరి చదవమని చెప్పినట్టు ఉంటుంది. భగవద్గీత అందరికీ శిరోధార్యం. మరాఠీ బాషలో వచ్చిన ఈ వ్యాఖ్యానాన్ని చదవమని సాక్షాత్తు ఆ షిరిడీనాథుడే అందరికీ చెప్పాడు. ఆ వ్యాఖ్యాన రచయిత జ్ఞానేశ్వరుడు. అది పుట్టింది ప్రవరా నదీ

మిగతా ప్రక్కపేజీలో. . .

వార్తలు

# గోటేటి రచించిన “శ్రీకృష్ణ” గ్రంథావిష్కరణ




చెన్నైయ్: శ్రీకృష్ణ పరమాత్ముడు జగద్గురువని శ్రీశుకబ్రహ్మాశ్రమం,శ్రీకాళహస్తి పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి అన్నారు. ఈ మేరకు మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ, ప్రముఖాంధ్ర సమితి సంయుక్తంగా నిర్వహించిన తెలుగు సాహిత్యం –శ్రీకృష్ణ తత్వం అనే అంశంపై జాతీయ సదస్సు ఆగష్టునెలలో జరిగింది. మెరీనా ఆవరణలోని రజతోత్సవ ప్రాంగణం వేదికైంది. మద్రాసు విర్శటీ తెలుగు శాఖాధ్యక్షులు మాడభూషి సంపత్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విద్యా స్వరూపానందగిరి స్వామి హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా ప్రముఖాంధ్ర సంపాదకులు గోటేటి రామారావు రచించిన “శ్రీకృష్ణ” పుస్తకాన్ని శ్రీవిద్యాస్వరూపానందగిరి స్వామి ఆవిష్కరించగా,తొలి ప్రతిని ఆత్మీయ అతిధిగా విచ్చేసిన అజంతా శంకరరావు అందుకున్నారు.ఈ సందర్భంగా విద్యాస్వరూపానందగిరి స్వామి మాట్లాడుతూ లోకాన్ని పాలించే జగద్గురువు శ్రీకృష్ణుడేనని అన్నారు. అందుకే **“కృష్ణం వందే జగద్గురుం”** అని శ్రీకృష్ణ పరమాత్ముని కొలుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ పుస్తకాన్ని రచించిన గోటేటిరామారావును ప్రశంసిస్తూ, వారు నిండు నూరేళ్ళు జీవించాలని,ఇలాంటి రచనలెన్నో చేయాలని స్వామివారు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యులు డాక్టర్ యల్.బి.శంకరరావు,జి.కె.రెడ్డి,సినీగేయ రచయిత భువనచంద్ర,అజంతా శంకరరావు తదితరలు ప్రసంగించారు. అతిధులను గోటేటి కుమారుడు వెంకటేశ్వరరావు ఆహ్వానితులను సాదరంగా ఆహ్వానించి,ఉచితరీతిన సత్కరించారు. **ఉత్తర రామాయణం రచించాలి:–** ఉత్తర రామాయణం రచించాలని కోరిక తనకు ఉన్నదని, ఈ శ్రీకృష్ణ పుస్తకం తన అనారోగ్య కారణాల వల్ల మూడేళ్ళు పట్టిందని,ఇందుకు సహకరించిన ఆత్మీయులకు గోటేటిరామారావు కృతజ్ఞతలు తెలియజేశారు.




## ఈ ఆలయంలో శివలింగం కనిపించదు



కేరళాలోని వడక్కునాథన్ ఆలయానికి **“అవార్డ్ ఆఫ్ ఎక్స్‌లెన్స్”** వచ్చింది. దేవాలయ నరిరక్షణ చర్యలకు గాను యునెస్కో ఈ అవార్డును అందించింది.

దక్షిణ కైలాసంగా పేరు గాంచిన త్రిస్సూర్‌లో వడక్కునాథన్ ఆలయం దుంది. కేరళలోని పురాతన ఆలయాల్లో ఇది ఒకటి. ఇది శివాలయం. శివుడ్ని మీరు వడక్కునాథన్‌గా ఆరాధిస్తారు.వెయ్యిసంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయం మొత్తం 9ఎకరాల విస్తీర్ణం.ఆలయాన్ని ఉదయం 3గంటలకే తెరుస్తారు. **కొండంత నెయ్యి::–** ఈ ఆలయ ప్రత్యేకత ఏంటంటే ఇక్కడ శివలింగం కనిపించదు. ఎందుకంటే ఆలయంలోని శివలింగానికి తరతరాలుగా నెయ్యితో అభిషేకం చేస్తారు.ఆ నెయ్యి ఒక కొండలా మారింది. పేరుకు పోయిన దాన్నుండి దుర్గంధం వెదజల్లదు. అంతేకాక వేసవిలో సూర్యతాపం వున్నా ఈ నెయ్యి కరగదు.

తీరంలోనే.

## 22వ పేజీ తరువాయి. . . సోదరి బృందంతో కృష్ణవేణి

ఒకప్పుడు తిరుమల వేంకటేశ్వరుడు ఒక భక్తునికి మాట్లాడేవాడని,చదరంగం ఆడేవాడని చెబుతారు. అలాగే జ్ఞానేశ్వరునికి పాండురంగడు ఒక్కోసారి దర్శనమిచ్చి మాట్లాడుతుండేవాడు. ఒక పర్యాయం జ్ఞానేశ్వరుడు పాండురంగని దర్శించాడు. ఆ సమయంలో పాండురంగడు ఏదో రాస్తూ ఉన్నాడు. ఏమి వ్రాస్తున్నారని జ్ఞానేశ్వరుడు ప్రశ్నించాడు. దానికి పాండురంగడు సమాధానమిస్తూ జానాబాయి గానం చేసిన కీర్తనలు రాస్తున్నాను అని అన్నారు. దానికి జ్ఞానేశ్వరుడు విస్తుపోయి అదేమిటి స్వామీ, వ్యాస,వాల్మీకాదులే తమ కీర్తిని మహోన్నతంగా కొనియాడి రచనలు చేసి వుండగా ఈ జానాబాయి (సేవకురాలి) కీర్తనలు మీరు వ్రాయనవసరం ఏమిటి? అని ప్రశ్నించాడు.దానికి పాండురంగడు బదులిస్తూ జ్ఞానదేవా జానాభాయి కీర్తనలు గానం చేసి తదనుగుణంగా జీవించేవారు. తప్పక నా సన్నిధికి చేరగలరు. ఇది శాసనం అని అన్నారు. జానాభాయి కీర్తనలు పవిత్రం. వాటిని లిఖించిన రంగడు ఎలానూ పవిత్రుడే. తన తీరంలో సాక్షాత్తు పాండురంగడు ఉండడమే కాక రచనలు చేసినందున చంద్రభాగపవిత్రురాలు.ఆ కీర్తనలు గానం చేసి అలాగే జీవించి అందరం పవిత్రులవుదాం.ముక్తికి ప్రయత్నిద్దాం.

*మిగతా వచ్చే సంచికలో . . .*

స్నేహం అన్నది మన సంతోషాన్ని పెంచుతుంది.దుర్భరత్వాన్ని తగ్గిస్తుంది. మన దుఃఖాన్ని తగ్గిస్తుంది.-అడిసన్

# మహాభారతం ద్వారా మనం తెలుసుకోదగిన ముఖ్య విషయాలు



**1.జీవితంలో గెలవడానికి జాలి,దయ,మంచితనం మాత్రమే చాలదు.**
కర్ణుడు అంటేనే మంచితనానికి ,దాన ధర్మములకి పెట్టింది పేరు. కానీ సమయాన్ని బట్టి నడుచుకోక పోవడం వలన చెడు (కౌరవుల) వైపు నిలబడి ప్రాణాలని పోగొట్టుకున్నాడు. కావున జీవితంలో గెలవాలంటే మంచితనంలోపాటు చుట్టూ ఉండే సమాజ పరిస్థితులని,సమయాన్ని బట్టి నడుచుకోవాలి.

**2.చెడు స్నేహం ఊహలకి కూడా అందని విధంగా మీ జీవితం నాశనం చేయవచ్చు.**
శకుని పరోక్షంగా కౌరవ సామ్రాజ్యాం మొత్తాన్ని నాశనం చేసి, వారితో స్నేహంగా వారి ఆస్థానంలో ఉంటూనే వారికి కలలో కూడా ఊహించని పరాజయాన్ని మిగిల్చాడు. శకుని లాంటి వారు జీవితంలో చాలామంది సలహాలని దూరం పెట్టాలి.

**3.ఎటువంటి బేధాలు చూడని నిజమైన స్నేహం జీవితంలో ఉన్నత స్థానానికి తీసుకెళుతుంది.**
పాండవులు శ్రీకృష్ణుడుని, కౌరవులు కర్ణుడుని పొందడం అది వారికి యుద్ధ సమయంలో ఏ స్థాయిలో ఉపయోగపడిందో తెలిసింది. కర్ణుడి లేని రారాజు బలం ఏ పాటిదో కౌరవ సేనకు కర్ణుడు ఏస్థాయిలో ధైర్యమో తెలిసిన సంగతే కదా! కుల,మత,పేద మరియు ధనిక బేదాలని చూడకుండా మంచి స్నేహం చేసేవారు ఖచ్చితంగా జీవితంలో గెలుస్తారు.

**4.అధికం అనేది అత్యంత ప్రమాదకరం.**
కౌరవుల తల్లి అయిన గాంధారికి వంద మంది కుమారులు ఉండటం వల్ల వారిని పెంచటంలో చాలా కష్టపడాల్సి వచ్చింది. రాజ్యాన్ని బిడ్డలకి సమంగా పంచటమూ వారి బాగోగులు చూస్తూ క్రమశిక్షణతో పెంచటమూ కూడా చాలా కష్టం. అలాగే దుర్యోధనుడికి ఉన్న అధికమైన కోపం, అధికమైన రాజ్యకాంక్ష కారణంగా కౌరవులు నాశనం అయ్యారు. కాబట్టి అన్ని చోట్ల ముఖ్యంగా చెడు పక్షాన అధికం అనేది అత్యంత ప్రమాదకరం.

**5.ఎవరి పనులు వారే చేసుకోవటం**
అరణ్య వాసం, అజ్ఞాతవాసంలో ఉన్న పాండవులకి వాళ్ళు చేర్చుకున్న ఇంటి,వంట పనులు చాలా ఉపయోగపడ్డాయి. అలాగే మనకి కూడా మన అవసరాల కోసం అయినా కొన్ని పనులు నేర్చుకోవాలి.

**6.మనకి సంబంధించిన దాని కోసం ఎంత కష్టమైనా చేయాలి.**
కౌరవులతో పోల్చుకుంటే పాండవుల సైన్యం చాలా తక్కువగా ఉన్నా పాండవులు తమ కష్టాన్ని మాత్రమే నమ్ముకొని చిత్తశుద్ధితో పోరాటం చేసి విజేతలుగా నిలిచారు.

**7.అతి ప్రేమ నష్టం కలిగిస్తుంది.**
ధ్రుతరాష్టుడు అటు బిడ్డల మీద ప్రేమ,ఇటు తను నమ్ముకున్న సిద్ధాంతాల మధ్య ఎలా నలిగిపోయాడో,కొడుకుల వినాశనం అంతా తెలుసుకున్నా వారి తప్పులని ఆపలేక పోయాడు. అదే ధ్రుతరాష్టుడు తన బిడ్డల మీద అంత ప్రేమని పంచుకొని క్రమశిక్షణలో పెట్టి ఉంటే విషయం అంత వరకూ వెళ్ళేది కాదేమో! ఎవరి మీద అయినా అతి ప్రేమ, అతి నమ్మకం నాశనానికి ,మోసానికి దారితీస్తుంది.

**8.విద్య జీవితాంతం నేర్చుకోవటమే మీకు ఉత్తమ బహుమతి.**
అర్జునుడు తన జీవితం ఆసాంతం విద్యలు నేర్చుకూనే ఉన్నాడు. ద్రోణాచార్యుల వారి నుండి యుద్ధ శాస్త్ర. దైవ సంబంధమైన ఆయుధాల వాడకం,ఇంద్రుడు ద్వారా,మహాదేవుడి నుండి పాశుపతాస్త్రం,యుదిష్టరుడు,కబుష్ణుడి నుండి మరెన్నో రాజనీతులు ఇలా ప్రతి దశలోనూ అభ్యసించటమే అర్జునుడికి ఓ ప్రత్యేక స్థానం దక్కింది. నిత్యం నేర్చుకోవటం వలన ఖచ్చితమైన విజయం సాధించవచ్చు.

**9.కొన్ని సార్లు శత్రువులు కూడా మిత్రుల రూపంలో ఎదురవుతారు.**
కౌరవుల పక్షాన ఎంతో మంది ఉన్నా,వాస్తవానికి వారిలో చాలామంది పాండవులకి సహాయపడ్డ వాళ్ళే. భీష్మ,విదుర,ద్రోణులు రహస్యంగా పాండవులకి ఎంత సహాయం చేసారో తెలిసిందే. ఇక విదురుడు అయితే కౌరవుల ప్రతి అడుగు పాండవులకి మోసుకొచ్చిన

**మిగతా ప్రక్కపేజీలో . . .**

**బ్రాహ్మణుడిగా జన్మించినందుకు గర్వపడు !**
**బ్రాహ్మణునిగా మనం ఆచరించాల్సిన సంప్రదాయాలను ఆచరించు !**
**ఆదర్శవంతునిగా ప్రవర్తించు ! .ఇదే మన పూర్వీకులు ఇచ్చిన ఆస్థి !!**

23వ పేజీ తరువాయి. . .

వాడు కదా!

**10.**స్త్రీలని ఆపదల నుండి కాపాడటం

నిజానికి ద్రౌపది ఐదుగురు భర్తల సంపన్నులూ, అత్యంత బలవంతులు కూడా,కానీ సభామంది రాన అవమానం ఆపలేక పోవడంలో విఫలమ య్యారు.

**11.**అర్థజ్ఞానం అత్యంత ప్రమాదకరం.

పద్మవ్యూహంలోనికి ప్రవేశించటమే కానీ బయట పడడం తెలియక తనకున్న అర్ధ జ్ఞానముతో అభిమన్యుడు వంటి మహావీరుడే నేల రాలిపో యాడు. ఏ పనినైనా పూర్తిగా తెలుసు కున్నాకే మొదలు పెట్టాలి. అలా తెలుసుకోకపోతే ఆ పనిని మధ్యలోనే వదిలేయాల్సిన పరిస్థితి వస్తుంది.

**12.కేవలం ద్రౌపతికి జరిగిన అవమానం వలన ఆమె కౌరవ సామ్రాజ్యం మీద పెంచుకున్న కోపం చివరికి కౌరవులని, వాళ్ళ సామ్రాజ్యాన్ని నామ రూపాలు లేకుండా చేసింది.**

**13.నీకు ఆసక్తి ఉంటే నిన్ను ఎవ్వరూ ఆపలేరు.**

చాలామందికి తెలసినంత వరకు అర్జునుడే ప్రపంచం మొత్తంలో అతిపెద్ద విలికాడు. కానీ కుటిల రాజకీయాల వలన తన వేలుని కోల్పో యిన ఏకలవ్యుడు,అర్జుడిని మించిన వీరుడు నేరుగా గురు శిక్షణ లేకున్నా అతనికి ఉన్న ఆసక్తే అర్జునుడి కన్నా గొప్ప వీరుణ్ణి చేసింది. కావున ఏదైనా సాధించాలంటే ముందుగా మనకు దాని పైన అమితమైన ఆసక్తి ఉండాలి. లేకపోతే సాధిం చలేము.

**14.**మంచి వ్యూహం విజయానికి తప్పనిసరి.

పాండవులకే కనుక కృష్ణుడు తన అతిచక్కని వ్యూహం లేకపోయివుంటే పాండవులు విజయాన్ని సాధించ గలిగేవారు కాదు ఏమో, ఏ పని చెయ్యా లన్నా ఒక మంచి ప్లాన్(వ్యూహం)ఉండాలి. అలా అయితేనే ఆ పనిని సక్రమంగా పూర్తి చేయగలు గుతాం.

# పిడికెడు ఉప్పు

ఒక యువకుడు తన గురువు దగ్గరకెళ్ళి ఇలా చెప్పాడు!!

**“స్వామీజీ.. నా జీవితమంతా కష్టాలే !!**

**ఈ జీవితాన్ని భరించలేక పోతున్నాను, నా కష్టాలు తీరే మార్గం చెప్పండి”** అని అడిగాడు.

అప్పుడు గురువు ఆ యువకుడి వైపు చూశాడు–

ఒక గ్లాసు నీటిలో ఒక పిడికెడు ఉప్పు వేయమన్నాడు ఆ గురువు.

ఆ యువకుడు అలాగే చేశాడు.

ఇపుడు ఆ నీటిని తాగమన్నారు గురువు.

యువకుడు గ్లాసు పైకెత్తాడు.. ఆ నీటిని తాగాడు.

వెంటనే ఉమ్మేశాడు.

అమ్మా! భరించలేని ఉప్పు..!!

ఇంకో పిడికెడు ఉప్పు తీసుకుని...

ఆ యువకుడిని చెరువు దగ్గరకు తీసుకెళ్లాడు గురువు.

ఈ ఉప్పు ఈ చెరువులో వేసి ఈ నీళ్ళని తాగు అని చెప్పాడు గురువు.

నీరు తీయగా ఉంది అని చెప్పాడు ఆ యువకుడు.

**అదే పిడికెడు ఉప్పు అప్పుడెందుకు భరించలేకపోయావు? ఇప్పుడెలా భరించావు? అని అడిగాడు గురువు.**

అపుడు ఆ యువకుడు ఇలా చెప్పాడు.

**“అది తక్కువ నీరు,(గ్లాసుడు నీరు),అందుకే ఉప్పుగా వుంది. ఇది చురువు అంటే ఎక్కువ నీరు అందుకే ఉప్పదనం లేదు అని అన్నాడు ఆ యువకుడు.**

**నాయనా!... సమస్యలు పిడికెడు ఉప్పులాంటివి, (అది గ్లాసులోనూ పిడికెడే),చెరువులోనూ పిడికెడే...కానీ నీ జీవితం గ్లాసులా వుండాలా? చెరువులా ఉండాలా అన్నది మాత్రం నువ్వే నిర్ణయించుకోవాలి.**

**నీ ఆలోచనా శక్తి,సహన శక్తి పరిధి పెరిగితే పిడికెడు ఉప్పు తక్కువవుతుంది.**

**ఆ పరిధి సంకుచితమైతే పిడికెడు ఉప్పు భరించలేనంత అవుతుంది అన్నారు గురువు.**

**పరిస్థితి అవగాహన చేసుకొని జీవితాన్ని నందనవనం చేసుకు న్నాడా యువకుడు.**



# పురాణ మీమాంస

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

గత సంచిక తరువాయి . ..

**ప్రశ్న: నమస్కారం ఎవరికి పెట్టాలి?**

**జవాబు:** చాలా మంచి ప్రశ్న. మన సంస్కృతి ప్రకారం పెద్దలు, పూజ్యులు గురువులు అందరికీ ఆశీర్వదిచనం తీసుకోవడం శ్రేయస్కరం. అయితే అందరిలోను పూజార్హత గమనించి నమస్కరించుట ద్వారా సంస్కారం పెరిగి భక్తి జ్ఞానమార్గాలు అందుకునే స్థాయి వస్తుంది. బ్రాహ్మణులలో అధిక విద్యావేత్త,అందరి చేత నమస్కరింపదగిన వాడు,క్షత్రియులలో వ్యవహారవేత్త,వైశ్యులలో వ్యాపారవేత్త స్థాయిని బట్టి శూద్రులలో మయస్సును బట్టి,పెద్ద చిన్న నిర్ణయించి గౌరవం చేయమని పెద్దల వాదన. బ్రాహ్మణ, క్షత్రియ,వైశ్యులలో **"సంధ్యాహీనో శుచిర్నితంవం అనర్హస్సర్వ కర్మసు"**అని శాస్త్ర వచనం. సంధ్యావందనం చేయని బ్రాహ్మణ, క్షత్రి,వైశ్యులు మైలవారితో సమానం. కావున సంధ్యావందనం చేయని వారి నుండి ఆశీర్వాదం తీసుకోకూడదు.నమస్కరించ కూడదు. నిద్రించువారు,భుజించువారు దంతధావనం చేయువారు, స్నానం పూజ చేసుకొనువారికి ఆ సమయాలలో నమస్కరించ కూడదు. ఇక స్త్రీల విషయములో సౌభాగ్య చిహ్నములు అయిన పసుపు,కుంకుమ రెండు చేతులకు గాజులూ,అంచుగలిగిన చీరె , తలలో పుష్పములూ,ధరించువారిని నమస్కరించవలెను. సౌభాగ్యము లేని పెద్ద వయసు స్త్రీలకు నమస్కరించవలెను. సౌభాగ్యము లేని పెద్ద వయస్సు స్త్రీలకు నమస్కరించు విషయములో వయోధర్మమే ప్రాధాన్యము. అట్లే ప్రతి నమస్కారము మరియూ ఆశీర్వచనము చేయు స్థితిలో లేనివారికి నమస్కరింప కూడదు అని శాస్త్రం. అశౌచములో వున్నవారు నమస్కరించ కూడదు. అశౌచములో వున్నవారు ఎవరినీ ఆశీర్వదించ కూడదు.

**ప్రశ్న: షష్ఠిపూర్తి ఎపుడు చేసుకోవాలి? ఎందుకు చేసుకోవాలి? ఎలా చేసుకోవాలి?**

**జవాబు:** అరవై సంవత్సరములు పూర్తి అయి **అరవై ఒకటో సంవత్సరం నడుచుచున్నప్పుడు షష్ఠిపూర్తి కార్యక్రమం చేసుకోవాలి.** అరవై సంవత్సరములు నిండిన తర్వాత అరవై ఒకటో సంవత్సరం నుండి శేషజీవితం అంతా సుఖమయంగా నడవడం కోసం నవగ్రహశాంతి,నక్షత్రశాంతి,ఆయుష్యహోమం వంటివి చేసి,శరీర ఆరోగ్యస్థితికి సూర్యనమస్కారములు,అపమృత్యుంజయహోమం వంటివి చేయుట మరియూ షష్ఠిపూర్తికల్పంలో చెప్పిన రీతిలో దాన కార్యక్రమములు మరియు మంటపారాధనలు చేయడం ద్వారా, జరిగిన అరవై సంవత్సరములూ,చక్కగా జరిగినందుకు కృతజ్ఞతా పూర్వకంగానూ, రాబోవు కాలం అంతా సుఖ మయంగా ఉండేందుకు ప్రార్థనాపూర్వకంగా ఈ షష్ఠిపూర్తి కార్యక్రమం చేసుకోవాలని పెద్దలు చెబుతారు. ఈ షష్ఠిపూర్తికి అనుగుణంగానే మృత్తికా స్నానములు,పంచగవ్యప్రాసన, వేద పారాయణం వంటివి కల్పంలో చెప్పబడినవి. యిదే రీతిగా **డెబ్బై ఒకటవ సంవత్సరంలోనూ, ఎనభై ఒకట సంవత్సరలోనూ చేయవలసిన కల్పములు కూడా కలవు. వీటికి ఉగ్రరథశాంతి భీమరథశాంతి, సహస్ర చంద్రదర్శనం అని పేరు.**

**ప్రశ్న: వృత్తి ధర్మం సక్రమంగా ఆచరించకుండా అనుష్ఠానం అవుతుందా?**

**జవాబు:** ఒకే విషయాన్ని పదే పదే చింతన చేయడాన్ని అనుష్ఠానం అంటారు. ఇది మంచి విషయం అయినా అవ్వవచ్చు. లేదా చెడు విషయం అయినా అవ్వవచ్చు. అనుష్ఠానం ఎప్పుడు ఫలిస్తుంది అంటే మన దృష్టిలో మార్పు లేకుండా మనం ఏదేని అనుష్ఠానం చేయడం వలన అనుష్ఠానం సిద్ధిస్తుంది. అలాగే వృత్తి విషయాలలో దృష్టి మార్పు లేకుండా వుండి వృత్తి ధర్మాన్ని పాటిస్తే అదే అనుష్ఠానం అవుతుంది. అది సత్ఫలితాలను ఇస్తుంది. క్రమశిక్షణ,న్యాయమార్గంతో జీవనం,దుష్ట స్వభావం లేకుండా వుండి చేయు ప్రతి నిత్య కృత్యం అనుష్ఠానమే అవుతుంది.

**ప్రశ్న:అంచులేని చీరలు "గిఫ్ట్"గా ఇవ్వవచ్చునా,ఇవ్వకూడదా? తెలుసుకోవలసిన నియమాలు ఏమిటి?**

**జవాబు:** భర్త వున్న స్త్రీలకు అంచులేని చీరెలు ఇవ్వరాదు. అలాగే భర్తవున్న స్త్రీలకు నల్లని చీరలు కూడా ఇవ్వరాదు. నల్లని చీర అంచులేని చీర కట్టుకున్న ఆడవారిని పూజలు ,వ్రతాల విషయంగానే గాక సాధారణ ఫంక్షన్‌లో కూడా ముత్తైదువుకు చేయు సపర్యలు చేయరాదని పెద్దల వాదన. అలాగే ముఖమున కుంకుమ లేని స్త్రీలకు (భర్త ఉన్న స్త్రీలకు) కూడా అలా సపర్యలు చేయరాదు. అనగా ఏ స్త్రీ అయినా ముఖమున కుంకుమ వున్నప్పుడే యితర స్త్రీలు వారిని కుంకుమ బొట్టు పెట్టుటకు అవకాశం వున్నది. అనగా భర్త వున్న స్త్రీ ఎల్లప్పుడూ ముఖమున కుంకుమ ధరించవలసినదే. పెద్దలు ఏర్పాటు చేసిన కట్టుబాట్లు ఆచరించుట శ్రేయోదాయకం. పూజా విధానములలో అంచులేని చీర కట్టుకొనుట దోషముగా చెప్పబడింది.

**యజ్ఞోపవీతం పత్రిక**
**ప్రతి బ్రాహ్మణుని హృదయ స్పందన!**
**ప్రతి బ్రాహ్మణుడు ఈ పత్రిక ద్వారా లబ్ది పొందాలి!!**

## మీ కోసం

# లక్ష్మీకటాక్షం కోసం మీజన్మరాశిని బట్టి చేయవలసిన మంత్ర జపం ఏమిటి?

లక్ష్మీఉపాసన అనే గ్రంథంలో ఏయే రాశులలలో పుట్టిన జాతకులు లక్ష్మీ కటాక్షం కోసం ఏ మంత్రజపం చేయాలన్న విషయం వివరింపబడింది.శ్రీమహాలక్ష్మి దేవి అనుగ్రహ సిద్ధికోసం ఆయా రాశులలో పుట్టినవారు చేయాల్సిన మంత్రజపం నిర్దేశింపబడింది. కొందరికి తమ జన్మరాశి తెలియకపోవచ్చు. వారి సౌకర్యార్థం వారి పేరులోని మొదటి అక్షరాన్ని బట్టి కూడా ఏ విధమైన మంత్ర జపం చేసుకోవచ్చునన్న విషయం సూచించబడింది-

**1.మేషరాశి:** ఈ రాశిలో జన్మించి,మీ పేరులో మొదటి అక్షరం చూ,చే,చో,లా,లీ,లూ,లె లో,ఆ-అనే అక్షరాలు వున్న వారు "ఓం ఏం క్లీంసో:"అను మంత్రాన్ని పఠించాలి.

**2.వృషభరాశి:** ఈ రాశిలో జన్మించి,మీ పేరులో మొదటి అక్షరం ఇ,ఉ,ఎ,ఓ,వా,వి,వూ,వె,వో అనే అక్షరాలు ఉన్నవారు "ఓం ఏం క్లీం శ్రీ"అను మంత్రాన్ని పఠించాలి.

**3.మిధున రాశి:** ఈ రాశిలో జన్మించిన వారు,మీ పేరులో మొదటి అక్షరం కా,కీ,కూ,మ,చ,కె,కో,హా అనే అక్షరాలు ఉన్నవారు "ఓం ఏం క్లీం సో" అను మంత్రాన్ని పఠించాలి.

**4.కర్కాటక రాశి:** ఈ రాశిలో జన్మించి,మీ పేరులో మొదటి అక్షరం హీ,హూ,హె,డా,డీ,డూ,డె,డో అనే అక్షరాలు ఉన్నవారు "ఓం ఏం క్లీం " అను మంత్రాన్ని పఠించాలి.

**5.సింహరాశి:** ఈ రాశిలో జన్మించిన,మీ పేరులో మొదటి అక్షరం మా,మీ,మూ,మె,మో,టా,టి,టూ,టె అనే అక్షరాలు ఉన్నవారు "ఓం హ్రీఏంసో:" అని మంత్రాన్ని జపించాలి.

**6.కన్యారాశి:** ఈ రాశిలో జన్మించిన,మీ పేరులో మొదటి అక్షరం టో,పా,పీ,పూ,ప,ణ,ఠ,పె,పో అనే అక్షరాలు ఉన్నవారు "ఓం శ్రీం ఏం సో:"మంత్రాన్ని పఠించాలి.

**7.తులారాశి:** ఈ రాశిలో జన్మించిన,మొదటి అక్షరం రా,రీ,రూ,రె,రో,తా,తీ,తూ,తె-అనే అక్షరాలు వున్న వారు "ఓం హ్రీం క్లీం శ్రీం" అన్న మంత్రాన్ని జపించాలి.

**8.వృశ్చిక రాశి:** ఈ రాశిలో జన్మించి,మొదటి అక్షరం నా,నీ,నూ,నె,నో,యా,యి,యూ అనే అక్షరాలు ఉన్నవారు"ఓం ఏ క్లీం సో:"అనే మంత్రాన్ని జపించాలి.

**9.ధనూరాశి:** ఈ రాశిలో జన్మించిన,పేరులో మొదటి అక్షరం యె,యో,బా,బీ,భూ,దా,పా,డా,బె-అను అక్షరాలు ఉన్నవారు "ఓం హ్రీం క్లీంసో:" మంత్రాన్ని జపించాలి.

**10.మకర రాశి:** ఈ రాశిలో జన్మించిన,మొదటి అక్షరం బో,జా,జీ,ఖీ,ఖూ,ఖె,ఖో,గా,గీ - అను అక్షరాలు వున్న వారు "ఓం ఏం క్లీం హ్రీంశ్రీం సో:" మంత్రాన్ని జపాన్ని పఠించాలి.

మిగతా వచ్చే మాసంలో . . .

## జంధ్యం వేసుకోవడం వెనుక దాగి వున్న అసలు పరమార్థం ఏమిటో తెలుసుకుందామా. . .

హిందూ సాంప్రదాయం ప్రకారం బ్రాహ్మణులు జంధ్యం ధరిస్తారనే విషయం అందరికీ తెలిసిందే. బ్రాహ్మణులతోపాటు వైశ్యులు,క్షత్రియులు కూడా జంధ్యం ధరిస్తారు. బ్రాహ్మణులైతే 8వ ఏట,క్షత్రియులైతే 11వ ఏట, వైశ్యులైతే 12వ ఏట జంధ్యం ధరిస్తారు. సాధారణంగా ఈ కార్యక్రమం ఏడాదికి ఒకసారి శ్రావణ పూర్ణిమనాడు నిర్వహిస్తారు. దీన్ని "యజ్ఞోపవీతం" అని కూడా అంటారు. అయితే జంధ్యం ధరింపజేయడం వెనుక మనకు తెలియని ఎన్నో ఉపయోగకర ప్రయోజనాలు కూడా ఉన్నాయి. వాటి గురించి మనం తెలుసుకుందాం-

హిందువులు పాటించాల్సిన 16సంస్కారాల్లో జంధ్యం ధరించడాన్ని కూడా చెబుతారు. జంధ్యం ధరించిన వారిలో జ్ఞాపకశక్తి పెరుగు తుందట.వారు అమితమైన తెలివితేటలను ప్రదర్శిస్తారట. మల బద్ధకం,అజీర్ణం వంటి జీర్ణాశయ సంబంధ సమస్యలు దరి చేరవట.

జంధ్యం ధరింపజేసే సమయంలో నేలపై కాళ్లను మడతపెట్టి కూర్చుంటారు. ఇలా కూర్చోవడం వల్ల మనకు ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగు తాయట.జంధ్యంలో ఉండే మూడు దారాలు ముగ్గురు దేవతల స్వరూపాలని భావిస్తారు.**ఒకరు శక్తినిచ్చే పార్వతి,మరొకరు ధనాన్ని ఇచ్చే లక్ష్మీదేవి,ఇంకొకరు చదువులనిచ్చే సరస్వతి.ఈ క్రమంలో జంధ్యం ధరించడం వల్ల ఆ ముగ్గురు దేవతల అనుగ్రహం పొందవచ్చట. దీంతో జీవితం ఎంతో సుఖమయంగా ఉంటుంది.**

జంధ్యం ధరించిన వారికి నెగెటివ్ ఆలోచనలు రావట. వారు ఎల్లప్పుడూ పాజిటివ్ దృక్పథాన్ని కలిగి ఉంటారట.దీనికితోడు వారికి పాజిటివ్ శక్తి కూడా అందుతుందట.

జంధ్యం ధరించిన వారికి బీపి వంటి సమస్యలు రావట. అన్ని కార్యక్రమాల్లోనూ వారు ముందుంటుందట.ఎల్లప్పుడూ విజయాన్ని సాధిస్తారట.శుభకార్యాలలో,మామూలు సమయాల్లో జంధ్యాన్ని ఎడమ భుజం మీద నుండి వ్రేలాడుతూ కుడి వైపు నడుము చేరేట్టు వేసుకుంటారు. ఈశుభ కర్మలప్పుడు కుడి భుజం మీదుగా ఎడమవైపు నడుమును తగిలేటట్టు వేసుకుంటారు. మల మూత్రం చేసేటప్పుడు మెడలో దండ లాగా ఉండే వితథంగా వేసుకుంటారు.అలా జంధ్యం వేసుకుంటే వారికి అరిష్టం కలుగదని చెబుతారు.

**ఐశ్వర్యంలో తులతూగే మిత్రుని వద్దకు అందరూ వెళ్తారు.ఆపదల్లో ఉన్న స్నేహితున్ని సమీపించడమే గొప్ప.-చిలీ**

## వికలాంగురాలి కి మూడుచక్రాల సైకిల్ అందజేత



ఇరగవరం మండలం రేలంగి గ్రామానికి చెందిన చేబ్రోలు భవానీ కుమార్ అనే బాలుడు 10సంవత్సరాల వయసు వరకు చురుగ్గా వుండి,హఠాత్తుగా అంగవైకల్యం కలిగింది. కాళ్ళు వంకర్లు పోయి వికలాంగుడిగా మారాడు. మూడు చక్రాల సైకిల్‌కోసం ఎన్ని అర్జీలు పెట్టుకున్నా ఫలితం లేకపోయింది. ఈ విషయం స్ధానిక నాయకులు జడ్.పి.ఓ.పి.చుక్కా సాయిబాబు గ్రామ ప్రెసిడెంటు మైనంపాము ద్వారా తెలుసుకొని వెంటనే **న్యాయవాది రాష్ట్ర బ్రాహ్మణ యూత్ ప్రెసిడెంటు సూరంపూడి కామేష్ వెంటనే స్పంధించి, ఆ అబ్బాయికి మూడు చక్రాల సైకిల్‌ను ఆగష్టు 14వ తేదీన అందజేశారు.** ఆపదలో వున్న వారికి తన వంతు సాయం చేస్తానని ప్రకటించారు. **ఈ కార్యక్రమములో కామేష్ సతీమణి న్యాయవాది సూరంపూడి స్వాతి ఆ విద్యార్ధికి కావలసిన చదువు కొరకు పుస్తకాలు, ఇతర సామాగ్రిన అందజేస్తామని తెలియజేశారు.** ఈ కార్యక్రమంలో వడ్డె మార్కొండేయులు( వైస్.ప్రెసిడెంట్),మాజీ ప్రెసిడెంట్ చేబ్రోలు ఆంజనేయులు,జడ్.పి.ఓ.పి.చుక్కా సాయిబాబు గ్రామ ప్రెసిడెంటు మైనంపాము తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో జరిగిన 13జిల్లాల కో ఆర్డినేటర్ల సమావేశం



బ్రాహ్మణ కార్పోరేషన్ ఆగష్టు 31వతేదీన హైదరాబాద్‌లోని బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ రాష్ట్రంలోని 13మంది కోఆర్డినేటర్ల సమావేశం జరిగింది. ఐ.వై.ఆర్. కృష్ణారావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ప్రతి జిల్లా కోఆర్డినేటరు వారి జిల్లాలకు సంబంధించిన నివేదికను అందజేశారు.**కశ్యప పధకం కొనసాగించాలని పశ్చిమ గోదావరిజిల్లా కోఆర్డినేటర్ మరియు రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య యువజన విభాగ అధ్యక్షులు సూరంపూడి కామేష్ కోరారు.** దీనిపై ఐ.వై.ఆర్.సూచన ప్రాయంగా అంగీకారం తెలిపారని కామేష్ తెలిపారు.భారతీపధకం క్రింద స్కాలర్‌షిప్ అందుకున్నవారు తిరిగి ఈ ఏడాది కూడా లబ్ది పొందేందుకుమ విద్యార్ధులు గతం ఉత్తీర్ణత పొందినట్లు కార్పొరేషన్‌కు తెలిపితేనే ఈ ఏడాదికూడా స్కాలర్‌షిప్ అందుతుందని ఫెయిల్ అయిన వారికి స్కాలర్‌షిప్ అందదని ఐ.వై.ఆర్.వివరించారు. **గరుడ పధకం కూడా కొసాగించాలని సభ్యులు కోరారు.** గరుడ పధకంలో చనిపోయిన వ్యక్తి తాలూకు వారసులు నెలలోపల వారు దరకాస్తుకోవాలని,లేకపోతే ఈపధకం వినియోగపడదని వారు తెలిపారు. కార్పోరేషన్‌కు సంబంధించిన ఏపధకమైనా లబ్ది పొందాలంటే ఏ రకమైన డబ్బు చెల్లించాల్సిన పనిలేదని, ఎవరైనా అలా వసూలు చేస్తుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఐ.వైఆర్. హెచ్చరించారు.

## కోర్కెల సాధనకు భక్తితో కూడిన చిట్కాలు!!

సాధారణంగా రోజూచేసే పూజాదికాలతోపాటు గ్రహస్ధితి బాగా లేదని తెలిసినపుడు ఆయా గ్రహాలకు జపాలు,శాంతులు చేయించాలని చెబుతారు. దానివలన ఆ గ్రహ ప్రభావం తగ్గుతుందని కూడా అంటారు అలాగే మనం ఏదైనా ఓపని జరగాలని కోరుకున్నప్పుడు ఆ పని సవ్యంగా ఎలాంటి ఆటంకాలు లేకుండా జరగాలంటే వివిధ దేవతా స్తోత్రాలు పఠించాలి.

**ఉద్యోగ ప్రయత్నం:** ఈ ఉద్యోగ ప్రయత్నం చేస్తున్నప్పుడు మంచి అవకాశాలు రావాలన్నా,చేసే ప్రయత్నాలు ఫలించాలన్నా రోజూ **సూర్యాష్టకం,ఆదిత్యహృదయం చదవాలి. సూర్యధ్యానం చేయాలి.**

**వ్యాపార ప్రయత్నం:** వ్యాపార ప్రయత్నం చేస్తున్నప్పుడు **"కనకధారాసోత్రం"** రోజూ చదివితే ఆ వ్యాపారం అభివృద్ధి చెందుతుంది.

**ఉన్నత విద్య కోసం:** ఉన్నత విద్య కోసం చదువులో ఏకాగ్రత కోసం రోజూ **"హయగ్రీవ స్తోత్రం"** పిల్లలతో చదివించాలి. అలాగే సరస్వతీ ద్వాదశ నామాలు చదువుకోవాలి.

**కుటుంబ శాంతి కోసం:** కుటుంబంలోని అందరి వ్యక్తులతో సత్ సంబంధాలు కలుగడానికి **"విష్ణు సహస్రనామం"**పారాయణం చేయాలి.

**సంతానం కోసం:** సత్‌సంతానం కోసం **"గోపాలస్తోత్రం"** చెయ్యాలి. అలాగే గర్భవతిగా ఉన్నపుడు స్త్రీ రోజూ పఠిస్తే సుఖప్రసవం అవుతుంది.

**వివాహానికి:** వివాహానికి **"లక్ష్మీ అష్టోత్తర పారాయణ"** చెయ్యాలి. మంచి సంబంధందొరకడం జరుగుతుంది. కుటుంబంలోని వివిధ సమస్యల పరిష్కారం విష్ణుసహస్రనామమే.

**ఋణబాధలు తొలగుటకు:** ఋణబాధలతో ఇబ్బంది పడేవారు ప్రతిరోజూ **"నవగ్రహ స్తోత్రం"** చదువుకోవాలి.

**మనుషులన్నాక ఏవో కొన్ని బలహీనతలుండడం సహజం.ఎలాంటి బలహీనతలు,లోపాలు లేని స్నేహితుని కోసం అన్వేషించడం వ్యర్థం.-సైరస్**

వ్యక్తిత్వ వికాసం

# నిన్ను నీవు తెలుసుకో !

**ని**న్ను నీవు ప్రశ్నించే తత్వం ప్రతి మనిషికీ అవసరమే. తనను తాను ప్రశ్నించుకోవడం మరింత అత్యవసరం. ఎవరైనా సర్వసాధారణంగా **“ఎవరు నీవని”** ఎదుటి వ్యక్తిని ప్రశ్నిస్తారే తప్ప,నేను ఎవర్ని అని తనకు తానే ప్రశ్నవేసుకోవడం చాలా అరుదు. అరుదైన ఆప్రశ్నే మానవుడు జ్ఞాన శిఖరం పైకి చేరేందుకు తొలిమెట్టుగా మారుతుంది. ఆ సోపానం పైకి చేరుకుంటే చాలు,ఆ తర్వాత చివరి మెట్టు వరకు అతడి జీవన యాత్ర సునాయాసంగా సాగిపోతుంది.

జనానికి తాను ఎవరో ఎక్కడ నుంచి వచ్చాడో మనిషికి తెలియదు. మరణం అనంతరం తాను ఏమౌతాడో, ఎక్కడికి వెళతాడో అంతకన్నా తెలియదు. తనకంటే ముందు సంచరించే అనేక ప్రాణుల జనన మరణాల గురించే విషయం అతడికి వుండదు. జీవితంలో ఎప్పుడైనా,ఎక్కడైనా ఆ ఆలోచన మొదలైతే జీవిత పరమార్ధం గురించిన విజ్ఞత అతడిలో మొగ్గతొడిగినట్లే. అది కాలక్రమములో విస్తరించడం వల్ల అదడి అంతరంగంలో జ్ఞాన పుష్పం వికసిస్తుంది. ప్రశ్నించే,ప్రశ్నించుకునే ఆ స్వభావమే, ఆ ఆత్మ వికాసానికి మూలమై నిలుస్తుంది.

లోకంలోని అనేక మానవేతర ప్రాణులకు సైతం జనన మరణాల వైనం తెలియదు. ఆ యా ప్రాణుల్లో సహజసిద్ధమైన ప్రకృతికి అనుగుణంగా మార్పులూ,చేర్పులూ వస్తాయే తప్ప,వాటి మూలాన్ని గ్రహించే పరిస్థితి వుండదు. అడవిలో జంతువు, ఆకాశంలో పక్షి, నీటిలో చేప విటన్నింటికీ మించిన విజ్ఞాన వికాసాలు కేవలం మానవునికే స్వంతం. అతడిలో వుండే ఆలోచనలు,అనుభూతులు అన్నీ ఇన్నీ కావు. చావు పుట్టుకల రహస్యం తెలుసుకొనేంత విజ్ఞత ఆ అవకాశం అతడికే వుంటాయి. కామ,క్రోధ,లోభ,మోహ, మద,మాత్సల్యాలు ఎలాంటి పరిణామాలకి దారి తీస్తాయో గ్రహించేంత తెలివి ఆ యా పరిస్థితుల నుంచి బయటపడే యుక్తి మనిషికి ఉన్నంతగా సృష్ఠిలోని మరియే ఇతర ప్రాణికి వుండవు.

వ్యక్తి తన స్వభావాన్ని ,సంతోషాన్ని, స్వేశ్చను అవసరాలకు అనువుగా మార్చుకోగలడు.కాలమాన పరిస్థితులు అనుసరించి ప్రశ్నించడం, ప్రశ్నించుకోవడం అతడికి మాత్రమే సాధ్యపడే విషయాలు. ఆ తత్వ చింతనే అతడి అస్థిత్వానికి మూల కేంద్రమవుతుంది. దాని ఫలితమే సమాజంలోనూ కనిపిస్తుంది. అది అభిలషణీయమైతే సమాజం గుర్తించి,గౌరవించి భావితరాలకు చక్కటి జ్ఞాపకంగా అందజేస్తుంది. లేదంటే నిరసిస్తుంది,విస్మరిస్తుంది.

జనన మరణాల మధ్య జీవితకాలమే మనిషి స్ధాయిని నిర్ణయిస్తుంది. ఆగని ఆ కాల ప్రవాహంలో అతడు కొట్టుక పోగూడదు.తాను ఎవరో,ఏమిటో తెలుసుకోవాలి. ప్రశ్నించే స్వభావం ద్వారా అజ్ఞానం నుంచి బయట పడాలి. ప్రశ్న వల్ల అతడి మనసు శక్తి సంపన్నమవుతుంది. అంతరంగ సాగరంలో అగాధాలు బయటపడతాయి. కెరటాల శక్తి పూర్తిగా అర్ధమవుతుంది. అపుడు మానవుని జీవితం కొత్త కాంతి సంతరించుకుంటుంది. సొగసుగా మారి నిత్యనూతనత్వం కలిగిస్తుంది. అడ్డదారుల్లో ప్రయాణించేవాడు ఏదీ సాధించలేడు. మనోనేత్రం తెరచి తనలోకి తాను చూచుకుంటే ఆ ప్రయాణం ఎటువైపు సాగుతుందో అతనికే తెలిసొస్తుంది. మౌనంగా వుంటూనే అంతరాత్మ అంతా గమనిస్తుంటుంది.

తనలో వున్న శక్తి సామర్ధ్యాల్ని వాటివల్ల తాను ఎంత దూరం ప్రయాణించగలనన్న అంచనాల్ని మనిషి వేసుకోగలడు. అది అతడికి వున్న రాగద్వేషాల స్ధాయిపై ఆధారపడి వుంటుంది. సంకల్పం ఒక్కటే చాలదు. దానిని మించిన కార్యాచరణ కావాలి. తనమీద తనకు నమ్మకం బలపడినపుడు మనిషికి విజయం సులభ సాధ్యమే.

పుష్పానికి సువాసన,కిరణానికి ప్రకాశం సహజ లక్షణాలు. సృజన,విశ్లేషణ హేతుబద్దత గల ఆలోచనలే వ్యక్తికి సహజ అలంకారాలు.

**నిన్ను నీవు తెలుసుకో! అలా నిన్ను నీవు తెలుసుకోమని ఎందరో భారతీయ విజ్ఞానులు ప్రవచించారు. అంతకు ముందుగానే తమను తాము తెలుసుకోగల జ్ఞాన సంపన్నులు వారు. అందుకే వారందరూ జాతికి ఆరాధ్యులయ్యారు.**

**బహుమతులతో స్నేహితులను కొనే పిచ్చి పనిచేయవద్దు. మీరు బహుమతులు ఇవ్వడం మానేయగానే ఆ స్నేహమూ ఆగిపోతుంది.-థామస్ ఫుల్లర్**

## కేంద్రప్రభుత్వ నోటిఫికేషన్లు

## విద్యా,ఉద్యోగ సమాచారం

19వేల 243 క్లర్కుపోస్టులకు ఐ.బి.పియస్ నోటిఫికేషన్ విడుదల చేసింది.
సెప్టెంబరు 28నుండి అక్టోబరు 12వతేదీ లోగా ఆన్‌లైన్ దరకాస్తు చేసుకోవాలి.
పరీక్ష ఫీజు రూ.100/-
ఇతర వివరాలకు: ఎంప్లామెంటు న్యూస్,ఉద్యోగ సోపానం లేదా విజేత కాంపిటీషన్లు చూడండి.

### ఆంధ్రప్రదేశ్‌లో...

ఏ.పి.పి.పి.యస్.సి ద్వారా 748 ఏ.ఇ.ఇ.పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది.
సెప్టెంబరు 21వ తేదీన ఆన్‌లైన్‌కు తుది గడువు.
అర్హత: సివిల్/మెకానికల్ ఇంజనీరింగ్ డిగ్రి
పరీక్ష తేది: నవబంబరు 3,5వ తేదీలు.
గ్రూప్-2,గ్రూప్-3 పోస్టులకు ఈ నెలాఖరులోగా నోటిఫికేషన్
వయోపరిమితి: 40సం॥.ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు
గ్రూప్-2,గ్రూప్-3పోస్టులు సుమారు 4009కి నోటిఫికేషన్ రాగలదని అంచన.
త్వరలో 750 యస్.ఐ పోస్టులకు అక్టోబరులో నోటిఫికేషన్ వెలువడే అవకాశం వుంది.
కమ్యునికేషన్ కానిస్టేబుల్ నోటిఫికేషన్ విడుదల అయ్యింది. చివరి తేది: సెప్టెంబరు 25వ తేది.

### తెలంగాణాలో...

251 వెటర్నటీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల.
వెటర్నిటి సైన్స్ అండ్ యానిమల్ హజ్బెండరిలో డిగ్రి లేదా తత్సమాన కోర్సువారు ఈ పరీక్షకు అర్హులు.
వయసు:18-40సం॥
ఫీజు: రూ.200/-ఆన్‌లైన్‌లో దరకాస్తు చేయాలి,యివరి తేది:సెప్టెంబరు 7వతేది.
నీటినారుదల శాఖలో 150 ఏ.ఇ.ఇ.పోస్టులకు త్వరలో నోటిఫికేషన్
అటవీశాఖలో 2వేల 232 పోస్టులకు త్వరలో నోటిఫికేషన్
తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమీషన్ ద్వారానే నోటొఫికేషన్ జరుగగలదు.
డీపీఎఫ్-8,రేంజి ఆఫీసర్లు-200,సెక్షన్ ఆఫీసర్లు-616,బీట్ ఆఫీసర్లు-1196,అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు-212
తెలంగాణలో గ్రూప్-2,3 నోటిఫికేషన్లు సెప్టెంబరు నెలాఖరు లోగా నోటిఫికేషన్లు
వయోపరిమితి: 40సం॥,మొత్త 4009పోస్టులకు నోటిఫికేషన్ రాగలదు.

**విచక్షణ జ్ఞానం లేని మిత్రుడికంటే వివేచన గల శత్రువే మేలు.-ఫాంంటెయిన్**

# ఆది శంకరాచార్యులు విశ్వబ్రాహ్మణుడుకాదు,బ్రాహ్మణుడే!!



## విశ్వబ్రాహ్మణుల మాసపత్రిక "స్వర్ణమంజరి" అనే మాసపత్రికలోని వ్యాసం ఆధార రహితమైనది.

**వి**శ్వబ్రాహ్మణ సమాజ సేవకులు శ్రీనేరెళ్ళ గురుచరణమువారి శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆదిశంకరాచార్యులు విశ్వబ్రాహ్మణుడే అనే శీర్షిక క్రింద స్వర్ణమంజరి పత్రికలో భగవత్పాదులవారి వంశము గురించి వ్రాసిన సంచలన వ్యాసం ఏమాత్రం ఆమోద యోగ్యం కాదు.మొట్టమొదటగా భగవత్పాదులవారి జననం అనేక పరిశోధనల ద్వారా ఈ క్రింది విధంగా తెలుపబడ్డది. భగవత్పాదులు క్రీస్తుకు పూర్వం అనగా 509 అనగా నందననామ సంవత్సరం వైశాఖ శుద్ధ పంచమి భానువాసరం,పునర్వసు నక్షత్ర కర్కాటక లఘ్నమున ఐదు గ్రహములు ఉచ్చస్థానములో వుండ,తల్లితండ్రులు శివగురు దీక్షితులు,ఆర్యాంబ తప: ఫలంగా బ్రాహ్మణ వంశములో జన్మించారు. ఇచ్చటనే వ్యాసకర్త శంకరులు జన్మ కాలము సరిగా ఉచ్చరించలేదు. క్రీస్తుశకం 788 వారి జన్మ సంవత్సరంగా వ్యాసములో పేర్కొని వుండుట సమ్మతముగా లేదు. అసలు విషయానికి వచ్చిన- భగవత్పాదులు విశ్వబ్రాహ్మణ వంశమువారే అని,వైదీక బ్రాహ్మణులు కారని వ్యాసకర్త అభిప్రాయం. దీనిని సమర్ధిస్తూ భగవత్పాదులు మచిలీపట్నంలో బస చేసినట్లు అచట స్వీయ శ్లోకము ద్వారా తాను విశ్వబ్రాహ్మణ సంతతి అని తెలిపినట్లు వ్యాసకర్త వ్రాసియున్నారు. ఇది ఆధార రహితము. ఇది భగవద్పాదుల జన్మకాలమునకు విరుద్ధంగా వున్నది. ఎక్కడ క్రీస్తుపూర్వం 509, మరి ఎక్కడ క్రీస్తు శకం 788? పరస్పర విరుద్ధం కదా!

ఆది శంకరులు బ్రాహ్మణ సంతతివారని దీనికి ఆధారంగా శ్రీఅనుభవానంద స్వామి వారి (బాపట్ల),**"సర్వసిద్ధాంత సౌరభం"** గ్రంథంలోని శ్రీశంకరభగవద్పాదుల జీవిత చరిత్రను పరికించినచో వ్యాసకర్త అభిప్రాయమును నిశ్శందేహముగా త్రోసిపుచ్చుడమైనది. భగవద్పాదులు పంచవృత్తుల వారైన విశ్వబ్రాహ్మణుల సంతతివారు ఏమాత్రం కాదు. త్వష్ట ప్రజాపతి విప్రులకు తాను గురువునని వారికి ఉపదేశకర్తనని ఏ పురాణేతిహాసములలో చెప్పి వున్నట్లు లేదు.

అనుభవానంద స్వామి వారి ప్రౌఢభాషను లిఖించుట కష్టముగా తోచినందున భగవద్పాదులవారి జన్మభూమి వంఖము,జననము మొదలైన విషయములతో కూడిన **"సూరభం"**లోని ముఖ్య విభాగములను ఐదు పత్రములు 70నుంచి 79 (9పేజీల వరకు) వున్నది. ఇది చదివిన ఆ వ్యాసకర్త అభిప్రాయం సత్యదూరమని అతను వసించిన వంశక్రమమును త్రోసిపుచ్చ తగినదిని చెప్పవచ్చును. **సౌరభగ్రంథం నుంచి క్లుప్తంగా 1.భగవద్పాదుల జన్మభూమి- కేరళీయ కాలతి- బ్రాహ్మణ అగ్రహారము,2.వంశము: నంబూదరి బ్రాహ్మణ వంశము.3.జనము: క్రీస్తుపూర్వం 509,నందన సంవత్సరం,వైశాఖ శుద్ధ పంచమి,బానువాసర కర్కాటక లఘ్నం.- శ్రీకంఠంరాజు వెంకటేశ్వర్లు,రిటైర్డ్ ఇన్‌కంటాక్సు ఆఫీసర్,నెల్లూరు.**

---

## తిరుపతిలో గాడిచెర్ల హరిసర్వోత్తమరావు 133వ జయంతి

శ్రీవెంకటేశ్వరయూనివర్శిటి,గాడిచెర్ల పౌండేషన్ ఏ.పి.లైబ్రరరీ అసోసియేషన్,కర్నూలు ఎగ్జిబిషన్ సొసైటీవారు సంయుక్తంగా ప్రతిష్టా కరంగా సెప్టెంబరు 14వతేదీన గాడిచర్లహరిసర్వోత్తమరావు 133వ జయంతి ఉత్సవాలు తిరుపతిలోని శ్రీవెంకటేశ్వర యూనివర్శిటి సెనెట్‌హాలులో జరుపుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేష్,వైస్‌ప్రెసిడెంట్ యస్వీ యూనివర్శిటి ప్రొఫెసర్ ఆవుల దామోదరం,గాడిచర్లపౌండేషన్ చైర్మన్ కె.సి.కల్కూరా,ఏ.పి.మాజీ స్పీకర్ డా॥అగర్ల ఈశ్వరరెడ్డి, అవధాన సాంమ్రాట్ డా॥మేడసాని మోహన్,విశ్రాంత కార్యదర్శి విషణ్మగం,ఏ.పి.ల్యాండు ఎక్విటేషన్ జనరల్ సెక్రటరి డా॥రవిశర్మ,యస్వీ యూనివర్శిటి లైబ్రరియన్ డా॥కె.సురేంద్రబాబు,మాజీ హెడ్ యస్వీయూనివర్శిటి ప్రొఫెసర్ పుల్లారెడ్డి తదితరులు హాజరుకానున్నారు.

**నిజమైన స్నేహం అన్నది చీకట్లో వెలిగే దీపం లాంటిది.-క్రొవెల్**

మహిళా పేజి



# ఉప్పును ఇలా కూడా వినియోగించుకోవచ్చు!

**1.** కొద్దిగా ఉప్పును మీ ఇంట్లోని తలుపులు,కిటికీలు,షెల్ఫ్‌ల వంటి ప్రదేశాల్లో చల్లండి. దీంతో చీమలు రావు. ఇలా చేయడం వలన ఇంట్లో ఉండే తేమ వాతావరణం కూడా పొడిగా అవుతుంది.

**2.** కొద్దిగా ఉప్పు కొంత యాపిల్ సైడర్ వెనిగర్‌ను తీసుకుని మిశ్రమంగా చేయాలి. దీంతో రాగొ,ఇత్తడి పాత్ర లను తోమితే అవి తళ తళగా మెరుస్తాయి.

**3.** రెండు,మూడు టేబుల్ స్పూన్ ఉప్పును 3.5లీటర్ల గోరు వెచ్చని నీటిలో కలపాలి.దీన్ని ఉపయోగించి కిటికాతలుపులు, గ్లాస్ విండోస్‌చకార్ విండ్‌షీల్డ్‌లను క్లీన్ చేసి శుభ్రంగా మెరుస్తాయి.

**4.** పైన పేర్కొన్న విధమైన ఉప్పు,గోరు వెచ్చని నీరు మిశ్రమాన్ని ఉపయోగించి,కిచెన్ సింక్‌ను క్లీన్ చేస్తే అందు లో జామ్ అయిన పదార్థాలన్నీ పోతాయి.

**5.** కొద్దిగా ఉప్పు,అవంగ నూనె లేదా ఆలివ్ ఆయిల్‌ను తీసుకుని బాగా కలిపి శరీరానికి రాయాలి. అనంతరం కొంచెం సేపు ఆగాక స్నానం చేయాలి. దీంతో చర్మంపై ఉండే మురికి మొత్తం పోయి శరీరం కాంతివంతంగా మారుతుంది.

**6.** కొంత నీటిలో ఉప్పును వేసి బాగా కలిపి ఆ నీటిలో ఒక గుడ్డ ముక్కను ముంచి దాంతో కార్పెట్లు,దుప్పట్లు,,దుస్తులపై పడ్డ మరకలను తుడవాలి. దీంతో ఆ మరకలను తుడవాలి.దీంతో ఆ మరకలు ఇట్టే తొలగిపోతాయి.

**7.** ఒక గ్లాసు గోరు వెచ్చని నీటిలో కొంత ఉప్పు వేసి బాగా కలిపి,ఆ మిశ్రమాన్ని ఒక నిముషం పాటు నోటిలో వేసుకొని పుక్కిలించాలి.దీంతో దంతాల నెప్పి,నోటి పూత వంటివి పోతాయి.

**8.** బేకింగ్ షోడా ఉప్పును సమాన భాగాల్లో తీసుకుని మిశ్రమంగా చేయాలి.దీన్ని కొంత నీటిలని కలిపి పేస్ట్‌లా చేసి,దాంతో పళ్లు తోముకుంటే పళ్లు మిలమిలా మెరుస్తాయి.

**9.** దుస్తులను డిటర్జెంట్ లేదా సబ్బుతో ఉతికిన తరువాత నీటిలో కొద్దిగా ఉప్పును వేసి,ఆ నీటిలో దుస్తులను ముంచి తీయాలి.దీంతో దుస్తుల షిరిక్ అవవు.దీనికితోడు బట్టలుశుభ్రంగా,మృదువుగా వుంటాయి.

తర్కం

# చెట్టుముందా? విత్తుముందా?

**పురాణాల ప్రకారం:–**

క్షీరసాగర మథనంలో ముందుగా ఉద్భవించింది చెట్టే విత్తనం కాదు. దాని పేరు కల్పవృక్షం.రాక్షసులు,దేవతలు వాసుకీని తాడుగా చేసి,మందగిరిని కవ్వంగా మార్చి సాగరాన్ని చిలికితే అందులోంచి వరుసగా విషం,కామధేనువు,ఉచె&ఐశ్రవము,ఐరావతం,కల్పవృక్షం,అప్సరసలు,చంద్రుడు మహాలక్ష్మి పుడతారు. విషాన్ని శివుడు తీసుకుని కంఠంలో దాచుకోగా,కామధేనువు,ఐరావతం కల్పవృక్షాలను ఇంద్రుడు తీసుకున్నాడు.

**సైన్స్ ప్రకారం:–**

భూపుట్టుక గురించి తెలిపే బిగ్ బ్యాంగ్ థియరీ ప్రకారం: భూమి పుట్టుక తర్వాత ఉద్భవించిన సముద్రాల్లో మొదటగా మొక్కలు (శైవలాలు) ఉద్భవించాయని చెప్పబడింది.దీనిని బట్టి చెట్టే ముందు అని చెప్పవచ్చు. దీనిమీద ఇంకా పరిశోధనలు జరుగుతున్నాయి.

**ఇస్లాం ప్రకారం:–**

ఇస్లాంలో శాంతి వనం అనే మాటను అనేక సార్లు ఉపయోగించడం జరిగింది. సత్ప్రవర్తన,విలువలతో కూడుకున్న భక్తులు నివసించే చోటు శాంతివనం అంటారు. వనం అంటే చెట్ల సమూహం.దీనినిబట్టి ముందు చెట్టే ముందు చెప్పవచ్చు.

**జీవితమన్నాక చాలామంది మిత్రులుండాలి, ప్రేమించడం,ప్రేమించబడటం కంటే ఆనందప్రదమైనది మరొకటి లేదు.-సిడ్నీస్మిత్**

రెగ్యులర్

**చిన్నారుల పేజి**

# భక్త పురంధరదాసు కథ



**పూ**ర్వం విక్రమార్క శకంలో నవనిధి శ్రీనివాసనాయకుడనే గొప్పధనవంతుడు ఉండేవాడు. అతడు లోభి,భార్య సరస్వతీబాయి భక్తురాలు దాసగుణశీలి.పతియే ప్రత్యక్ష దైవమని నమస్కరించిన ఆ సాధ్వితో శ్రీనివాసనాయకుడిలా అనేవాడు. **"ఏమని ఆశీర్వదించను? ఇంకా దానధర్మాలు చేయమనా?" "స్వామీ! మీ అనుజ్ఞ తీసుకుని నేనీ వ్రతము ఆచరించితిని కదా!"** అని బదులిచ్చిన భార్యతో **"ఆ!ఆ! పొందితివి.తులసీపూజయే కదా ఖర్చు ఉండదులే అనుకున్నాను. కానీ ఆ పేరుతో దంపతా పూజలు,దానాలు ఒక్కటేమిటి అన్నీ చేశావు. నీ సుపుత్రుడు వరదుడు లెక్క చూపిన తరువాతే నాకీ విషయం తెలిసింది. నువ్విలాంటి నాగులు వ్రతాలు చేస్తే చాలు మనమందరం తలకొక జోలి పట్టుకోవలసి వస్తుంది"**అని అనేవాడు శ్రీనివాసనాయకుడు.

**"రామ!రామ! అట్లా అనకండి.భగవంతుడు మనకు ఇచ్చినప్పుడే దానాదులు చేయకుంటే లేనప్పుడిలా చేయగలమా?"**అని సత్యం పలికిన సరస్వతీబాయితో శ్రీనివాసనియకుడు **"ఇందులో భగవంతుడిచ్చినది ఏమున్నది? మా తాతముత్తాతలు మా నాన్నగారు ,నేను ఎంతో శ్రమించి ఆర్జించినదే కదా!"**అని అనేవాడు. **"దానధర్మాదులకు ఉపయోగపడని ధనమెందులకు స్వామి? ఇట్టి సత్కార్యములే సద్గతులకు చద్ది మాటలని సాధుసజ్జనులంటారు"** అని హితవు చెప్పిన భార్యతో భర్త **"ఆ సన్యాసుల మాటలకేమిలే వాళ్ళలానే అంటారు. అవన్నీ ఆచరిస్తూ కూర్చుంటే మనకు మిగిలేది బూడిదే! చూడు సరస్వతి! ధనమూలమిధం జగత్ అన్నారు. ఆ సిరి యొక్క గరిమ ఎంతో కష్టపడి సంపాదించిన నాకు తెలుసు"** అని అనేవాడు. ఆ భార్యాభర్తల సంభాషణములు ఇలా ఉండేవి.

శ్రీనివాసనాయకుని అనంత పూర్వజన్మ పుణ్యమో లేక సరస్వతీబాయి అఖండ సౌశీల్య మహాత్మ్యమో పుట్టు లోభి అయిన శ్రీనివాసనాయకుని భక్త పురంధరదాసుగా మార్చాలనుకున్నాడు పాండురంగ విఠలుడు. ఏ దుర్గుణాన్నైనా నివారించవచ్చును,కానీ లోభిగుణాన్ని మాన్పుట దుష్కరం అని అనుకున్న స్వామి స్వయంగా శ్రీనివాసనాయకుని వద్దకు ఒక బ్రాహ్మణుని వేషంలో వచ్చాడు. ఎవరి పాదాలకు సకల చరాచర జీవుల ముక్తికి చేతులుజోడించి నమస్కరిస్తూ, అట్టి స్వామి శ్రీనివాసనాయకుని ముందర నిలిచి దానమివ్వమని యాచించేవాడు! కసురుకుంటూ వెళ్ళగొట్టేవాడు నాయకుడు.

భగవంతుడు శ్రీనివాసనాయకుడెన్ని అవమానాలు చేసినా రోజూ పుత్రవాత్సల్యంతో వచ్చి,ఏదో ఒకటి దానమివ్వమని అర్జించేవాడు.భగవంతుడు ఎన్ని సార్లు అడిగినా ఆ శ్రీనివాసనాయకుడు ఒక్కసారి కూడా ఏమీ ఇవ్వలేదు. ఇలా ప్రతిరోజూ ఆ లక్ష్మీపతి శ్రీనివాసనాయకుని మార్చడం కోసం పడరాని పాట్లు పడ్డాడు. బహుశా ఇందుకేనేమో ఆ భగవంతుడు ఆశ్రితపక్షపాతి అని నిందింపబడినాడు. నీవే తప్ప ఇతరమెరుగనని శరణుపడిన సరస్వతీబాయిని రక్షించటానికి నేమో స్వామి ఇన్ని పాట్లు పడ్డాడు. లేదా కర్మయే పరమాత్మ అన్ననిజం నిరూపించేలా శ్రీనివాసనాయకుని పూర్వజన్మల పుణ్యానికి ఫలముగా ఇలా అనుగ్రహించదలచినాడో స్వామి. ఆపన్నశాయి లీలలు ఆర్థం చేసుకోవటం ఎవరి తరము?

**"ఏమైనా సరే నీకేమి ఇవ్వను"** అని నిక్కచ్చిగా అన్నాడు. ఒకరోజు విప్రవేషంలో ఉన్న భగవంతుని చూసి శ్రీనివాసనాయకుడు. **'అయ్యా! వీడు నా ఒక్కగానొక్క కొడుకు,వీడికి ఉపనయనం చేయాలని సంకల్పించాను. ఓం ప్రథమంగా మీ వద్దకొచ్చాను. మీరు దయతో ఏది ఇచ్చనా తీసుకుంటాను"**అని అడిగాడు భగవంతుడు. **"ఏది ఇచ్చినా తీసుకుంటావా?"** అని రెట్టిస్తూ,**"నేను ఇచ్చేది తప్పక తీసుకు వెళ్ళిపోవాలి"** అని అంటూ ఇల్లంతా వెతికి వెతికి తుప్పు పట్టిన కాణి బిళ్ళ తెచ్చి విఠలునికి ఇచ్చి పంపించి **"పీడా వదిలింది"** అనుకున్నాడు.

ఏదో పనిమీద నాయకుడు బయటికి వెళ్ళాడోలేదో మళ్ళీ ప్రత్యక్షమయ్యాడు విఠలనాథుడు.**"అమ్మా! నాకు సహాయం చేయండి"**అని అన్నాడు. స్వామి,**"ఇందాకే కదయ్య మా ఆయనిచ్చారు"** అని అన్నది ఆ ఇలాలలు. ఆ తుప్పుపటిటన కాణి చూపించాడు స్వామి,ఖిన్నురాలై నిస్సహాయంగా నిలుచున్న ఆమెను పరమాత్మ **"అమ్మా! మీ**

మిగతా ప్రక్కపేజీలో . . .

32వ పేజీ తరువాయి . . .

**ముక్కెర ఇప్పిస్తే నా అవసరం తీరుతుంది"**అని అన్నాడు. నీళ్ళునములుతూ యాచించిన ఆ పేద బ్రాహ్మణుని చూసి జాలిపడి సరస్వతీబాయి వెంటనే తన ముక్కెర తీసి ఇచ్చింది. మనసారా ఆశీర్వదించి ముక్కెర తీసుకుని స్వామి వెళ్ళిపోయాడు.

విప్రునికి ముక్కెర ఇచ్చింది కానీ భర్తకు ఏమని సమాధానం చెబుతుంది? ఏమి చేయాలిరా భగవంతుడా! అని వ్యాకుల పడుతుండగా ఆమె ప్రాణాలపాలిటరెండో కాలునిలా శ్రీనివాసనాయకుడు వచ్చి **"ఏది నీ ముక్కెర?"** అని ప్రశ్నించాడు, లోభికి ధనం తప్ప ఇంకేది కానరాదు కదా! ఎక్కడుందో వెతికి తెమ్మన్నాడు భర్త,**"రంగ రంగ! ఏమిలీల స్వామి? నాకు దిక్కెవ్వరు?"**అని అనుకుని మరణమే శరణ్యమని నిశ్చయించుకున్నది.

ప్రేమతో అటుకులిచ్చినందుకే స్వామి సుధామునికి అనంత ఐశ్వర్యాలు కడకు కైవల్యమిచ్చాడు. ఇక అవసరానికి ఏమి సంకోచించక అడిగినదే తడవుగా ముక్కెర ఇచ్చిన ఆ సాధ్వీని మరుస్తాడా స్వామి?' .**"స్వామీ! నీ దానగుణానికి ,భక్తికి చెచ్చాను.ముక్కెర ధారపోసి ముక్తిశుడనైన నన్ను కొన్నావు. ఇదుగో! ముక్తికి తులతూచిన నీ ముక్కెర"**అన్న భగవంతుని అంతర్వాణి వినిపించింది సరస్వతీబాయికి. ఎంతో సంతోషముతో ముక్కెర తీసుకొని భర్త దగ్గరకు వెళ్ళింది.అది చూసి అవాక్కయ్యాడు నాయకుడు. విప్రుడు తన వద్దకే వచ్చి ముక్కెర అమ్మాడు,విషయము తెలిసింది ఆ దంపతులకు.రోజూ విప్రవేషములో వచ్చి యాచించినది ఆ విఠలేశుడే అని అవగతమైంది ఆ దంపతులకు.**"విడినాయక తిరిగే ప్రాణబంధుడు స్వామి"** అన్న సత్యం తెలుసుకున్నాడు నాయకుడు. ఆ రోజు నుండి ఎన్నో దానధర్మాలు చేస్తూ భగవంతుని భక్తితో కొలుస్తూ తరించారు ఆ దంపతులు. దాదాపు నాలుగు లక్షల సంకీర్తనలు గానం చేసి భక్త పురందర దాసుగా ప్రసిద్ధి కెక్కాడు శ్రీనివాస నాయకుడు.

**పిల్లలూ! ఈ కథలోని నీతిని మరొక్కమారు చూద్దాం!:-**

**1.**కర్మఫలం అమోఘమైనది. శ్రీనివాసనాయకుని పూర్వజన్మ పుణ్యం వలన భగవంతుడు స్వయముగా వచ్చి అతనిలోని లోభి గుణాన్ని పోగొట్టి,కాపాడినాడు.

**2.**ఇంటికి దీపం ఇల్లాలు అని సుద్దలంటారు. ఆ సూక్తికి తార్కాణం సరస్వతీబాయి. సుశీలవతి అయిన సరస్వతీబాయి తన సుగుణాలతో స్వామిని తనను తానే కాక తన భర్తను కూడా తరింపచేసింది.

**3.** లోభం చాలా భయంకరమైన దుర్గుణము. సాక్షాత్ ఆ భగవంతునికే శ్రీనివాసనాయకుని లోభగుణం మార్చడానికి అంత శ్రమ పడవలసి వచ్చింది. మనమెన్నడూ ధనకాంక్షులము కారాదని దానధర్మాలు చేయాలని మనకి కథ ద్వారా తెలిసినది.

## ఆరోగ్య యజ్ఞం

## మెదడు చురుకుతనాన్ని పెంపొందించేందుకు 10 పవర్‌ఫుల్ ట్రిక్స్

**1.**గణితశాస్త్ర సంబంధ సమస్యలను పరిష్కరించడం,ఫజిల్స్ పూర్తి చేయడం,ఇతర మెదడుకు మేత సంబంధించిన సమస్యలను సాల్వ్ చేయడం,పెయింటింగ్,డ్రాయింగ్ వంటి యాక్టివిటిలలో తరచు పాల్గొనడం ద్వారా మెదడుకు ఎల్లప్పుడూ యంగ్‌గా ఉంచవచ్చు.

**2.**నిత్యం వీలైనంత సమయం వ్యాయామం చేయాలి. దీంతో మెదడుకు రక్తం సరఫరా పెరిగి అది యాక్టివేట్ అవుతుంది. అది మెదడును ఉత్సాహంగా ఉంచుతుంది.యంగ్‌గా ఉండేలా చేస్తుంది.

**3.**నిత్యం శరీరానికి కావాల్సిన క్యాలరీల కన్నా కొంచెం తక్కువగా క్యాలరీలు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం ద్వారా మెదడు ఎక్కువగా పనిచేస్తుందట. దీంతోపాటు మనసు ఉల్లాసంగా వుంటుంది.

**4.**బీపిని ఎల్లప్పుడూ నియంత్రణలో ఉంచుకోవాలి. దీనివల్ల కూడా మెదడు పనితనం పెరుగుతుంది.

**5.**డయాబిటీస్ వ్యాధి రాకుండా రక్తంలోని చక్కెర స్థాయి పెరగకుండా చూసుకోవాలి. ఇది కూడా మెదడు పనితీరును మెరుగు పరుస్తుంది.

**6.**మద్యపానం,ధూమపానం మానివేయాలి. ఇవి మెదడును మొద్దుబారిపోయేలా చేస్తాయి.కాబట్టి వీటికి దూరంగా ఉంటే మెదడు చురుగ్గా వుంటుంది.

**7.**ఎల్లప్పుడూ మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవాలి. ఆందోళన, టెన్షన్,ఒత్తిడి వంటి వాటిని దూరంగా తరిమికొట్టాలి. లేదంటే మెదడుపై ఒత్తిడి ఎక్కువగా పడుతుంది. అది మెదడు పనితనాన్ని దెబ్బతీస్తుంది

**8.**నిత్యం శరీరానికి తగిన విశ్రాంతి కూడా అవసరమే. సరిగ్గా నిద్రలేకపోతే మెదడుకు ఇబ్బంది కరమవుతుంది.

**9.**తలకు ఎలాంటి దెబ్బలు తగలకుండా చూచుకోవాలి. ప్రధానంగా వాహనాలపై ప్రయాణిస్తున్నపుడు హెల్మెట్ ధరించాలి. తలకు దెబ్బలు తగిలినా మెదడు పనితీరులో మార్పు వస్తుంది.

**10.**నలుగురిలో కలిసి తరగడం అలవాటు చేసుకోవాలి. నిత్యం కొత్త వ్యక్తులను కలిసేందుకు ప్రయత్నించాలి.దీంతో మెదడుకు ఉత్తేజం కలుగుతుంది.

**ఈ ట్రిప్స్ ముఖ్యంగా యువకులు ఆచరిస్తే భవిష్యత్తు చాలా బాగుంటుంది.**



# సెప్టెంబర్ నెల రాశి ఫలాలు

## పంచాంగకర్త:

## శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,

### మేషం :



భార్యాభర్తల మధ్యకలహాలు పెరగకుండా జాగ్రత్త తీసుకోవాలి. గురు,శుక్రులు ఇరువురూ కూడా అనుకూలం లేని కారణంగా ఆస్తి చికాకులు కూడా రాగలవు. జాగ్రత్తలు తీసుకోండి. మంచి పనులు చేద్దాం అనే ఆలోచనలో కూడా ఇబ్బందికర సంఘటనలు ఎదుర్కొంటారు. అన్ని విషయాలలో జాగ్రత్త అవసరం. వృత్తిరీత్యా ఉద్యోగ వ్యాపారాల విషయంలో అధికారులు వర్కర్లకు కూడా సహకరించరనే చెప్పాలి. ఆర్థిక విషయాల యందు ఆదాయమునకు, వ్యయమునకు, ఋణమునకు పొంతన వుండవు. విద్యార్థులకు 18వ తేదీ తరువాత అనుకూలము. ఈనెల గ్రహశాంతి కోసం లక్ష్మీపూజ చేయండి.

### వృషభం:



వాహనములు,పరికరములు వాడుకొనే విషయంలో ఇబ్బందికర ఘటనలు ఎదురవుతాయి. ఆటోమొబైల్ ఫీల్డు వారికి మరియు ఈ రాశికి చెందిన స్త్రీలకు 18వతేదీ తరువాత చికాకులు రాకుండా బహు జాగ్రత్తలు తీసుకోవాలి. దూర ప్రాంత ప్రయాణాలు చేయవద్దని సూచన. షేరు వ్యాపారులకు మంచి ఫలితాలు వృత్తిరీత్యా శ్రమ ఎక్కువ చేయవలసి వుంటుంది. ప్రతి పనీ ఒకటికి రెండుసార్లు చేయవలసి వచ్చి,ఇబ్బంది పడతారు. ఆర్థిక విషయాలయందు అసమానతలు బాగా వుంటాయి. ఋణములు తీర్చే విషయంలో జాగ్రత్తలు చాలా అవసరం. విద్యార్థులకు చాలా మంచి శ్రమ. మంచి ఫలితాలు వుంటాయి. ఈనెల గ్రహశాంతి కోసం సుబ్రహ్మణ్యస్వామిని అర్చించండి.

### మిధునం:



ధైర్యము, తెలివి రెండూ ప్రదర్శించి కార్య విజయాలు అందుకుంటారు. అందరూ బాగా సహకరిస్తారు. ప్రతి పనిలోనూ లాభాలు వుంటాయి. అభివృద్ధికరమైన పనులు చేస్తుంటారు. నిత్యనూతనమైన ఆలోచనలు,మంచి లాభదాయకమైన పనులు మార్చుకునే ప్రయత్నంతోనే కాలం,ధనం వ్యయం చేస్తారు. మరి మీ యొక్క శ్రమ లాభమే వృత్తిరీత్యా అధికారుల తోడ్పాటు,వర్కర్ల సహాయం ,తోటివారి సహకారం చాలా బాగుంటుంది. ఆర్థిక విషయాలయందు ఆదాయం బాగుంటుంది. ఖర్చులు నియంత్రించ గలరు. ఋణసౌకర్యములు అనుకూలము. విద్యార్థులకు ఈనెల కాలం అనుకూలము. ఈనెల గ్రహశాంతి కోసం ఎర్రటి పుష్పాలతో దుర్గార్చన చేయండి.

### కర్కాటకం:



మంచి జీవనానికి అనుకూల స్థితి ఏర్పడుతుంది. అందరూ మీతో స్నేహంగా సహకారం చేస్తారు. ప్రతి పనీ విజయవంతమవుతుంది. 18వ తేదీ నుండి కాలం బాగా అనుకూలము. శుభవార్తలు వింటారు. పుణ్యక్షేత్ర దర్శనం, గురు దర్శనం చేస్తారు. వృత్తిరీత్యా అంతా శుభపరిణామాలే. అభివృద్ధిలోకి వెళ్ళడానికై మీరు చేయుపనులు సానుకూలం. ఆర్థిక విషయాలయందు మంచి ఫలితాలు వుంటాయి. షేరు,ఫైనాన్సు వ్యాపారులకు కూడా మంచి కాలము. విద్యార్థులకు చాలా శ్రమతో మంచి ఫలితాలు వుంటాయి. ఈనెల గ్రహశాంతి కోసం గోపూజ,నవగ్రహపూజ చేయండి.

### సింహం :



అతి ధోరణి ఎందులోనూ పనికి రాదు. ప్రతి విషయములోనూ ప్రశాంత చిత్తము మరియు పరిశీలన విధానము చాలా అవసరం. దైనందిన కార్యక్రమాలు అస్తవ్యస్తంగా నడచును. అకాలములో భోజన వసతి. నిద్ర సౌకర్యము,ప్రయాణ అసౌకర్యవంటివి వుంటాయి. కుటుంబ విషయములలో ఆదరణ తగ్గుతుంది. వృత్తిరీత్యా మీరు శ్రమ చేస్తున్న కొద్దీ లాభదాయక ఫలితాలు అందుతాయి. వ్యాపారులకు కాలం అనుకూలం. ఆర్థిక విషయములలో,ఋణ విషయము ప్రధాన ప్రతిబంధకము. ఆదాయం,వ్యయం ఇబ్బందికరం కాదు. విద్యార్థులకు ప్రతిరోజూ ఒత్తిడి వుంటుంది. ఈనెల గ్రహశాంతి కోసం దుర్గాపూజ చేస్తే మానసిక ప్రశాంతత లభిస్తుంది.

మిగతా ప్రక్క పేజీలో . . .

**కన్య :**



అధిక శ్రమతో కూడిన పనులు కూడా తేలికగా పూర్తి చేసుకుంటారు. ప్రతి పనిలోనూ కార్యసిద్ధి, అందరి వలన ధన వ్యయం అదే రీతిగా కలహం కూడా వుంటుంది. కొన్ని విషయాలలో మీరు ప్రదర్శించే తెలివి మీకు సంఘంలో గౌరవ మర్యాదలు తెచ్చిపెడతాయి. వినోద కార్యక్రమాలలో కాలక్షేపం చేస్తారు.వృత్తిరీత్యా అన్ని విధాలుగా అనుకూలమైన కాలమే. అభివృద్ధి స్థితి ఏర్పడుతుంది. లక్ష్యసుద్ధి చేకూరుతుంది. ఆర్థిక విషయాలయందు ఆదాయం బాగా వుండి, కర్చులు పరిధిలోనే వుండి సుఖపడే రీతిగా ప్రవర్తిస్తారు. విద్యార్థులకు మంచి ఫలితాలకు బహుదూరం. ఈనెల గ్రహశాంతి కోసం చండీహోమం చేయండి.

**తుల :**



సానుకూలంగా ఏపనీ జరుగదు. జాగ్రత్తలు అధికంగా పాటించవలసిన కాలము. చికాకులు అధిగమించడానికి మెరిటేషన్ వంటివి ఆశ్రయించడం మంచిది. మీ కుటుంబ సభ్యుల అభివృద్ధి వార్తలు తరచుగా వింటూ వుంటారు. ఏ పనిలోనూ ఫలితం పూర్తయ్యి,సానుకూల స్థితి అందుకోలేరనే చెప్పాలి. వృత్తిరీత్యా శ్రమ ఎక్కువ. అయితే నష్టము వుండదు. తిరుగుడు అధిమవుతుంది. వ్యాపారంలో మరియు ఆర్థిక విషయాలయందు శ్రమ ఎక్కువ. ఫలితం తక్కువ. ఋణ ప్రతిబంధకములు ఎక్కువవుతాయి. విద్యార్థులకు చాలా ఒత్తిడి కలిగే కాలము. ఈనెల గ్రహశాంతికోసం లక్ష్మీనారాయణ పూజ నిత్యం చేయండి.

**వృశ్చికం:**



మాసారంభం చాలా అనుకూలము. ద్వితీయార్ధ అనుకూలం తక్కువ. అయితే ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి లబ్ధి పొందుతారు. 18వ తేదీ తరువాత వాహనములతో జాగ్రత్తలు అవసరము. పనిముట్లు వాడకంలో ,ఆరోగ్య విషయములో జాగ్రత్తలు పాటించాలి. ప్రయాణములు చేయకండి. వృత్తిరీత్యా ఓర్పు చాలా అవసరం. అధికారులతోనూ, వర్కర్లతోను సమస్యలు పెరగకుండా చూసుకోండి. ఆర్థిక విషయాల వెసులుబాటు తక్కువ. ఋణ విషయంగా 18వ తేదీ తరువాత ఇబ్బందులు రాగలవు. విద్యార్థులకు ఈనెల 18నుండి అనుకూలం తక్కువ. ఈనెల గ్రహశాంతికోసం ఆంజనేయ స్వామిని ఆరాధించండి.

**ధనుస్సు :**



ఇబ్బందికర అంశాలు తరచుగా ప్రస్తావన చేయు అవకాశమున్నది. దైనందిన కార్యక్రమాలు అస్తవ్యస్తంగా నడచును. కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు అధికస్థాయిలో వుంటాయి. స్థానచలన ప్రయత్నాలు వేగవంతమవుతాయి. ప్రతి పనిలో ఓర్పు చాల అవసరం. వృత్తిరీత్యా ఉద్యోగ,వ్యాపార విషయాలయందు తక్కువ స్థాయి అనానుకూల ఫలితాలనే సూచిస్తున్నా, నష్టముండదు. ఆర్థిక విషయాలయందు ఆదాయం,వ్యయం రెండూ అధికస్థాయిలోనే వుంటాయి. ఋణ చికాకులు వుంటాయి. విద్యార్థులకు ప్రశాంతంగా మంచి ఫలితాలుంటాయి. ఈనెల గ్రహశాంతి కోసం వారాహి అష్టోత్తరం

**మకరం :**



కాలం అనుకూలంగానే వుంటుంది. ఆరోగ్య విషయంగా ముందు జాగ్రత్తలు పాటిస్తారు. కుటంబ విషయాలయందు సమస్యలు ఉత్పత్తి అవుతుంటాయి. కానీ తెలివిగా సరిచేస్తూ వుంటారు. స్థాన చలన ప్రయత్నాలయందు సానుకూల పరిస్థితి ఏర్పడుతుంది. సుఖపడతారు. వృత్తిరీత్యా ఉద్యోగ వ్యాపారాలలో ఇబ్బందులు తొలగించుకుంటూ లాభదాయకంగా ఫలితాలు అందుకుంటారు.ఆర్థిక విషయాలలో మంచి ఫలితాలు వుంటాయి. షేరు వ్యాపారులకు,ఫైనాన్సు వ్యాపారులకు కాలం అనుకూలం. విద్యార్థులకు అంతా అనుకూలమైన కాలమే. ఈనెల గ్రహశాంతి కోసం నృశింహస్తోత్రం ప్రతిరోజూ పారాయణ చేయండి.

**కుంభం :**



కుటుంబ విషయాలలో సానుకూల పరిస్థితి తక్కువ. కార్యములలో విజయం దూరమవుతుంది. అన్ని పనులూ శ్రమ ఎక్కువ కలుగ చేస్తాయి. అందువలన చికాకులు లోనవుతారు. ధన నిల్వలు కర్చు కావడం,ఆరోగ్య సహకారం లేకపోవడం,ఓర్పు సన్నగిల్లడం వంటివి వుంటాయి. జాగ్రత్తలు చాలా అవసరం. వృత్తిరీత్యా ఉద్యోగ,వ్యాపార విషయాలయందు చాలా బాగా అనుకూలంగా వుంటాయి. లాభదాయక జీవితం సాగుతుంది. ఆర్థిక విషయాలలో ప్రతి పనిలోనూ అనుకున్నదానికంటే కర్చులు అధికమవుతాయి. విద్యార్థులకు ఎంతో శ్రమ ఒత్తిడి వుంటాయి. ఈనెల గ్రహశాంతికోసం దుర్గా పూజ నిత్యం చేయండి.

**మీనం :**



మాసస్రారంభం కంటే ద్వితీయార్థం రవి,శుక్ర ప్రతికూలతల ధృష్ట్యా కొంత చికాకులు వస్తుంటాయి. ఏ నిర్ణయం తీసుకున్నా బాగా ఆలోచించి తీసుకోండి. అంతా సానుకూల వాతావరణం ఉన్నట్లుగా గోచరిస్తుంది కానీ అనుకూలం తక్కువనే చెప్పాలి. ప్రతిచోటా మిత భాషణ చాలా అవసరం. అంతేకాదు వృత్తిరీత్యా చాలా జాగ్రత్తలు పాటించాలి. అధికారులనుండి ఒత్తిడి తరుచుగా వుంటుంది. వర్కర్లు ప్రతికూలిస్తారు. ఆర్థిక విషయాలయందు ఆదాయం,వ్యయం,ఋణాలు ఇబ్బందికరంగా మారతుంటాయి. విద్యార్థులకు జాగ్రత్తలు అధికస్థాయిలో అవసరం. ఈనెల గ్రహశాంతి కోసం సుదర్శ కవచం పారాయణం నిత్యం చేయండి.

**త్వరగా స్నేహం చేయవద్దు.నిదానంగా స్నేహం ఏర్పడ్డాక ఆ స్నేహాన్ని చిరకాలంగా కొనసాగించు-సోక్రటీస్**

# యజ్ఞోపవీతం వివాహబంధం

## వరులు :

**1.** ఈవనిసాయిశివరామ్,వైదీకి,వెలనాడు,15-11-1973,గం॥. 1.21ఏ.యం.,విజయవాడ, హరితస,పునర్వసు- 2వ పాదం, 5.7",బి.కామ్., యం.బి.ఏ.,బ్రాంచిమేనేజరు, యస్.బి.ఐ. క్యాప్ సెక్యూరిటీస్, బెంగళూరు, వార్షికంగా. రూ. 6లక్షలు,**కా.వి:**సాంప్రదాయమైన కుటుంబం, వైదీకి,వెలనాడు శాఖ,**వివరాలకు:** ఈ.వెంకటప్పయ్య, ఇం.నెం. 16-3-26, కౌతావారి వీధి,పూర్ణానందపేట,విజయవాడ-520003,**సెల్:9393868693,ఫోన్:0866- 2573 566,(5-5)**



**2.** పెద్దాడ వెంకట సూర్య వెంకట సూర్య రామచంద్రరావు,8-2-74,ఆరువేల నియోగులు,గౌతమస,హసంత-2 పాదం,యం.బి.ఏ.,5.8",తెలుపు,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్,హైదరాబాద్,నెలకు రూ. 20వేలు,కా.వి: సాంప్రదాయ కుటుంబం,శాఖ పట్టింపు లేదు.గ్రాడ్యుయేట్ లేదా ఇంటర్,వివరాలకు: పెద్దాడ సత్యరామచంద్రరావు,ఇం.నెం. 8-11-17/2,నందూరివారి వీధి,గాంధీనగర్,కాకినాడ-530004, సెల్: 9849399329,9963110942.

**3.** బిట్రగుంట మల్లేష్,27-7-82,ఆరువేల నియోగి,భారద్వాజస,చిత్తా-2వ పాదం,పుట్టిన ఊరు: నెల్లూరు, యం.యస్.సి.,(మాథ్స్),యం.ఫిల్ (పిహెచ్.డి),5.7",ఎరుపురంగు,అసిస్టెంట్ ప్రొఫెసర్,తిరుపతి శ్రీవిద్యానికేతన్ ఇంజనీరింగ్ కళాశాల,నెలకు:రూ. 30వేలు,**కా.వి:** డిగ్రీ/గృహిణి,ఎంప్లాయ్,**వివరాలకు:** బి.వి.యస్.యస్. ప్రవీణ్ కుమార్,టీచర్,11-33-974సి,వెంటళరావు నగర్,ఉవ లైన్,కావలి,నెల్లూరుజిల్లా,సెల్: 9494582250.



**4.**.తెలగడ దేవీశ్రీనివాస్,20-6-85,మధ్యాహ్నం. 2.55,ఆరువేల నియోగి,ఆత్రేయస,పునర్వసు-3వ పాదం, తెలుపు, బి.ఏ.,పురోహితం,నెలకు రూ. 35వేలు,**కా.వి:** మినిమమ్ చదువు,గృహిణి,**వివరాలకు:** టి.సత్యనారాయణ, యం.ఇ.ఓ.,టీచర్స్‌కాలని,వైశ్యకాలని ఎదురుగా,ముసుమూరు, కావలి- 524201, నెల్లూరుజిల్లా,సెల్:9490180367.

## అక్టోబరు 2వతేదీన విజయవాడలో బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

విజయవాడ: విజయవాడలోని హనుమాన్‌పేట తిరుమలరావు వీధి శ్రీరాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో అక్టోబరు 2వ తేది ఆదివారం బ్రాహ్మణ వధూవర వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నారు. ఉదయం 7గంటల నుండి ప్రారంభం కానున్నది. ఈ పరిచయ వేదికలో అన్నిశాఖలవారు,మొదటి,ద్వితీయ వివాహము వారు పాల్గొన వచ్చునని నిర్వాహకులు తెలిపారు.వివరాలకు:9390176856,9440158927,8985061435, 98485 36386,9492976663లను సంప్రదించవచ్చు.

**ఉచితం! ఉచితం! ఉచితం**

పురోహిత,అర్చకులు,క్యాటరింగ్ చేసేవారికి (వయసుతో నిమిత్తంలేదు,అన్నివయసులవారు పంపవచ్చును)మరియు 35సంవత్సరాలు దాటిన **వధూవరుల** వివరాలు ఉచితంగా ప్రచురించగలం. వారి బయోడేతో పాటు,పాస్‌పోర్ట్ ఫోటోను వధూవరులు పంపిన 'యజ్ఞోపవీతం" పత్రికలో ఉచితంగా ప్రచురింగలం. అయితే **"యజ్ఞోపవీతం"లో ప్రచురించిన కూపన్‌ను మాత్రమే పంపవలెను. తెల్లకాగితంమీద వ్రాసి పంపిన వాటివి ప్రచురింపబడదు. గమనించగలరు.** మా కూపన్‌నే వినియోగించవలెను.వెంటనే త్వరపండి.

**వివరాలకు: 9966250595ను సంప్రదించండి.**

**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**



# బ్రాహ్మణ ఉచిత వివాహ సమాచార కేంద్రం -హైదరాబాద్



శ్రీ ఏ. సుదర్శనరావు, బి–17,యఫ్:2,కేంద్రీయవిహార్,మియాపూర్,హైదరాబాద్–500049.
ఫోన్: 040–23046192,సెల్:9963203924.

## వధువులు:

**1ఆరువేల నియోగులు,**మిరదొడ్డి శేషారావు,27–2–1992,5.1",మూల,సిరిపూర్ కకజ్‌నగర్,రాత్రి. గం॥ 2లకు,బిటెక్,/సివిల్),యం.టెక్(నీట్),విజ్ఞానజ్యోతి ఇంజనీరింగ్ కాలేజి,అసిస్టెంట్ ప్రొఫెసర్,నెలకు. రూ.40వేలు, **కా.వి:** 25–27సం॥లు,5.4–5.6" **కాంటాక్టు:** శ్రీనివాసరావు,సిరిపూర్ కాగజ్‌నగర్, ,సెల్:07173254027,09404165001.

**2.మధ్వ,**శ్రీవత్సస,యు.శ్వేత,7–5–1992, పుబ్బా, రాత్రి.7.40,బి.టెక్,5.1",,విజ్ఞానజ్యోతి ఇనిస్ట్యూట్, వార్షికంగా రూ. 6లక్షలఆదాయం,**కా.వి:** పి.జి/,బి.టెక్, 25–28సం॥లు, **కాంటాక్టు:** వి.వి.. కృష్ణ,హైదరాబాద్, సెల్:08008700333, 9014120091.

**3.మధ్వ,**జమదగ్ని,ప్రతినిధి,అమిష, 19–2– 1986, మృగశిర–3,హైదరాబాద్‌లో రాత్రి.గం॥9.08 లకు,, 5.4",బి.టెక్,.,యం.బి.ఏ., హైదరాబాద్, **కావి:** బ్రాహ్మణ,,పి.జి.,2సం॥ల తేడా,, **కాంటాక్టు:** జి.యస్. ప్రతినిధి, హైదరాబాద్, సెల్: 9985190286, 040–27731659.

**4.ఆరువేల నియోగులు,**శ్రీవత్సస,మల్లా ప్రగడ దీపిక, 6–1–1991,రాత్రి,గం॥2.45ని॥లకు,ఉత్తర–4వ పాదం,5.4", తెలుపు,యమ్.టెక్, హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి,సం॥కి రూ.13 లక్షలు, **కా.వి:** ప్రభుత్వ స్థిరమైన ఉద్యోగం, 5.6"పైన,3సం॥ల తేడా,**కాంటాక్టు:**తల్లి శోభ,ఉయ్యూరు, సెల్:8976235017,9703946662.

**5.**నందవరికి సుంకేసుల అనూష,30–10–1989, స్వాతి నక్షత్రం,యం.టెక్,సాఫ్ట్‌వేర్,ఐ.బి.యం. వివరాలకు: రాము,మహబూబ్‌నగర్,సెల్:9491307145, 9440636965,ఫోన్:0854247577.

## వరులు:

**1.,వైదికి,వెలనాడు,**శ్రీవత్సస,పోతుకుచ్చి శ్రీరామకుమార మల్లిక, 26–5–1974, పుష్యమి,ఉద॥ 10–28ని॥లకు,ఏలూరు, తెలుపు,5.10",యంబి.ఏ., వ్యాపారం,నెలకు రూ. 30వేలు,,**కా.వి:**శాఖాభేదం లేని, డిగ్రీ చేసినవారు,**కాంటాక్టు:** తండ్రి కామేశ్వర రావు,హైదరాబాద్,,సెల్: 040–23040201, సెల్:9705191005.

**2.ఆరువేల నియోగి,**శ్రీవత్సస,నిరదొడ్డి రమేష్, 11–9–1988, గం॥10.40ని॥లకు,పుబ్బా,5.9",యం.టెక్,అసిస్టెంట్ ప్రొఫెసర్,యస్.వి.ఐ.టి.ఇంజనీరింగ్ కాలేజి,సికింద్రాబాద్,నెలకు రూ.30 వేలు,స్వంత ఇల్లు,**కా.వి:** పి.జి,23–26సం॥లు,జాతకం పట్టింపు కలదు,, **కాంటాక్టు:** తండ్రి–నరసింహారావు,అశ్వాపురం,ఖమ్మం,,సెల్: 08746224204,9440263381

**3.వైదికి,తెలగాణ్యులు,**శనగవరపు కృష్ణకుమార్,,7–12–1987, ఉదయం.12.37,రామకృష్ణాపురం,చీరాల,ఆరుద్ర–1వ పాదం, ,5.8",తెలుపు, బి.టెక్,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, వార్షిక ఆదాయం.రూ.6లక్షలు,**కా.వి.:** బి.టెక్/ డిగ్రీ,శాఖ/ఉపశాఖలు, **కాంటాక్టు:** తండ్రి యస్.యల్.నరసింహారావు,రిటైర్డ్ పోస్టుమాస్టర్,ఏలూరు,,సెల్: 08812246021,9440713474.

**4.ఆరువేలనియోగులు.**కాశ్యపస,అట్లూరి అశ్విన్ ,3– 5–1981,యం.యస్.సి. (ఎలక్ట్రానిక్స్),స్వంత వ్యాపారం,నెలకు రూ. 25వేలు,స్వంత ఇల్లు, **కా.వి:** డిగ్రీ,శాఖాభేదం లేదు,**కాంటాక్టు:** తండ్రి ఏ.వి.యల్. యన్.రావు, హైదరాబాద్,సెల్: 8184874568.

5.అంబటిపూడి శ్రీనివాస్,2–5–1987,మార్గశిర–4వ పాదం,కౌశికస,5.11" వి.వి.బి.టెక్ కంప్యూటర్ సాఫ్ట్‌వేర్,వివరాలకు:శివప్రసాద్,సెల్: 9866828956,040–27626859.


**ఇంటర్‌నెట్‌లో**

**మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు**

యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో "యజ్ఞోపవీతంవివాహబంధం"లో మీ అబ్బాయి/ అమ్మాయి ఫోటోతో వివరాలు ఉంచడమేగాక,3నెలల పాటు యజ్ఞోపవీతం పత్రికలో ఫోటోతో ఉచితంగా ప్రచురిస్తూ,3నెలలు పత్రికను ఉచితంగా మీకు పంపబడుతుంది.

కేవలం **రూ.1050/-** మాత్రమే.

***వివరాలకు:*** సెల్:9966250595

# బ్రాహ్మణ చారిటబుల్ ట్రస్ట్‌ల వివరాలు తెలపండి!

**మా పాఠకులకు పరిచయం చేస్తాం!!**

కృష్ణాజిల్లాలోని మచిలీపట్నంలో బ్రాహ్మణ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రష్టు పేరుతో గత 18సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాలలో వున్న అనేకమంది విద్యార్ధులకు లక్షలాది రూపాయలను స్కాలర్‌షిప్‌లుగా అందజేస్తున్న విషయం మనం **'యజ్ఞోపవీతం"**పత్రికద్వారా తులుసుకున్నారు. ఇదే రీతిలో బ్రాహ్మణులకు వివిధ రీతులుగా (విద్య,వైద్యం,నిత్యవసర వస్తువుల పంపిణి,విద్యార్ధులకు హాస్టల్ వసతి,భోజన వసతి,వృద్ధాశ్రమం,బ్రాహ్మణ అనాధ పిల్లలకు వసతి,భోజనం ఏర్పాట్లు,బీదవారికి డబ్బు ) సహాయంచేసే మీ సంస్థల గురించి తెలియ జేయండి ఉచితంగా ప్రచురిస్తాం.నిర్వాహకుల ఫోటోలను కూడా ప్రచురించగలం.జిల్లా స్ధాయిలోను,డివిజన్ స్ధాయిలోను సహాయం అందించే సంస్థలను కూడా మేము పరిచయం చేస్తాం.సంస్థ ప్రారంభించిన సంవత్సరం.మీ కార్యవర్గం, వారిఫోటోలు,ఏఏ కార్యక్రమాలు చేపడుతున్నది ఫోటోలతో తెలపండి **ఉచితంగానే ప్రచురిస్తాం.**మీ అద్భుత అవకాశాన్నిచారిట బుల్‌సొసైటీవారు వినియోగించుకోగలరు. ఈ వివారాలన్నీ యజ్ఞోపవీతం కార్యాలయానికి పంపండి.

**-యజ్ఞోపవీతం, శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా,సెల్:9966250595.**

## పురోహితులు/అర్చకులు,క్యాట్రింగ్ వృత్తిచేసే అన్నివయసులవారికి మరియు 35స॥ల వయసుపైబడిన ఇతరులకు వారికి మాత్రమే ఈ ఉచిత కూపన్

## వధూవరుల వివరాలు! ఈకూపన్ పంపితేనే ఉచితం.

ఇంటిపేరుతోసహాపూర్తిపేరు:........................................................................................................

పుట్టిన తేది:..........................

నెల:..............................సంవత్సరం:.................................

శాఖ.................................. గోత్రం:..............................

నక్షత్రం:...................................

చదువు:........................................

ఎత్తు:...................................రంగు:............................

ఉద్యోగ వివరాలు:.......................................................జీతం వివరాలు (నెలకు)రూ..................

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:..........................................................................

.............................................................................................................................................

పూర్తి చిరునామా::-...................................................................................................................

.............................................................................................................................................

ఫోన్:..............................సెల్:...................................

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,5/51,Sivalayam Street, Markapur- 523316,Prakasam Dt,A.P.Cell:9966250595,
Printed at Sri Saisannidhi Offset,5/51,Sivalayam Street, Markapur- 523316,Ph:08596-222325,Editor:Oruganti Mallik

# " యజ్ఞోపవీతం " పాఠకులకు అద్భుత అవకాశం



యజ్ఞోపవీతం చందాదారులు " సాయి సన్నిధి " పత్రికను
తెప్పించుకొనుటకు అద్భుత అవకాశం కల్పిస్తుంది.
వార్షిక చందా : రూ. 200/-లు. యజ్ఞోపవీతం పత్రిక
చందాదారులు రూ. 180/- పంపితే మీకు సంవత్సరం పాటు
" సాయి సన్నిధి " పత్రిక పంపబడును.



కొత్తగా " యజ్ఞోపవీతం " మరియు " సాయి సన్నిధి " ఒక సంవత్సరం
పాటు పత్రిక తెప్పించుకోదలచిన వారికి కేవలం రూ. 350/-
పంపిన ఒక ఏడాది పాటు రెండు పత్రికలు పంపబడును.

వివరములకు : 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966



# యజ్ఞోపవీతం వారి వివాహ బంధం - 4

కొద్ది కాపీలే కలవు, త్వరపడండి.

ఈ ప్రత్యేక సంచికలో 990 మంది అమ్మాయిల వివరాలు,
వారి చిరునామా, సెల్/ఫోన్ నెంబర్లతో కలదు.
ఈ జాబితాలో అన్ని వయసులవారు, అన్ని శాఖలవారికి ఉపయోగపడును.



ఈ ప్రత్యేక సంచిక ఈ ఇంటి వివాహ బంధం ఏర్పరచుతుంది.

ఇక ఎందుకు ఆలస్యం వెంటనే మాకు రూ. 300/- M.O. / D.D.
పంపిన D.T.D.C. కొరియర్‌లో పుస్తకం పంపబడును.
ఇతర గ్రామాలు మరియు రాష్ట్రాలవారు 320/- కట్టిన
రిజిష్టర్ పోస్టు ద్వారా పంపబడును

వివరములకు : యజ్ఞోపవీతం, శివాలయం వీధి, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 . 94404 58966

Licenced to Post Without Prepayment No. ... Yagnopaveetham - 2016-2018 Despatch Date : every Month 4th
September 2016 YAGNOPAVEETAM R.N.I. No. : APTEL ... Postal Licence No. ...

Website : www.tripuranthakambrahmanasatram.com
E-Mail : abnas.tripuranthakam@gmail.com
Cell : 9966250595, 9912417906



# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

రి.నెం. 49/11

## శ్రీ బాలత్రిపుర సుందరీదేవి దేవస్థానం దగ్గర, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం, ప్రకాశం జిల్లా.

శ్రీశైల మహాక్షేత్ర ప్రాగ్ద్వారమైన, త్రిపురగిరిపై వెలసిన త్రిపురాంతక స్వామి, మహామహిమాన్విత శ్రీ బాలాత్రిపురసుందరీదేవి వేంచేసియున్న ఈ క్షేత్రంలో గత 5 సంవత్సరాలుగా బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం నిర్వహిస్తున్నాము. మీ పెళ్ళిరోజు, పుట్టినరోజు లేదా మీ పితరుల జ్ఞాపకార్థం మీరు కోరిన తిథి లేదా తేదీన **శాశ్వత అన్నదానము** ఒక రోజు అన్నదానం జరుగుటకు రూ. 2,116/- లు.

## :: దాతలకు అద్భుత అవకాశం ::

మన సత్రములో ప్రస్తుతం 14 రూములు కలవు. మరో 4 రూముల నిర్మాణం చేపడుచున్నాము. రూ. 2 లక్షల రూపాయలు చెల్లించిన దాత పేరుతో శిలాఫలకము వేసి, వారిని శాశ్వత రూము నిర్మాణ దాతగా పరిగణింపబడుదురు. వారికి ప్రతి ఏడాదిలో 20 రోజులు ఉచితంగా రూమును వినియోగించుకొనే అవకాశం కలదు. దాతలు సెల్ : 9966250595 కి ఫోన్ చేసి నిర్ధారణ చేసుకోవలసిందిగా కోరుతున్నాము. ఇట్లు : మేనేజ్‌మెంట్



మన సత్రంలో గోశాల వున్నది. గోశాలకు విరాళము ఇవ్వదలచినవారు ఒక నెల పశు గ్రాసమునకు : రూ. 5,116/- లు, గో పూజకు : రూ. 216/- లు, చెల్లించవలయును.

**అపర కర్మ కార్యక్రమాలు :** తద్దినం /ఏడాది కార్యక్రమములు ఈ సత్రంలో నిర్వహించుకునే వసతి కలదు. ముందుగా మాకు తెలిపిన ఆ తేదీల యందు రిజర్వేషన్ చేసి అన్ని వసతులు కల్పించబడును.

అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం SBI Markapur Online SB A/c. No. 32192389779 లో జమచేసి మాకు తెలిపిన మీకు రిజిస్టర్ పోస్ట్‌లో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును.

SBI Online Tripuranthakam Current A/c. No. 34626606882, IFSC Code SBIN0003728 కు నేరుగా జమ చేయవచ్చు.

ఇంటర్నెట్ సదుపాయం వున్నవారు IFS Code SBI 0012918 Branch Code 12918 ద్వారా పంపవచ్చును. మీరు పైకం పంపినట్లు మాకు abnas.tripuranthakam@gmail.com కు email ఇవ్వవచ్చును. పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో పంపిన ఐడెంటి కార్డును జారీ చేయబడును.

STATE BANK OF INDIA లో AKHILA BRAHMANA NITYANNADANA SATRAM, పేరుతో A/c కలదు.
PAN CARD NO AADAA3354K

మీరు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, 5/51, శివాలయం వద్ద, మార్కాపురం-523 316, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9966250595, 9912417906

ఇట్లు : అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

Cover Page Designed & Printed at : Sri Gopikrishna Offset, Markapur

Edited, Printed, Published & Owned by Oruganti Mallik, 5/51 Sivalayam Street, Markapur-523316, Prakasam Dt. Cell : 9440459966
Printed at Sai sannidhi offset, 5/51, Sivalayam Street, Markapur. Ph:08596-222325, Editor : ORUGANTI MALLIK